**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు నియామకాలకు నోటిఫికేషన్ విడుదలైంది. పోలీసు శాఖలోని వివిధ విభాగాలకు సంబంధించి మొత్తంగా 6,100 కానిస్టేబుల్, 411 ఎస్ఐ పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. వీటిలో 315 ఎస్ఐ., 96 రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టరు, 3,580 కానిస్టెబుల్(సివిల్), ఏపీఎస్పీలో 2,520 కానిస్టేబుళ్ళ పోస్టుల భర్తీకి నోటిషికేషన్ విడుదలైంది. అభ్యర్దుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నారు. కానిస్టేబుల్ పోస్టులకు జనవరి22న,. ఎస్ఐ పోస్టులకు ఫిబ్రవరి19న ప్రిలిమినరీ రాత పరీక్ష నిర్వహించనున్నారు. ఎస్ఐ పోస్టులకు డిసెంబరు14 నుంచి జనవరి18 వరకు దరఖాస్తులు స్వీకరించారు.

# పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సలహాదారునిగా పాతిరెడ్డి నాగార్జునరెడ్డి

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వానికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సలహదారునిగా పాతిరెడ్డి నాగార్జున రెడ్డిని నియమిస్తూ ఆ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది ఉత్తర్వులు జారీ చేసారు. రెండేళ్ళ పాటు ఆయన పదవిలో కొనసాగుతారని సమాచారం. నెలకు రూ. లక్షకుపైగా వేతనం, వాహనం, కార్యాలయం సదుపాయం కల్పిస్తారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్ధలో ప్రభుత్వం తీసుకుని వస్తున్న సంస్కరణలు, తదనుగుణంగా అనుసరించాల్సిన విధానాలపై పొతిరెడ్డి నాగార్జునరెడ్డి మార్గ దర్శనం,,సలహాలు అంద జేస్తారు.

# ఎమ్మెల్యే ఇంటి వద్ద నుంచి ఎస్పీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ

## తోపుదుర్తితో కలిసి అడుగులేసిన పార్టీ శ్రేణులు

## - జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసిన పైలా నరసింహయ్య, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి

**అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో:** వచ్చే ఎన్నికల్లో ఓటమిని తప్పించుకునందుకు తోపుదుర్తి కుటుంబంపై అభాండాలు వేస్తున్న పరిటాల డౌన్‌డౌన్.. టిడిపి గూండాల్లా ఖబడ్దార్ అంటూ వైఈసపీ శ్రేణులు అనంతపురంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామంటూ టీడీపీ నాయకులు ప్రకటించడంతో సమాచారం అందుకున్న వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. వైసీపీ సీనియర్ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబునాయుడు సలహాతో పరిటాల సునీత, శ్రీరామ్ ప్రోద్బలంతో టిడిపి గూండాలు మా ఇంటిపై దాడికి వచ్చారని పోలీసులు సకాలంలో స్పందించి అడ్డుకున్నారని తోపుదుర్తి చందు ఎస్పీకి వివరించారు. వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తోపుదుర్తి చందు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో రాప్తాడులో గెలవలేమని తెలిసే పరిటాల సునీత,పరిటాల శ్రీరామ్ తదితరులు కలిసి నిత్యంప్రజాసేవ చేస్తున్న మా సోదరుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మా కుటుంబ సభ్యులపై దుష్ప్రచారాలు, అసత్యప్రచారాలు చేస్తూ వ్యక్తిత్వహరించే చర్యలకు పాల్పడుతున్నారన్నారు. మీకు మీడియా ఉందని ఇష్టం వచ్చినట్లు మామీద అబాండాలు వేస్తూ కథనాలు రాయిస్తుంటే మాకెంత బాధ ఉంటాది. గెలిచినప్పటి నుంచి ప్రజాసేవచేస్తున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపైన, మా కుటుంబ సభ్యులపైన లేనిపోని ఆరోపణలు చేస్తూ కథనాలు రాయిస్తే బాధకాదా..? మీ ప్రభుత్వంలో ఏర్పాటు కావాల్సిన ఫేజ్ కంపెనీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దాన్ని మీద రుద్దుతారా..? ప్రజలకు సేవ చేసుకుంటున్న ఎమ్మెల్యే అన్యాయంగా, దుర్మార్గంగా ఇలాంటికథనాలు రాయిస్తున్నారన్నారు. మా అమ్మ, నాన్న, ఇతర కుటుంబ సభ్యులను మనోవేదనకు గురి చేసే విధంగా కథనాలు రియిస్తారా.... ఇదేనా భవిష్యత్ తరాలకు నేర్పించేది. వయసులో పెద్దోడిని చంద్రబాబుకు గౌరవిస్తాం. అపద్దాలు చెబుతూ దాన్ని నిజం అని నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. హైదరాబాద్ నవాబుల నగరం అనేది అందరికీ తెలుసు. అయినాచంద్రబాబు తానే నిర్మించానని చెబుతూ నమ్మించాలని చూస్తున్నారన్నారు. హైదరాబాద్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసింది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఐటి పార్కుకు శంకుస్థాపన చేసింది నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి. చంద్రబాబు చేయని వాటిని కూడాచేసినట్లు ఓ వర్గం మీడియాను అడ్డుపెట్టుకుని దు ష్ప్రచారం చేస్తున్నారన్నారు. వయస్సులో పెద్దవడు ఇలా అపద్దాలు చెబితే ఎలా..? న్యాయబద్ధంగా ఉంటూ ఆదర్శంగా ఉండాల్సిన పెద్ద మనిషి వ్యక్తిత్వాన్ని హరించేలా జగన్‌మోహన్‌రెడ్డి మొదలు ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతున్నారు. గాలి నా కొడుకు అని మాట్లాడతారా..? చంద్రబాబు గురించి తాను మాట్లాడితే మీకు బాధ కలిగిందా..? మరి జగన్‌మోహన్‌రెడ్డి గురించి పశుభాష మాట్లాడితే మాకెంత బాధ ఉంటాది. భవిష్యత్తు తరాలకు నేర్పించేది ఇదేనా..? ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే క్రమంలో మేం సమిధలయ్యేందుకు కూడా సిద్దం. ఆ రోజు ప్రాణాలను ఫణంగా పెట్టి పరిటాల రవీంద్ర దౌర్జన్యాల మీద ఉద్యమించాం. ఈ రోజు కూడా ఇలాంటి దుర్మార్గులను ఎదుర్కొనేందుకు మా ప్రాణాలు వీడేందుకు కూడా సిద్ధం. మా జెండా.. అజెండా వైఎస్ఆర్ మాత్రమే.. వైసీపీ ఏ రోజు కూడా ఫ్యాక్షన్‌ను ఎంకరేజ్ చేయలేదన్నారు. 30 ఏళ్లుగా రాప్తాడు ప్రాంతం తీవ్ర అన్యాయానికి గురైంది. అనేక మంది హత్యలకు గురయ్యారు. రెండు కుటుంబాల మధ్య ఉన్న ఫ్యాక్షన్‌ను రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నాయి. వాటన్నింటినీ అధిగమించి ఈ రోజు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సస్యశ్యామలంగా పంటలు పండించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వంపైనా, ఎమ్మెల్యేపైనా ఉన్మాదంగా రాతలు రాయడం భావ్యమా.. అని వైకాపా నేతలు ప్రశ్నించారు.

# ఆమ్ ఆద్మీ రిలే నిరాహారదీక్షలు

## - ఎపికి ప్రత్యేక హోదా మాకోసం కాదు భావితరాల కోసం

**విజయవాడ, నవంబరు 28, ప్రభాతవార్త :** ఏపి ప్రత్యేక హోదాకోసం మూడు రోజులుగా ఆమ్ ఆద్మీ రిలే నిరాహారదీక్షలు సోమవారం చివరిరోజు విజయవాడ ధర్నాచౌక్‌లో నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే పన్నుల రాయితీ వుంటుంది. చదువుకున్న యువతకు బావి భవిష్యతు తరాలకు ఎంత ఉపయోగకరవో యీ నిరాహార దీక్షలో పాల్గొన్న విద్యే వేత్తలు, వివిధ సంఘాల వారు, పలువురు ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
షార్ట్ టెండరు నోటీసు
నెం.08/టి.ఒ/2022-23, తేది: 24.11.2022
పల్నాడు జిల్లా పరిధిలో ఎం.పి.ల్యాడ్స్ నిధుల క్రింద మంజూరైన 1 పనికి అంచనా విలువ : రూ.10.00 లక్షలకు టెండర్లు పిలువబడుచున్నవి. అప్లికేషన్లు స్వీకరించు ఆఖరు తేది: 12.12.2022. షెడ్యూలు జారీ చేయు ఆఖరి తేది: 13.12.2022. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందగలరు. ఫోన్: 08647-296574.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, గ్రా.నీ.స & పారిశుధ్య విభాగము, నరసరావుపేట, పల్నాడు జిల్లా.
DIPR.No. 6871/CL/Advt/1/1/2022-23 తేది: 28.11.2022

వార్త

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్ రోగర్స్

# విస్తరిస్తున్న ర్యాగింగ్ భూతం!

ఎన్ని చట్టాలు చేసినా, కఠిన చర్యలు తప్పవని కేంద్ర,రాష్ట్ర పాలకులు ఎన్ని సార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతంవదిలి పెట్టడం లేదు. పాలకులు ఎంత తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేసినా ఈజాడ్యం ఆగకపోగా విస్తరించిపోతున్నది. చాలా సందర్భాల్లో ఈ ర్యాగింగ్ ఉదంతాలు వెలుగుచూడడం లేదు. అక్కడక్కడ బాధితులు ఫిర్యాదులు చేసిన సందర్భాల్లో కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఏదో నామమాత్రపు సస్పెన్షన్‌తో చేతులు దులుపుకుంటున్నారు. మొన్న హైదరాబాద్ శివారులో ప్రైవేట్ యూనివర్సిటీలో ఒక విద్యార్థిపై పలువురు సీనియర్లు ర్యాగింగ్ చేసి తీవ్రంగా కొట్టారు. దీనిపై ఆ విద్యార్థి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. స్పందించిన యూనివర్సిటీ పన్నెండు మందిని యేడాదిపాటు సస్పెండ్ చేసింది. ఈ నెల మూడోవారంలో 'సార్' అని పిలవడం లేదని కొందరు సీనియర్లుజూనియర్లపై దాడిచేసి కొట్టారు. దీనిపై ఐదుగురు సీనియర్ విద్యార్థులపై యూనివర్సిటీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతకు ముందు రాజేంద్రనగర్ వెటర్నరీ కాలేజీలో ర్యాగింగ్‌కు పాల్పడినట్లు కొందరు జూనియర్లు వేర్వేరుగా లేఖలు రాసి ఫిర్యాదు బాక్సులో వేశారు. దీనిపై అక్టోబరు 26న ఉపకులపతి ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీ దర్యాప్తు అనంతరం ర్యాగింగ్ నిజమేనని నిర్ధారణకు రావడంతో 25మంది సీనియర్లను సస్పెండ్ చేశారు. మొత్తం మీద ఒక్క తెలంగాణలోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ దేశవ్యాప్తంగా ఈర్యాగింగ్ జరుగుతూనే ఉంది. వాస్తవంగా కొత్తగా అడుగుపెట్టిన వారికి బెరుకు,భయం పోగొట్టేందుకు చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం కేవలం కొందరి విద్యార్థుల కారణంగా ప్రాణాంతక వికృత క్రీడగా మారిపోయింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తిచేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీల్లో అడుగుపెట్టే విద్యార్థులు ఎదురయ్యే అవమానాలు భరించలేక కొందరు తమలో తాము కుమిలిపోతుండగా, మరికొందరు అర్ధాంతరంగా ప్రాణత్యాగాలు చేస్తున్నారు. 2009లో దేశవ్యాప్తంగా 160కిపైగా ర్యాగింగ్ కేసులు నమోదుకాగా పదిమంది బాధితులు ఏకంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారు. దీంతో సుప్రీంకోర్టు ఆదేశాలతో ర్యాగింగ్ నిరోధానికి యుజిసి మార్గదర్శకాలను విడుదల చేసింది. భౌతికంగానే కాదు, మానసికంగా వేధించినా, ర్యాగింగ్ కిందికే వస్తుందని సవరణలు తెచ్చింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా కొందరు చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను సున్నితమనస్కులు తట్టుకోలేకపోతున్నారు. గతంలో ఈ బాటలోనే మెరికల్లాంటి ఇంజినీరింగ్ విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకున్నారు.మరికొందరు ఈ ర్యాగింగ్ క్రీడకు భయపడి ఏకంగా విద్యాభ్యాసానికే స్వస్తి చెప్తున్నారు. ఒకదశలో దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ శృతి మించడంతో ఉన్నతస్థాయిలో చర్చలు జరిగాయి. దీనిని ఆపకపోతే మరిన్ని ప్రాణాలు బలయ్యేప్రమాదం ఉందని సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఆ పరిస్థితుల్లో కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ కల్పించుకుని ర్యాగింగ్‌ను నిరోధించడానికి చర్యలు చేపట్టాల్సిందిగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను దేశంలోని విశ్వవిద్యాలయాలను, ప్రొఫెషనల్ విద్యాసంస్థలకు లేఖలు రాసింది. అప్పట్లోనే ఆరు రాష్ట్రాలు ఈ విషసంస్కృతిని అరికట్టేందుకు చట్టాలు తీసుకువచ్చాయి. 1997లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తెచ్చింది. 1997 మార్చి 18న రాష్ట్ర శాసనసభ ఆమోదించిన చట్టంప్రకారం వేధింపులకు గురి చేస్తే ఆరునెలలు జైలుశిక్ష, లేదా వెయ్యి రూపాయల జరి మానా, లేదా రెండు శిక్షలూ విధించవచ్చు. ర్యాగింగ్‌లో భాగంగా దౌర్జన్యంచేస్తే యేడాదిపాటు జైలుశిక్ష,రెండువేల రూపాయల జరిమానా అవసరం అనుకుంటే రెండు శిక్షలూ వేయవచ్చు. అలాగే గాయపరిస్తే రెండేళ్లపాటు జైలుశిక్ష, ఐదువేల రూపాయల జరిమానా లేక రెండూ విధించేఅవకాశాలు ఉన్నాయి. ర్యాగింగ్ పేరిట కిడ్నాప్ చేసినా, రేప్ చేసినా ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువు అయినా ఐదేళ్లపాటు జైలు, పదివేల రూపాయల జరిమానా కూడా విధించవచ్చు. మరణానికి కారకుడైనా, ఆత్మహత్యలకు ప్రేరేపించినా జీవితకాలం లేదా, పదేళ్ల పాటు జైలు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటి కంటే మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయా సంస్థల నుంచి డిస్మిస్ చేయడమేకాక మరో చోట అడ్మిషన్ ఇవ్వరాదని చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ విషయంలో అధికారులు మంత్రులు, ఎందరు హెచ్చరికలు చేస్తున్నా ఈ రాక్షసక్రీడ కొనసాగుతూనే ఉంది. ఇప్పుడు ఈ వికృత క్రీడ కళాశాలల ఆవరణదాటి ఏకంగా బస్సుల్లో, రైళ్లల్లో, హోటళ్లు తదితర పబ్లిక్ ప్రదేశాల్లోకి ప్రవేశించింది.ఈ వికృత చేష్టల పట్ల ప్రజల్లో అసహనం ఏర్పడుతున్నా అవేమీ పట్టించుకోవడం లేదు. అన్నింటి కంటే ముఖ్యంగా కొందరు సీనియర్లు తమ కాలే జీలకు చెందిన జూనియర్లు కాకపోయినా, ఏ కాలేజీల్లో చదువుతున్నా ర్యాగింగ్ చేసే హక్కు తమకు ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో వెలుగు చూశాయి. ఈవిషసంస్కృతికి ఇప్పటికైనా ఫుల్‌స్టాప్ పెట్టించాల్సిన అవసరం ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు ప్రత్యక్ష సాక్ష్యాలు ఉండే అవకాశం లేదు. ఒకవేళ ఉన్నా వారు కోర్టుకువచ్చి సాక్షాలు చెప్పడానికి ఇష్టపడరు.దాంతో న్యాయస్థానాల్లో రుజువు కాదనే ధైర్యంతో కొందరు వ్యవహరిస్తున్నారు. ఏది ఏమైనా ఈజాడ్యం విద్యార్థుల జీవితాలను కబళించ కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింట్రో

రాజు కూడా నాలాంటి మనిషే అనుకుంటాను. పుష్పం వాసన ఇద్దరికీ ఒకే విధంగా ఉంటుంది.



షేక్స్పియర్

## ప్రజావాక్కు



### విద్యుత్ ప్రమాదాలను నివారించాలి

గ్రామాల్లోను, పట్టణాల్లోను తరచుగా విద్యుత్ తీగలు తెగిపడి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో జనావాసాల మధ్య నుండి ఇళ్ల మీదుగా 33కెవి విద్యుత్ లైన్లు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి ఇటీవల వైఎస్సార్ కడప జిల్లాలోపొలంలో విద్యుద్ఘాతంతో ఇద్దరు కౌలు రైతులు, ఒక కూలీ చనిపోయారు. కాకినాడలో మూడు సంవత్సరాల బాబు విద్యుద్ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్‌సిబ్బంది నిర్లక్ష్యంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరగక ముందే తగిన రక్షణ చర్యలు తీసుకోవడం వల్లనేప్రాణాలు రక్షించగలం. జనావాసాల మధ్య నుండి ఇళ్ల మీదుగా వెళ్లిన విద్యుత్ లైన్లను వెంటనే మార్పు చేయాలి. పొలాల మధ్యగా వెళ్లిన విద్యుత్ లైన్లు ఎత్తు పెంచేలాచర్యలు చేపట్టాలి. విద్యుత్‌శాఖ అధికారులు తక్షణమే రక్షణ చర్యలు చేపట్టి, ప్రమాదాలను నివారించాలి.

-భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

### చౌకబారు ప్రచారాలు

రాష్ట్రంలో విద్యుత్ సరఫరావ్యవస్థ పూర్తిగా లోపభూయిష్టంగా మారింది. నిత్యం తీగలు తెగిపడడం,లేదా తీగలు నివాస కట్టడాలకు అతిదగ్గరగా ఉండటంతో పలువురు ప్రమాదాలకు గురై ప్రాణాలుకోల్పోతున్నారు. తాజాగా కాకినాడ ప్రాంతానికి చెందిన మూడేళ్ల చిన్నారి దర్శిత్ చనిపోవడం పతి ఒక్కరినీ కలిచివేసింది. పలుమార్లు విద్యుత్ శాఖ వారికి చెప్పినా తీగలను మార్చకపోవడంతో చిన్నారి ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది. అలాగే వైద్యసహాయంలో మంత్రిగారి రాకకోసం శస్త్రచికిత్స ఆలస్యం చేయడంతో చిన్నారి ప్రాణాలు కాపాడలేకపోయారు. పాలకులుప్రాధాన్యతలు మరచి చౌకబారు ప్రచారాలు చేసుకోవడంతోనే ప్రజల కష్టాలు పెరిగిపోతున్నాయి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### కులం కార్డుని తిప్పికొట్టండి!

రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి రాజకీయ పార్టీ కులం కార్డును ప్రయోగిస్తున్నారు. ఈ కులం కార్డు ప్రయోగం ఆయా కులాల్లోని పేదలను మోసగించడమే! ఈ రకంగా కుల విభేదాలు సృష్టించి విభజించి పాలించు సూత్రాన్ని తెలివిగా అమలు చేస్తున్నారు. కుల సమావేశాలు పెట్టి భావోద్వేగాలను పెంచుతూనేమరల ఒకకులం ఓట్లతో అధికారం రాదని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. నిజానికి ప్రాంతాలకతీతంగా కులాంతర,మతాంతర వివాహాలు అన్నికులాల వారు చేసుకుంటున్నారు. ఇంకాకుల ప్రస్తావన, దురాభిమానం అవసరమా?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక, ఉన్నత ప్రాథమికోన్నత పాఠశాలలో శాశ్వత ప్రాతిపదికన స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి.ఆరునెలల నుండి రాష్ట్రవ్యాప్తంగా బడులు ప్రారంభమయ్యాయి. పాఠశాలలో స్కావెంజర్‌లు లేక అనేక పాఠశాలలో ఉపాధ్యాయులే చీపుర్లుపట్టి ఊడ్చేపరిస్థితిదాపురించింది. గ్రామ పంచయాతీ సిబ్బందిని పాఠశాలలు ఊడ్చడానికి వాడుకోవచ్చునని ఆదేశాలున్నా అరకొర సిబ్బంది ఉన్న గ్రామ పంచాయతీ వారుపాఠశాలలు శుభ్రం చేయడానికి ముందుకు రావడం లేదు. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులే వారి వేతనాల నుండి కొంత మొత్తం తీసి దినసరి పనిచేసే వారిని గదులు శుభ్రం చేయడానికి నియమించుకుంటూ ఉన్నారు. ఇకనైనా విద్యాశాఖ, ప్రభుత్వం స్పందించి అన్ని పాఠశాలల్లో శాశ్వత ప్రాతిపదికన స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### మానవ హక్కుల ఉల్లంఘన

ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళ లేదా బాలిక హత్యకు గురవుతోందని ఐక్యరాజ్యసమితి ప్రకటించడం ఆందోళన కలిగిస్తోంది.మహిళలు, బాలికల విషయంలో ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కులఉల్లంఘన తీవ్రస్థాయిలో జరుగుతోందని ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ప్రకటించారు. కొవిడ్-19 మహమ్మారి తదితర ఉత్రీర్ణత కారణంగా కుటుంబ ఆర్థికపరిస్థితులు తలకిందులు అవడం వల్ల ఆడవారిపై శారీరకహింస పెరిగింది.ఆన్‌లైన్‌ద్వారా కూడా మహిళలు,బాలికలు హింసనుఎదుర్కొంటున్నారు.ఫొటోల మార్ఫిడి, లైంగిక వేధింపులు, అసభ్యపదజాలంతో దూషణలు ఎక్కువైనాయి. వేధింపులకు గురైన బాధితులకు తక్షణమే ఉచిత న్యాయ సహాయంఅందచేయాలి.కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలుకూడా మహిళా హక్కుల ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నాణ్యత లోపించిన జగనన్న గోరుముద్దలు!

జగనన్న గోరుముద్దలు తిన్న పాఠశాల విద్యార్థులు అస్వత్రుల పాలవుతున్న వార్తలు నిత్యంపత్రికల్లో చోటు చేసుకుంటున్నాయి. నిర్వాహకులకు బిల్లులు చెల్లించకపోవడంతో వారు నాసిరకం పదార్థాలతో మమ అనిపిస్తున్నారు. వండి వడ్డించే వారికి వేతనాలు కూడా సరిగా ఇవ్వడం లేదు. నాడు-నేడు విద్యారంగంలోవిప్లవాత్మక మార్పులు అంటూపత్రికల్లో భారీ ప్రకటనలు గుప్పిస్తున్న పాలకులు వాస్తవ పరిస్థితిని గుర్తించి గోరుముద్దలు కాస్త నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'ఎర' రాజకీయాలకు తెర!

**నిజానికి ప్రజలు ఎన్నుకున్న శాసనసభ్యుడు అమ్ముడుపోకుండా కొన్ని జాగ్రత్తలు ఉన్నాయి. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలు చేయాలి కానీ అది జరగడం లేదు. ఒక పార్టీలో గెలిచిన వ్యక్తి మరొకపార్టీలోకి వెళ్లాలంటే రాజీనామా చేసి వెళ్లాలి తప్పపార్టీ కండువా మార్చుకొని వెళ్లకూడదు. అలా చేస్తే ఈ చట్టం వర్తిస్తుంది. కానీ రాజకీయ పార్టీల అతితెలివి వల్ల అవన్నీ నిరుపయోగంగా మారాయి. అంతే కాకుండా అధికార పార్టీకి అమ్ముడుపోయే వారికి కావాల్సినంత రక్షణ, నిధులు దొరుకుతాయనే ఆలోచనలో ఉన్నారు నాయకులు.**

**మోటె చిరంజీవి**

తెలంగాణ గడ్డ పోరాటాల అడ్డ. నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా పోరాట పటిమను ప్రదర్శించిన నేల, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని స్వరాష్ట్ర సాధనకై ఆత్మత్యాగాలను సైతం త్యాగం చేసి, త్యాగాల పునాదుల మీద ఏర్పడిన 60 ఏళ్ల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం. అమరవీరుల అమరత్వం కెసిఆర్ నాయకత్వంలో ఎనిమిదేళ్ల పాలనలో సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్రానికే దక్కుతుంది. తెలంగాణ మోడల్‌ను దేశవ్యాప్తం చేయాలనే ఉద్దేశ్యంతో బిఆర్ఎస్ పార్టీని నెలకొల్పిన నాటి నుండి తెలంగాణలో అధికార పార్టీని అస్థిరపరచాలని ఎన్నో కుట్రలు చేస్తుంది ఓపార్టీ. ప్రలోభాలకు గురి చేస్తూ, రాజ్యాంగానికి విలువ ఇవ్వకుండా, అభివృద్ధి, సంక్షేమం గాలికివదిలేసి, నియంతృత్వ పోకడలకు పోతూ, స్పష్టమైన మెజారిటీ ఉన్నా ఎనిమిది రాష్ట్రాలు మినహా మిగతా రాష్ట్రాలపై కన్నేసి ప్రాంతీయ పార్టీలను నిర్వీర్యం చేయాలనే దృఢ సంకల్పంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ లేనిపోని అపనిందలు, అభాండాలు వేస్తూ, ఐటి,ఈడి, సిబిఐ దాడులు చేస్తామని బెదిరింపులకు గురిచేస్తూ, పబ్బం గడుపుకుంటుంది. ఒకప్పుడు రాజకీయాలంటే సేవ చేయాలనే దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చేవారు. కానీ ఇక్కడా పరిస్థితి లేదు. ప్రస్తుత రాజకీయాలు ఓట్లను కొనడం, ఓటర్లను కొనడం,ఓట్లేసి గెలిపించిన ప్రజాప్రతినిధుల్ని కొనడం,ఆ ప్రజాప్రతినిధుల్ని, ప్రభుత్వాలను సైతం ఏర్పాటు చేసేంతగా కొనడం వంటి స్థాయికిఎదిగిపోయింది. అందుకే ఇప్పుడు మనదేశంలో పొలిటికల్ పవర్‌కాదు మనీ పవరే కీలకం. డబ్బుతో అధికారం కొనేస్తున్నారు. ఆ అధికారంతో తిరిగి డబ్బు సంపాదిస్తున్నారు. డబ్బులతో ఏదైనా చేయవచ్చని అధికారాన్ని చేజిక్కించుకోవచ్చని అనుకుంటున్నారు. ఫలితంగా ఇప్పుడు దేశంలో ప్రజాస్వామ్యం ప్రతిరోజూ అమ్ముడుపోతుంది. ఎవరో ఒకరు ఎక్కడో ఒకచోట ప్రజాప్రతినిధుల్ని కొనుగోలు చేస్తూనే ఉన్నారు. ఇది నిరంతరం ప్రక్రియ. తాజాగా నలుగురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓ ఫామ్‌హౌస్‌లో తమను తాము అమ్మకం చేసుకోవడానికి బేరాలు జరుపుతుండగా పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురు మధ్యవర్తులు కూడా అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్యేలను యాభైకోట్లకు, వందకోట్లకు ఎరవేసి, ఇక్కడున్న ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి ఓ రాజకీయపార్టీ చేసిన కుటిల ప్రయత్నం. ఆ ప్రయత్నం విఫలమైంది. కాగా అడ్డంగా దొరికిపోయిన వారు కటకటాలు లెక్కిస్తున్నారు. ప్రభుత్వం దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలని సిట్ వేసి విచారణ జరుపుతుంది. ప్రజలు మాత్రం డబ్బులు తీసుకుని ఓట్లేయడం మానేయాలి కానీ డబ్బులు తీసుకొని ఓట్లు వేసే పరిస్థితి దాపురించింది. ఇక్కడ ప్రజాస్వామ్యం అమ్మేది ప్రజలే. ఓటును వెయ్యికో రెండువేలకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. కులం,మతంతో పాటు నోటు కూడా తప్పనిసరి అయింది. రాజకీయ పార్టీలు కుల రాజకీయాలను చేస్తూనే మరోవైపు డబ్బు ఆశచూపి ఓటర్లను ఆకర్షించుకుంటున్నారు. ఇంతకుముందు రాజకీయ పార్టీలకు న్యాయమనేది ఉండేది. న్యాయాన్ని పక్కకుపెట్టి అధికారమే పరమావధిగా పనిచేస్తూ ముందుకు వెళుతున్నాయి. రాజకీయ పార్టీలు, రాజ్యాంగ విరుద్ధమైన, చట్టవిరుద్ధమైన ఫిరాయింపులు చేస్తున్నాయి. ప్రజాస్వామ్య కొనుగోళ్లు, అమ్మకాల విషయంలో బరితెగింపులకు దిగి ఈడీ, సిబిఐ దాడులు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ ఎమ్మెల్యేలను, ఎంపిలను వారి పార్టీవైపు తిప్పుకునే దుస్థితి ఏర్పడింది.విజ్ఞానవంతులైన భారతదేశ ప్రజలు ఒక్కసారి వాస్తవాలను గమనించాలి.



29రాష్ట్రాల్లో కేవలం 8 రాష్ట్రాలలోనే బిజెపికి స్పష్టమైన మెజారిటీ ఉంది. స్పష్టమైన మెజారిటీ లేని రాష్ట్రల్లో కూడా బిజెపి పాగా వేయాలని చూస్తుంది. మనదేశ భవిత కోసం, మనదేశ పిల్లల భవిష్యత్తు కోసం భారతదేశ గడ్డమీద పుట్టిన ఒక సామాన్యుడు నుండి మొదలుకొని మేధావులంతా ఆలోచించాలి. మంచి నిర్ణయం తీసుకోవాలి. గుజరాత్ మాడల్ పేరుతో దేశ రాజకీయాలలో మార్పులు తీసుకువస్తా అని ప్రతిన బూనిన నాయకులుఅనుకున్న స్థాయిలో హామీలను నెరవేర్చకపోవడమే కాకుండా కార్పొరేట్ సంస్థలకే వెన్నుదన్నుగా నిలిచాయి.ఇప్పుడు గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నాయి పార్టీలు. మెజారిటీ ఎమ్మెల్యేలు గెలుచుకొని అధికారంలోకి వచ్చినా పార్టీలను సైతం కేంద్రంలో ఉన్న పార్టీ న్యాయమనేదే లేకుండా ప్రభుత్వాలను కూల్చివేసి అధికారపార్టీని కూల్చి ప్రభుత్వాలనే మార్చేశారు. ఎమ్మెల్యేలకు డబ్బులు రాజకీయం కొత్త వాటిని చూసేసరికి ఆగలేకపోతున్నారు. 2019లో కర్ణాటకలో మార్చి 2020లో మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టడం ద్వారా బెదిరించడం ద్వారా ప్రభుత్వాల కూల్చివేతలు సఫలీకృతమయ్యాయి. మొన్నటికిమొన్న శివసేన ఎమ్మెల్యేల్లో చీలిక తీసుకువచ్చి ఉద్ధవ్‌ఠాకరే నాయకత్వంలోని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కొనేశారు.రాజకీయ పార్టీల అధికార, డబ్బుదాహమే ప్రజాస్వామ్యానికి పెనుశత్రువుగా మారింది.నిజానికి ప్రజలు ఎన్నుకున్న శాసనసభ్యుడు అమ్ముడుపోకుండా కొన్ని జాగ్రత్తలు ఉన్నాయి. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలు చేయాలి కానీ అది జరగడం లేదు. ఒక పార్టీలో గెలిచిన వ్యక్తి మరొకపార్టీలోకి వెళ్లాలంటే రాజీనామా చేసి వెళ్లాలి తప్పపార్టీ కండువా మార్చుకొని వెళ్లకూడదు.అలా చేస్తే ఈ చట్టం వర్తిస్తుంది. కానీ రాజకీయ పార్టీల అతితెలివి వల్ల అవన్నీ నిరుపయోగంగా మారాయి. అంతే కాకుండా అధికార పార్టీకి అమ్ముడుపోయే వారికి కావాల్సినంత రక్షణ,నిధులూ దొరుకుతాయనే ఆలోచనలో ఉన్నారు నాయకులు. అధికారంలో ఉన్నపార్టీలు కేవలం డబ్బుతోనే కొనుగోళ్లు చేయడమే కాకుండా పార్టీలో చేరని వారిపై కేసులుపెట్టడం ఇటీవలి కాలంలో ఒక ధోరణిగా మారింది. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి పాలక పార్టీకి చెందిన ఏ ఒక్క సభ్యుడిపైన ఎలాంటి కేసులు లేవు. ఆ పార్టీలో చేరిన వారిపై కూడా అప్పటివరకుఉన్న కేసులు ఆగిపోయాయి అంటే కొనుగోళ్లలో ఈ కేసులు కూడా కీలకమైన వస్తు మార్పిడి అంశం అని చెప్పవచ్చు. రాజకీయ పార్టీలు కొన్ని వందల, వేల కోట్లు వెచ్చించి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపిలను కొనడం చట్టరీత్యానేరం. అయినప్పటికీ అధికారం కోసం వారు అనేక తప్పులు చేస్తున్నారు. దేశంలో రాజకీయ అవినీతి ఏస్థాయిలో ఉందో ఎమ్మెల్యేలకు ఇన్నివేల కోట్లు వెచ్చించి కొనడం ఏంటని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఒక్కసారి అధికారం వచ్చిందంటే చాలు రాష్ట్రసంపద మొత్తం తమ గుప్పిట్లోకి వస్తుందని, సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేస్తున్నారు. ఎన్నికల నిధులు తీసుకుంటున్నారు. హవాలా మార్గంలో రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నారు. రాజకీయపార్టీగా ఆర్థికపరంగా అండగా ఉండేందుకు పారిశ్రామికవేత్తలను ఎంచుకొని వివిధరకాలుగా వారికి సంపదను కట్టబెడుతూ వారిద్వారా సంపదను తీసుకొని,ఎన్నికల్లో కొన్ని వందలకోట్లు ఖర్చుపెడుతున్నారు. ప్రజల్ని కుల,మత,ప్రాంత ఉచ్చులో సోషల్ మీడియా, ఇతర మీడియా ద్వారా ప్రలోభానికి గురిచేసి అంగడిలో సరుకులాగా ఓటర్లు మొదలుకొని ఎన్నికైన ప్రజాప్రతినిధులను సైతం కొనేస్తున్నారు. చివరకు నిత్యం కొలిచే దేవుళ్లతో సైతంరాజకీయాలు చేస్తున్నారు. ప్రజల మధ్య భావోద్వేగాలు రగిలించి వారి ఒకరినొకరు తన్నుకోనేట్టుగా ఉసిగొల్పుతున్నారు. సర్పంచ్ ఎంపిటిసి, జెడ్పీటిసీ, ఎమ్మెల్యే, ఎంపి ఇలా ఏ ప్రజాప్రతినిధి అయినా ఉన్న లోపాలను గుర్తించి డబ్బును ఎరగా చూపిక్యాంపు రాజకీయాలుచేస్తూ అధికార పార్టీలు లొంగదీసుకుంటున్నాయి.ఇంతకుముందు ప్రజాప్రతినిధులు అంటే సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవారు.కానీ ఇప్పుడున్న రాజకీయనాయకులు తమ సిద్ధాంతాలను గాలికివదిలేసి చదువు లేని వారు, నిరక్షరాస్యులు, రాజకీయాల్లో గెలిచి తమ కులం, తమ మతం పేరు చెప్పుకుని గెలిచి అన్ని రంగాల్లో అంగబలం, ఆర్థికంగా ఎదుగుతున్నారు. ప్రజలు మేలుకోవాలి. పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలి. ●

# మానవ హక్కుల అమలు తీరు తెన్నులు!

**డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్**

ప్రతి ఐదు సంవత్సరాల కొకసారి అంతర్జాతీయంగా ఐక్యరాజ్యసమితిలోని 'మానవ హక్కుల సంఘం' సమావేశమై తన సభ్యదేశాల్లో మానవ హక్కులు ఏ విధంగా అమలు జరుగుతున్నాయి? లోపాలు ఏమిటి? వాటిని భవిష్యత్తులో ఏ విధంగా క్రియాశీలకంగా అమలు చేయాలనే విషయంపై సమీక్ష చేస్తుంది. ఆ సమావేశంలో జరిపిన చర్చల ఆధారంగా సభ్యదేశాలకు ఆచరణయోగ్యమైన సలహాలు, సూచనలను ఇస్తుంది.ఇందులో భాగంగా 10 నవంబరు 2022నాడు సభ్యదేశాలలోని ప్రభుత్వ,ప్రభుత్వేతర మానవతావాద,మానవ హక్కులసంస్థలు, పాత్రికేయులు, పరిశోధకులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సంస్థలు పేర్కొన్ననివేదికపై కూలకషంగా చర్చలు జరిపింది. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితిలో మానవ హక్కుల మండలిలో సభ్యత్వం గల 43దేశాలవారు భారత దేశంలో మానవ హక్కుల అణచివేతపై అనేక ప్రశ్నలను లేవనెత్తారు. వాటిలో ముఖ్యంగా భారతదేశంలోని కవులు, కళాకారులు, పత్రికా విలేఖరులు, ప్రజాస్వామిక వాదులను, పౌర హక్కుల నేతలను అక్రమంగా అరెస్టు చేయడం, వారిని జైళ్లలో నిర్బంధించి చిత్రహింసలు పెట్టడం, వారికి చట్టప్రకారం బెయిల్ రాకుండా సెక్షన్లు బనాయించడంపై లోతుగా చర్చించారు. అలాగే భారతదేశంలో స్వచ్ఛంద సంస్థలకు, ప్రభుత్వేతర సంస్థలకు అంతర్జాతీయంగా అందించే విదేశీ ఆర్థిక సహాయాన్ని, ఛారిటీ సంస్థల నిధులను నిలిపివేయడం, అందు కోసం రూపొందించిన ఫారన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ చట్టం అమలుపై అనేక ప్రశ్నలను లేవనెత్తడం జరిగింది. ఈ ఎఫ్‌సిఆర్ఎ చట్టంలో వున్న నిబంధనలు వివక్షతతో కూడుకున్నవని అత్యంత కఠినంగా వాటిని రూపొందించి స్వచ్ఛంద సేవా సంస్థలకు ఆర్థికంగా నిధులు రాకుండా అడ్డుకోవడంతోపాటు, సుమారు ఆరువేల ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను అక్రమంగా మూసివేయడంపై అనేక ప్రశ్నలు లేవనెత్తారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన పౌర హక్కులకు, రాజకీయ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకు పత్రికల భావప్రకటనా స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తున్నారని, శాంతియుత సమావేశాలకు సైతం పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనగా భావించి వారు తమ అసంతృప్తిని వెల్లడించారు. జమ్మూ, కాశ్మీరులో సుదీర్ఘకాలం ఇంటర్నెట్‌ను నిలిపివేయడాన్ని అప్రజాస్వామిక చర్యగా, బహిరంగ మానవ హక్కుల ఉల్లంఘనగా పేర్కొన్నారు. ముఖ్యంగా క్యూబా, కోస్టారికా, మెక్సికో, బ్రెజిల్, జార్జియా, వెనుజులా, కెనడా, ఐరిష్ మొదలైన చిన్న సభ్యదేశాలు సైతం భారత ప్రభుత్వ చర్యలను తప్పుపట్టాయి. గతంలో మానవ హక్కుల ఉల్లంఘన విషయంలో వచ్చిన ఆరోపణలపై భారత ప్రభుత్వం నివారణా చర్యలు తీసుకుంటామని ఇచ్చిన అనేక హామీలను ఆచరణలో నెరవేర్చలేదని సభ్యదేశాలు ఆక్షేపించాయి. భారత దేశంలో మైనారిటీ మతస్తులపై సామూహిక దాడులపై వచ్చిన పత్రికా కథనాలు, స్త్రీలపై జరిగిన హత్యాచారాలపై, బాలబాలికలపై అలాగే అనేక హింసాత్మక సంఘటనలపై వివిధ సంస్థలు సమర్పించిన ఆడియో, వీడియో, మీడియా కథనాలను డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌ల ఆధారంగా భారత ప్రభుత్వం చర్యలపై తమ తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తపరిచాయి. అయితే పై ఆరోపణలకు భారత అటార్నీ జనరల్ నాయకత్వంలోని పదిమంది సభ్యులుగల ప్రతినిధి బృందం భారత ప్రభుత్వం తరపున అధికారికంగా సమాధానం ఇచ్చింది. తమ దేశంలో కొన్ని స్వచ్ఛంద సంస్థలు చట్టప్రకారం నడుచుకోవడం లేదని, భారతదేశ చరిత్ర, సంస్కృతికి, మతవిశ్వాసాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని తెలిపింది.భారతదేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను విధ్వంసం చేసే ఉగ్రవాద సంస్థలపై మాత్రమే చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.భారతదేశంలో 'ఉపా' చట్టం, నేషనల్ సెక్యూరిటీ యాక్ట్, ఆర్మడ్‌ఫోర్స్ స్పెషల్ పవర్స్ చట్టాలు కూడా దేశంలో ఉగ్రవాదుల ఏరివేతకు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం మాత్రమే వాడుతున్నామని తెలిపారు. భారత దేశంలో తమ ప్రభుత్వ పౌరహక్కులకు,మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉందనిఅంతర్జాతీయ చట్టాలను, సూచనలను, సలహాలను గౌరవిస్తుందని తమ తరపున ప్రతిస్పందనను వినిపించారు. ●

# కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి!

**ఉజ్జిని రత్నాకర్ రావు**

ఏఐటీయూసీ 42వ జాతీయ మహాసభలు 2022 డిసెంబరు 16-20 తేదీలలో కేరళరాష్ట్రం అల్లపూజలో జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణరాష్ట్ర మూడవ మహాసభలు ఈ నెల నవంబర్ 27,28,29 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జరుగుతున్నాయి. ప్రతిమూడు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే మహాసభలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. గత మహాసభలో తీసుకున్న నిర్ణయాలు, నిర్వహించిన ఉద్యమాలు,కార్యక్రమాలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక విధానాలపై, కార్మికవర్గ చట్టాలను అమలు చేయకపోవడం వారి ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్న నేపథ్యంలో ఈ మహాసభలో ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుంది. ఈమహాసభకు దాదాపు లక్షసభ్యత్వం కలిగి ఉన్నఆర్గనైజడ్ కార్మిక సంఘాల నుండి రెండులక్షల సభ్యత్వం కలిగి ఉన్న అసంఘిత రంగ కార్మిక సంఘాల నుండి వెయ్యిమంది ప్రతినిధులు పాల్గొంటారు. కేంద్రంలో తిరిగి రెండోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలతో పూర్తిగా కార్పొరేట్ అనుకూల విధానాలతో ముందుకుపోతున్నది. అభివృద్ధి, మార్పు, ఉపాధి కల్పన, అవినీతిరహిత పాలన అంటూ అధికారంలోనికి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వంపాలన మొదటి ఐదు సంవత్సరాలు గడిచింది. తిరిగి రెండవసారి అధికారంలోకి వచ్చిన వెంటనే 'మేక్ ఇన్ ఇండియా' నినాదంతో విదేశీ పెట్టుబడుల కోసం ఎర్రతివాచీలు పరిచి మోకారిల్లుతున్నది. అభివృద్ధి పెరుగుతుందని చాటింపు చేస్తున్నారు. స్థూలంగా ఈ విధానాలు కార్మికుల్ని యధేచ్ఛగా దోపిడీ చేసేందుకు, బడా కార్పొరేట్లకు మరింత సంపద చేకూర్చేందుకే దోహదపడుతున్నాయి. అచ్చేదిన్ సంపన్నులకే కానీ సామాన్య ప్రజానీకానికి ఒరిగిందేమీ లేదు.మోడీ పాలన 2022 మే నాటికి ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ ఎనిమిదేళ్ల పాలనలో మోడీ ప్రభుత్వం అనుచిత, అనాలోచిత, ఏకపక్ష విధానాలైన పెద్దనోట్లరద్దు మొదలుకొని ఎన్నో భారాలను మోయలేక సామాన్యజనం సతమతమవుతున్నారు. అన్ని రంగాలు మోడీ పాలలో అధోగతిపాలయ్యాయి.రాజ్యాంగ వ్యవస్థలు స్వతంత్రతను కోల్పోయి ప్రభుత్వ జేబు సంస్థలుగా మారాయి. మోడీ నాయకత్వంలో చేపట్టిన రాజకీయ,ఆర్థిక విధానాలు,ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారానికి గాని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు గాని, రాజ్యాంగం నిర్దేశించిన మౌలిక భావనలకు గాని, దేశ ఆర్థిక వ్యవస్థ పురోగమనానికి గాని తోడ్పడలేదు.సరికదా అవిసమాజంపై ప్రతికూల ప్రభావాన్ని చూపాలి.మోడీప్రభుత్వం రాష్ట్రాల హక్కులు హరిస్తూ అధికార వికేంద్రీకరణ చర్యలుతీసుకుంది.ప్రణాళికసంఘం రద్దుచేసి, నీతిఆయోగ్ ఏర్పాటుతో రాష్ట్రాలు ఆర్థిక అవసరాలకు కేంద్రం మీద ఆధారపడే పరిస్థితి తీసుకొచ్చింది. ఆ తరువాత ఒక దేశం- ఒకేపన్ను అంటూ తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జిఎస్టీ) సమాజంలోని అన్నివర్గాలపై తీవ్ర ప్రభావం చూపింది. కేంద్రానికి లక్షలకోట్ల ఆదాయం పెరిగింది.రెండోవైపు పేదప్రజలకు, రైతులకు సబ్సిడీలను తగ్గిస్తూ కొద్దిమంది కార్పొరేట్ పెట్టుబడిదారులు చెల్లించాల్సిన 13 లక్షలకోట్లు ఎనిమిది సంవత్సరాలలో రద్దు చేశారు. కేంద్రం 2021-22 వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతూ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాలను అమ్మివేస్తామని వ్యాపారం చేయడం ప్రభుత్వాల బాధ్యత కాదని చాలా బాధ్యతారాహిత్యంగా ప్రకటించింది. దేశ స్వావలంబనకు మూల స్తంభాలుగా ఉండే 300 ప్రభుత్వరంగ పరిశ్రమలను, సంస్థలను కారుచౌకగా స్వదేశీ,విదేశీ కార్పొరేట్లకు అప్పగించడానికి నిర్ణయించి మొదటి ఐదేళ్లకాలంలో 64కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను మూసివేసింది. బ్యాంకు, ఇన్సూరెన్స్ సంస్థలను ప్రైవేట్‌కు అప్పచెప్పే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మానిటైజేషన్ పైప్‌లైన్ పేరుతో దేశ ప్రజా,ప్రభుత్వ సంపదను, ఆస్తులను లీజుపేరుతో అప్పనంగా ప్రైవేట్‌కు అప్పచెప్పేటందుకు నిర్ణయించారు. నిజానికి 1990 నుండి ప్రభుత్వరంగ సంస్థల వాటాలను విక్రయించడం మొదలైంది. అందువల్లనే కార్మికవర్గం దేశవ్యాప్తంగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం,ఆ తరువాత ఎన్డీయే,యూపిఏ ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా నేడు కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ విధానాలపై కార్మిక వర్గం 100 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో ముఖ్యమైన 29 చట్టాలను నాలుగు కోడ్‌లుగా మారుస్తూ పార్లమెంట్‌లో తనకున్న మందబలంతో కనీస చర్చలు జరపకుండా బిల్లులను ఆమోదించుకున్నారు. దానికి కారణం బిజెపియేతర ప్రభుత్వాలు ఈ కోడ్లను అమలు చేయడానికి నిరాకరించడం ఒక కారణమైతే,మరో కారణం దేశంలో కార్మికవర్గం నిరంతరంచేస్తున్న పోరాటాలు, ఆందోళనలు 21సార్లు దేశ వ్యాప్తంగా చేసిన సమ్మెలు చివరిసారిగా 2022 మార్చి 27,28 తేదీలో జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో 25 కోట్ల మంది కార్మికులు ప్రభుత్వం విధించిన నిర్బంధాలకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా పాల్గొని నిరసన తెలిపారు. మనదేశంలో 90శాతానికి పైన శ్రామికశక్తి అసంఘటిత రంగంలోనే ఉంది.అంతర్జాతీయ కార్మికోద్యమ ప్రభావంతో స్వాతంత్ర్యానికి ముందే అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగా అనేక చట్టాలను సాధించుకోవడం,స్వాతంత్ర్యం తరువాత గత ఆరు దశాబ్దాలకాలంలో మరికొన్నిచట్టాలను సాధించుకోవడం జరిగింది.వీటిని నిర్వీర్యం చేస్తూకార్మికుల హక్కులను హరిస్తున్నారు.నరేంద్రమోడీ ప్రభుత్వం భారతదేశంలో సులభతరం వ్యాపారం పేరుతో కార్మిక హక్కులను హరించి వేస్తున్న తీరు వ్యాపారుల, కార్పొరేట్ల అనుకూల పార్టీగా కార్మికవర్గ వ్యతిరేక పార్టీగా నిరూపితం అవుతుంది. కోడ్ల మూలంగా కార్మికులకు లాభంజరుగుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.ఇది వాస్తవంకాదు ఎనిమిది గంటల పని దినాన్ని 12గంటలుగా మార్చడం, ఎన్ని గంటలు పనిచేస్తే అన్ని గంటలకి వేతనం చెల్లించే పద్ధతిని, పనిప్రదేశాలలో చట్టం ప్రకారం కల్పించాల్సిన సౌకర్యాలు ఎత్తివేయడం ప్రమాదనష్టపరిహార చట్టం ఎత్తివేయడం, ట్రేడ్‌యూనియన్ పెట్టుకునే హక్కును ఏడుగురు నుండి వందమంది సభ్యులకు తప్పనిసరి చేయడం, యూనియన్ పెట్టుకునేందుకు కష్టతరంచేయడం, సంప్రదింపుల హక్కులు కాలరాయడం,హరించడం లాంటి అనేక చట్టవ్యతిరేక నిబంధనలతో కార్మికులకు అన్యాయంచేస్తూ కార్మికులకు లేబర్ కోడ్‌లమూలంగా లాభం జరుగుతుందని ప్రచారం చేయడం కుట్రపూరితమైనది.ఓటిగంటలు పెంచి ఉన్నకార్మికులపై పనిభారం పెంచికొత్త ఉద్యోగాలు లేకుండా చేయడం కేంద్రప్రభుత్వ కార్మికవ్యతిరేక విధానాలలో భాగమైపోయింది.స్వరాష్ట్రంకోసం ఉద్యమించి సకలజనుల సమ్మెచేసి రాష్ట్రం సాధించుకున్న తెలంగాణలో కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.ప్రజాఉద్యమాలపైన గతంలో కన్నా రెట్టింపుతో ఉక్కుపాదం మోపుతుంది. అందుకు ధర్నాచౌక్ వద్ద నిషేధాజ్ఞలు,ఆర్టీసీలో యూనియన్ల నిషేధం,కార్మిక,ఉద్యోగ సంఘాల సమ్మెలను నిషేధించడం, సింగరేణిలో ప్రతిరెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికలను జరపకుండా ఆపివేయడం. సమస్యలను చెప్పుకునేందుకు ఏఉద్యోగ కార్మిక సంఘాలకు ప్రవేశం లేకుండా ఉన్నది. ఈ నేపథ్యంలో జరుగుతున్న మహా సభలో కార్మిక,ఉద్యోగ,శ్రామిక ప్రజాసమస్యలపై చర్చించి ఐక్యఉద్యమాలకు సిద్ధం కావాలి. ●

(రచయిత:ఏఐటియుసి వర్కింగ్ కమిటీ సభ్యులు)

గుంటూరు వార్త



జ్యోతిబాపూలే 132వ వర్ధంతిని పురస్కరించుకుని గుంటూరులో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ఎం.వేణుగోపాల్‌రెడ్డి, (గుంటూరు-ప్రభాతవార్తప్రతినిధి)

# రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, వైఎస్సార్ సున్నా వడ్డీ

# పంట రుణాల వడ్డీ రాయితీ సొమ్ము జమ

**గుంటూరు, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల వడ్డీ రాయితీ సొమ్ముతోపాటు గతంలో వివిధ సాంకేతిక కారణాల వల్ల చెల్లింపులు పొందని వారి అకౌంట్లలో జమచేసే సొమ్ముతో కలిపి మొత్తం రూ.200 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి నేరుగా రైతుల ఖాతాల్లో జమచేయటం జరిగింది. ఈసందర్భంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడారు.. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, దాదాపు 62 శాతం జనాభా వ్యవసాయం , వ్యవసాయ రంగం మీదనే ఆధారపడిఉన్న పరిస్థితుల్లో రైతులను అన్ని రకాలుగా ఆదుకోగలిగితేనే ఏ రాష్ట్రమైనా బాగుపడు తుందన్నారు. రైతన్నలకు నేడు అందిస్తున్న ఇన్‌పుట్ సబ్సిడీ, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం గానీ గమనిస్తే ,ఇవాళ మొత్తం రూ.200 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమచేస్తున్నామన్నారు. వరుసగా మూడో ఏడాది ఈ పంట రుణాల మీద వడ్డీ రాయితీ పథకాన్ని అమలుచేస్తున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో గుంటూరు కలెక్టరేట్ లోని విసి సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి , జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ ఎన్.శివరామకృష్ణ, రాష్ట్ర కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ ఎం.పురుషోత్తం, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, డిడి ఉద్యానశాఖ సుజాత, డీడీ ఆత్మ రామాంజనేయులు, డీడడీ ఎపిఎంఐపి వజ్రశ్రీ, వ్యవసాయ



అధికారిణి అరుణశ్రీ, రైతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల పథకం రబీ 2022 , ఖరీఫ్ 2021 కింద గుంటూరుజిల్లాలో 27,741 మంది రైతులకు రూ.6కోట్ల 49 లక్షలు వడ్డీ రాయితీ చెక్కును రైతులకు అందించారు. అలాగే జిల్లాలో 2022 సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన 460 మంది రైతులకు , 2021 నవంబర్‌లో భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయి పెట్టుబడి సాయం జమకాని 2032 మంది రైతులకు అందించే పెట్టుబడి సాయం రూ.2,37,65,805 చెక్కును రైతులకు అందించారు.

## గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావుపూలే

### సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి నాగార్జున

**వేమూరు, నవంబర్ 28, ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల కోసం విద్యాభివృద్ధి కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావుపూలే అని రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున పేర్కొ న్నారు. సోమవారం మండలం లోని చావలి గ్రామంలో జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. హాజరైన మంత్రి మాట్లాడుతూ గొప్ప మానవతావాది పూలే అంటూ ఆయన అసమా నతలను పోగొట్టేందుకు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ గాజుల మోహన్, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, వేమూరు పిఏసిఎస్ అధ్యక్షులు గాజుల భానుప్రకాష్, మాజీ జడ్‌పిటిసి వెంకటేశ్వరరావు, గోపాలం రాము తదితరులు పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## సామాజిక విప్లవోద్యమ పితామహుడు జ్యోతిరావుపూలే: మంత్రి 'అంబటి'

**సత్తెనపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త :** వెనుకబడిన వర్గాల్లో అణిచివేతకు గురవుతున్న ప్రజల పక్షాన పోరాడటమే కాకుండా వితంతువుల పునర్వివాహానికి గొప్ప కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావుపూలే అని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. సోమవారం



జ్యోతిరావుపూలే 132వ వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ సామాజిక దోపిడీలపై విస్తృతంగా ప్రజలను చైతన్యపరిచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంత్రిత్వశాఖలోనూ, నియామక పదవుల్లోనూ బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీత వేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, వైస్ ఛైర్మన్ షేక్.నాగూర్‌మీరాన్, కౌన్సిలర్లు అచ్యుత శివప్రసాద్, తుమ్మల వెంకటేశ్వర్లు, అవ్వారు శ్రీను, బత్తుల రామస్వామి, ఆనంద్, బాబూరావు, యోనస్, మౌలాలి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 'స్పందన' అర్జీలకు తక్షణ పరిష్కారం: కలెక్టర్

**గుంటూరు, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** 'స్పందన' కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వినతులను పరిశీలించి సత్వరమే హేతుబద్ధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జరిగిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి



జి.రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, డిప్యూటీ కలెక్టర్ లలిత, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 156 మంది అర్జీదారులు స్పందనలు పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతులు అందించారు. కార్యక్రమంలో డిఆర్డీఏ , డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్, యుగంధర్‌కుమార్ , డిపిఒ కేశవరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూదనరావు, డిఎఫ్ఒ మహబూబ్‌బాషా, డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ సుమయాఖాన్, డిఇఒ శైలజ , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పనిప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధక చట్టంపై అధికారులకు అవగాహన

**గుంటూరు, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో పనిచేసేమహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై మహిళపై లైంగిక వేధింపునిరోధక చట్టం , 2013 మేరకు చర్యలు తీసుకోవటం జరుగుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లో మహిళలపై హింసా నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవం'




లో భాగంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి మరియు సాధికారత అధికారి బి.మనోరంజని, మరియు సఖి, దిశ లాయర్ ఎ.విజయలక్ష్మితో కలిసి సమావేశం నిర్వహించారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) నిరోధక చట్టం, 2013 లోని అంశాలపై జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జెసి రాజకుమారి మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో10 మందికి పైగా ఉద్యోగులు పనిచేసేప్రదేశంలో తప్పనిసరిగా ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీని రూపొందించాలని అన్నారు. అలాగే 10 మందికి తక్కువగా ఉద్యోగులు ఉన్న చోట, శాఖ అధికారి, యజమానిపైన ఈ చట్ట ప్రకారం ఫిర్యాదు ఇవ్వవలసి వచ్చినపుడు జిల్లాస్థాయిలోఏర్పాటు చేసిన లోకల్ కంప్లయింట్స్ కమిటీకి అందించాల్సి ఉంటుందన్నారు. మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులు జరిగినచో పరిధిని బట్టి ఈ రెండు కమిటీల్లో సమగ్ర విచారణ జరిపి ఈ చట్ట ప్రకారం మహిళా ఉద్యోగులకు న్యాయంచేయటం జరుగుతుందని వివరించారు.. డిప్యూటీ కలెక్టర్ లలిత, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డిఇఒ శైలజ, డిఎస్ఓ పద్మశ్రీ, సిపిఒ శేషశ్రీ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మానవత్వంతో స్పందించిన కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

**గుంటూరు, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** కండరాల జబ్బుతో నడవలేని పరిస్థితిలో ఉన్న గోరంట్ల గ్రామానికి చెందిన పెరం జయకృష్ణ (11),పెరం సాయిరామ్ (9) లకు వీల్‌ఛైర్లు, సదరం సర్టిఫికెట్లును జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అందించారు. సోమవారం కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో గోరంట్లకు చెందిన తండ్రి పెరం హరి, తల్లి పెరం

**దివ్యాంగులకు వీల్‌ఛైర్లు, పెన్షన్ మంజూరుకు అవసరమైన సదరం సర్టిఫికెట్లు అందజేత**

**కుటుంబానికి రేషన్‌కార్డు జారీకి, జగనన్న లేఅవుట్‌లో 3వ ఆప్షన్ కింద ఇల్లు కట్టించి ఇచ్చేందుకు అధికారులకు సూచనలు జారీ**



రమాదేవిల సంతానమైన పెరం జయకృష్ణ, పెరం సాయిరామ్‌లకు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి వీల్ ఛైర్లు, సదరం సర్టిఫికెట్లును అందజేశారు. ఈసందర్భంగా దివ్యాంగుల పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని డిఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరిహరనాథ్‌ను ఆదేశించారు. తల్లిపేరుమీద రేషన్‌కార్డు జాకి చర్యలు తీసుకోవాలన్నారు.. దామర్లపల్లి లేఅవుట్‌లో ఇచ్చిన ఇంటిస్థలంలో 3వ ఆప్షన్‌కింద వెంటనే ఇల్లు కట్టించి ఇవ్వాలని హౌసింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ సుమయఖాన్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రత్నాకర్,జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు సువార్త, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ మనోరంజని, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 'కులవివక్ష నిర్మూలనకు మహాత్మాపూలే నిరంతర కృషి'




**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు28, ప్రభాతవార్త:** సమాజంలో కుల వివక్ష నిర్మూలనకు మహాత్మా జ్యోతిరావ్ ఫూలే నిరంతర ం కృషిచేశారని ఏఎన్‌యు విశ్రాంత ప్రిన్సిపాల్ ఆచార్య అబ్దుల్ నూర్‌బాషా అన్నారు. ఏఎన్‌యులోని మహాత్మా జ్యోతి రావే ఫూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఫూలే 132వ వర్ధంతి సభ సోమవారం జరిగింది, ముఖ్యఅతిధిగా పాల్గొన్న వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావ్ ఫూలే విప్లవాత్మక సంస్కరణలు సమాజానికి అందించారన్నారు. అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య యం.త్రిమూర్తిరావు అధ్యక్షత వహించారు. రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ప్రిన్సిపాల్స్ ఆచార్య స్వరూపరాణి, శ్రీనివాసరెడ్డి, ఆచార్యులు చెన్నారెడ్డి, వీరయ్య, ఉదయకుమార్, నాగరాజు,మధుబాబు, సంధ్యాకోలే, అశోక్‌కుమార్, వికాస అధ్యక్షుడు టి.అనీల్‌కుమార్, సిఇ నరసారెడ్డి, ఏసిఇ రెడ్డి ప్రకాశరావు, డిఇఇ వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి



**తుళ్లూరు, నవంబర్28, ప్రభాతవార్తః** మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం తాడికొండ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి గుంటూరులోని ఆమె కార్యాలయంలో జ్యోతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల కోసం, అంటరానితనం, అస్ప్రుస్యత, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు తదిరత సమ్యలపై ఎంతగానో పోరాడి కృషి చేసిన మహానుభావుడన్నారు. సమాజంలో విద్యతోనే మార్పు రావాలి అంటే ఒక విద్యతోనే సాధ్యమని గ్రహించి జ్యోతిరావు పూలే తన భార్యకు విద్య నేర్పి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని.. ఆమె ఎందరో స్త్రీలకు విద్య నేర్పించారన్నారు. పూలే లాంటి మహనీయుల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.నామినేటెడ్ పోస్టుల్లో, పనుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం రిజర్వేషన్లు తెచ్చిన వ్యక్తి సీఎం జగన్ అని తెలిపారు. పూలే వర్ధంతి సందర్భంగా దేశానికి చేసిన సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



## కలెక్టరేట్‌లో జ్యోతిబాపూలేకు ఘననివాళి

**గుంటూరు, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ సంఘ సంస్కర్త జ్యోతిబాపూలే 132వ వర్ధంతి పురస్కరించుకుని కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలోజిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, రాష్ట్ర కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ మండేపూడి పురుషోత్తం, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు మధుసూదనరావు, హార్టికల్చర్ ఉపసంచాలకులు సుజాత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సాయుధ దళాల పతాక దినోత్సం స్టిక్కర్లు, కార్ ఫ్లాగ్స్ విడుదల

**గుంటూరు, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశరక్షణ కోసం ప్రాణత్యాగాలు చేసిన సైనిక కుటుంబాలకు చేయూత నిచ్చే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏడాది డిసెంబర్ 7వ తేదీన జరుపుకునే సాయుధ దళాలపతాక దినోత్సవం పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్, సైనిక బోర్డు ఛైర్మన్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి స్టిక్కర్లు, కార్ ఫ్లాగ్స్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి ఆర్.గుణశీలా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బ్యాంకు రుణం పేరుతో టోకరా: ఎస్పీకి బాధితుల ఫిర్యాదు



**గుంటూరు క్రైం, నవంబరు 28, ప్రభాతవార్తః** గుంటూరు శ్రీనగర్‌కు చెందిన ఒక మహిళ బ్యాంకులో రుణాలు ఇప్పిస్తానంటూ పలువురి నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేసింది. అనంతరం తప్పించుకొని తిరగడంతో బాధితులు సోమవారం స్పందనలో జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్‌కు ఫిర్యాదు చేశారు. చౌడవరం దాసరిపాలెంకు చెందిన రాజ్యలక్ష్మి నుంచి రూ.5లక్షలు, పాతగుంటూరుకు చెందిన దివ్యశారద రూ.2లక్షలు, బసవపున్నమ్మ రూ.3లక్షలు, కన్యాకుమారి రూ.2.5లక్షలు, నరసరావుపేటకు చెందిన రహీమ నుంచి రూ.1.5 ఇలా పలువురి వద్ద నుంచి సుమారు రూ.కోటి వరకు వసూలకు పాల్పడినట్లు బాధితులు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అలాగే ఈనెల 15న తన కుమారుడు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదని జానమ్మ అనే అంథురాలు ఎస్పీకి ఫిర్యాదు చేసింది. సంఘటనపై పట్టాభిపురం స్టేషన్‌లో ఫిర్యాదుచేసినా ఇంత వరకు అతని ఆచూకీ లేదని వాపోయింది. కుటుంబ తగాదాలు, ఆస్తితగాదాలకు సంబంధించిన ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. ఆస్తి తగాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి కోర్టులు, రెవెన్యూ అధికారులను సంప్రదించాలని ఎస్పీ బాధితులకు సూచించారు. కార్యక్రమంలో ఏఎస్పీ అడ్మిన్ సుప్రజ, నేరవిభాగం ఏఎస్పీ శ్రీనివాసరావు, డీసీఆర్‌బీ డీఎస్‌పి శ్రీనివాస్‌రావు, ఎస్‌బీ సీఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారుడు మహాత్మాపూలే

**గుంటూరు విద్య, నవంబర్ 28, ప్రభాతవార్త :** సమాజంలో మార్పుకోసం నిరంతరం కృషిచేసిన మహానీయులు జ్యోతిరావు పూలే అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ అన్నారు. మార్కెట్‌యార్డు సెంటర్ వద్ద పూలే 132వ వర్ధంతిలోనాయకులు దొడ్డ ప్రసాద్ పూలే అంబేడ్కర్ జాషువా లిటరేచర్ బి.విల్సన్ భీమ్ సేన్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం,సముద్రాల కోటేశ్వరరావు,యరగుంట్ల సుజాతరావు పాల్గొన్నారు.



**PUBLIC NOTICE**

The General public hereby informed that **Sri M.SivaLinga Prasad son of Madhavarao,** Flat No.101, Sri Nagar Colony, Jyothi Heritage, Kairatabad, Hyderabad. has approached the DIRECT CHANNEL HIMAYTHNAGAR Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest or possession over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to Smt. M. SivaLinga Prasad and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY coverd under document number 2656/2020 dated 5/11/2020 (srovatlur)**

An total extent of 440 sq.yds of house site and RCC building therein in Vatlur village R.S.No. 189, under assessment no. 688, bearing old D.No. 4-62, new D.no 5-88 situated in Vatlur village and gram panchayat, PedapaduMandalam, Vatluru sub-registry and being bounded by East : property of V.BharatBhushan to some extent & property of M. Nagamani to some extent-72 ft South : 24 ft width road -55 ft West : 20 ft width road-72 ft North : property of Pilli Gangachalam and others - 55 f

**T.V.N. Vasudeva Rao,**
**Advocate,**
Gudivadavari Street, Vijayawada-1.
**Phone : 9849431432**

## ఓటు నమోదుపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

**- తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్**

**పొన్నూరు, నవంబర్ 28,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదుపై అవగాహన పెంచుకోవాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ కోరారు. స్థానిక మునిసిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన సుజాత కళాశాల విద్యార్థుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందడంతోపాటు ఓటు హక్కును కూడా వినియోగించుకోవాలని కోరారు. దేశభవిష్యత్తు ప్రస్తుతం యువతమీదే ఆధారపడి ఉందన్నారు. యువత ఎక్కువగా రాజకీయ రంగంలోకి వచ్చి దేశాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా దేశ,రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దగల సమర్ధులైనవారిని ఎన్నుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ యువతకు కల్పించిన ఓటు నమోదు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పెద్ద ఎత్తున పట్టణంలో ఓటు నమోదుపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, పట్టణ ప్రణాళికాధికారి సాంబయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.



## తొలి సంఘ సంస్కర్త జ్యోతిబా పూలే

**పొన్నూరు, నవంబర్ 28,ప్రభాతవార్త:** ఆర్థిక అసమానతలు, సామాజిక ఆంక్షలు వెలసి అణగారిన వర్గాలు అభివృద్ధికి నోచుకోక ఆటవిక జీవనానికి అలవాటుపడగా, కోటి వెలుగుల సూరీడులా బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో ఉదయించిన ఆశయ సూరీడు మహాత్మా జ్యోతిబా పూలే అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జక్కా శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో మహాత్మా జ్యోతిబా పూలే 132వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కా మాట్లాడుతూ మహాత్మా పూలే ఆశయసాధనలో ప్రతి ఒక్కరూ పీడిత ప్రజల విద్య, సామాజిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, తద్వారానే పూలే ఆశయాలను సజీవంగా నిలిపినవారౌతామని తెలిపారు. తొలుత జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా నియోజకవర్గ ఇన్‌చార్జి సోమరౌతు వీరశేఖరరావు, కొండెపు సుబ్బారావు, చెంచయ్య, రాము, కాశిశెట్టి ప్రసాద్, చిల్లా అంజి, మూకిరి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఫెన్సింగ్ పోటీల జట్టుకు శ్రీవేద హైస్కూల్ విద్యార్థులు

**పొన్నూరు, నవంబర్ 28,ప్రభాతవార్త:** జిల్లా స్థాయి అండర్-17 విభాగం ఫెన్సింగ్(కత్తిసాము) పోటీలకు పట్టణానికి చెందిన శ్రీవేద హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ అంబటి వెంకటేశ్వరరావు తెలిపారు. తలారి రేవంత్ నందన్, కె.మనోజ్‌కుమార్ కత్తిసాము రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. వీరు డిసెంబర్ 7వ తేదీన కడపలో జరిగే పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా విజేతలను ప్రిన్సిపాల్ అంబటి ఏడుకొండలు, పిఇటి రూకేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.



## దేవాలయ భూములు అన్యాక్రాంతం కానివ్వం

**పొన్నూరు, నవంబర్ 28,ప్రభాతవార్త:** సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయ భూములను ఆక్రమణకు ఇవ్వడానికి భారతీయ జనతాపార్టీ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తుందని ఆ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల పాలకమండలి పాలకవర్గ సమావేశంలో తీర్మానం చేసినట్లు తెలిసిందన్నారు. ఈ భూముల అన్యాక్రాంతాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వాధికారులు ఈ విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలను పాటించాల్సిందేనన్నారు. వంట పొలాలను ఈ విధంగా అన్యాక్రాంతం చేయడం సరైన విధానం కాదని చెప్పారు. ఈ విషయంలో బిజెపి ఆధ్వర్యంలో తీవ్రంగా ఉద్యమిస్తామని చెప్పారు. వినతిపత్రం అందజేసినవారిలో జిల్లా కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు, పట్టణాధ్యక్షుడు మొగిలిపువ్వు సాంబశివరావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు కలపాల విజయలక్ష్మి, నాయకులు గోవాద వెంకటేశ్వర్లు, ఆరె వెంకట్రావు, ఉదయచంద్రరావు, గండు శ్రీనివాసరావు, తోట జనార్దనరావు, పాతూరి సోమేశ్వరరావు, చిలకపాటి లక్ష్మీకాంతాచార్యులు, చలపతిరావు, గుడివాడ పవన్, భట్టిప్రోలు రామకృష్ణ తదితరులున్నారు.



## రీసర్వేకి సన్నద్ధంగా ఉండాలి

**- తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్‌నాథ్**

**పొన్నూరు, నవంబర్ 28,ప్రభాతవార్త:** గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు త్వరలో మన మండలంలో జరగబోయే భూముల రీ సర్వేకి సన్నద్ధంగా ఉండాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ భూముల హద్దులు నిర్ణయించడం, గ్రామ హద్దులు నిర్ణయించడం, సాగుదారుల వివరాలు, వారికి సంబంధించిన ఫోన్ నెంబర్లు, మరణించిన పట్టాదారులు ఉంటే అర్హులైన వారి కుటుంబ సభ్యుల పేరున మ్యుటేషన్ చేయడం వంటివి చేసి సిద్ధంగా ఉంచుకొంటే రీ సర్వే చేసేటప్పుడు సమస్యలు తక్కువగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఉన్నతాధికారులు రీసర్వే ఎప్పుడు ప్రారంభించమన్నా సిద్ధంగా ఉండాలన్నారు. ప్రస్తుతం వంట నూర్పిడులు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి రైతు గిట్టుబాటు ధరకు ధాన్యాన్ని విక్రయించుకొనేవిధంగా చూడాలన్నారు. విఆర్వోలు వారి వారి పరిధిలో ఎవరెవరు నూర్పిడులు జరుపుతున్నారు. వారి వద్ద ఏ మేరకు ధాన్యం నిల్వలు ఉన్నాయి...? దళారులెవరైనా తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారా..? ఎవరైనా తక్కువ ధరకు విక్రయించవలసిన పరిస్థితి వస్తే వారిని తక్కువ ధరకు విక్రయించుకోకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతుల్లో చైతన్యం తేవాలన్నారు. ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ నలబొట్ల వాసు, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుంకర కోటయ్య తదితరులున్నారు.



## అంతర్జాతీయ కబడ్డీ పోటీలకు వివేకా విద్యార్థి

**పొన్నూరు, నవంబర్ 28,ప్రభాతవార్త:** డిసెంబర్ నెల 22వ తేదీ నుండి 26వ తేదీ వరకు నేపాల్‌లో జరగబోయే అంతర్జాతీయ కబడ్డీ పోటీలకు పట్టణంలోని వివేకా కళాశాల విద్యార్థి బండ్లమూడి పవన్ ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ ఉప్పల సుకుమార్‌బాబు తెలిపారు. ఈ నెల 12నుండి 14వరకు గోవాలో జరిగిన జాతీయ యూత్ నేషనల్ గేమ్స్‌లో భాగంగా జరిగిన కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనపరచినట్లు చెప్పారు. దీంతో అంతర్జాతీయ కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు చెప్పారు. ప్రతిభకు ప్రతిఫలంగా మెరిట్ సర్టిఫికెట్, మెడల్ సాధించాడన్నారు. ఈ సందర్భంగా పవన్‌ను ఉపాధ్యాయులు, అధ్యాపకులు అభినందించారు. నేపాల్‌లో జరగబోయే పోటీలలో పాల్గొనే విద్యార్థికి ప్రోత్సాహకంగా రూ.5వేలు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భవాని ప్రసాద్, డీన్ బోస్, కోఆర్డినేటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## స్పందన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలి

**బాపట్ల,నవంబర్28,ప్రభాతవార్త:** స్పందన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను అదేశించారు.స్థానికజిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందనసమేశపు మందిరంలో సోమవారం స్పందనకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.స ్పందన అర్జీలను ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా పరిష్కరించాలన్నారు.గడువులోగా అర్జీలుపరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.అనంతరం మహాత్మాజోతి పూలే 130వ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.జోత్యరావు పూలే సమాజంలోని రుగ్మతలను తొలగిండానకి విషేషంగా కృషి చేశారన్నారు. ప్రజల్లో చైతన ్యం తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి అన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు.జిల్లా రెవిన్యూ అధికారి లక్ష్మిశివజ్యోతి,సిపివో భరత్‌కుమార్,రవాణాశాఖా అధికారి కె.చంద్రశేఖర్‌రెడ్డి,పశుసంవర్ధక శాఖ జెడి హానుమంతరావు,డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్,ద్వామా జెడి శంకర్‌నాయక్,మత్స్య శాఖ జెడి సురేష్,జిల్లా పంచాయితి అధికారి రమేష్,జిల్లా విద్యాశాఖాధికారి రామారావు,మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.



## స్పందన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలి

**-స్పందనకు 63 పిర్యాదులు**

**బాపట్లరూరల్,నవంబర్28,ప్రభాతవార్త:** స్పందన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు..స్థానికజిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం స్పందనకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోరకు ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రజలు తమ సమస్యలను ఇబ్బ ందులను స్వయంగా ,సే ్వచ్ఛగా స్పందన కార్యక్రమంలో విన్నవించుకోవచ్చునన్నారు. స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు,ఆర్థికనేరాలు,భూ తగాదాలు,ఇతర సమస్య లపై మొత్తం 63 పిర్యాదులు వచ్చాయన్నారు.స్పందనలో వచ్చిన పిర్యాదులను వెంటనే చట్టపరిదిలో విచారణ జరిపి నిర్ధిష్ట గడువులోపు చర్యలు తీసుకుని బాధితులకు త్వరిత గతిన న్యాయం చేయాలని అధికారులను అదేశించారు.సదరు నివేధికను జిల్లా పోలీసు కార్యాలయం నందు నిర్ణిత సమయంలోగా అందించాలన్నారు. స్పందీన అర్జీల పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,స్పందన ఇన్స్‌పెక్టర్ ఎ.మాలకొండయ్య,తదితరులు పాల్గొన్నారు.



## బడుగు,బలహీన వర్గాల ప్రజలలో అత్మస్థైర్యం కల్పించిన వ్యక్తి పూలే

**బాపట్ల,నవంబర్28,ప్రభాతవార్త:** బడుగు,బలహీన వర్గాల ప్రజల్లో ఆత్మసైర్యాన్ని కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహానీయుడు జ్యోతిరావుపూలు అని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో జ్యోతిరావు పూలే 132 వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లాఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ సామాజిక తత్వ వేత్తగా సమాజంలో అనేక విధాలుగా ప్రజలను చైతన్యం పరిచారన్నారు. ప్రజలల్లో అనాధికాలంగా వస్తున్న వివక్షతలను నిరూ ్మలించడాని తన జీవితాన్నే త్యాగం చేశారన్నారు. వితంతు పునర్వివాహం గురించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారన్నారు. అణచివేతకు గురైన బడుగు,బలహీన వర్గాల ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారన్నారు. ప్రపంచానికి పూలే జివితం అదర్శమన్నారు.పూలే విద్య,వివక్ష,పేదరికం,ఆర్థిక అసమానత్వం నిర్మూలించడానికి కుల,మత,రహిత సమాజ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారన్నారు.దీనబంధు అనే పత్రిక ద్వారా పేదలు,కార్మికుల సమస్యలు సమాజానికి తెలిసేలా చేశారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జ్యోతిబాపూలే తన గురువుగా ప్రకటించుకున్నారంటే ఆయన గోప్పతనం సులభంగా అర్ధమవుతుందన్నారు. ఆయన ఆశయానలుస్పూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమసమాజ స్థాపనకు కృషి చేయాలని ఆయనకోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,డిసిఆర్పి డిఎస్పీ జె.లక్ష్మయ్య,డిఎస్‌బి ఇన్స్‌పెక్టర్ ఎ.శ్రీనివాస్,ఏ ఓ వై,శివప్రసాదరావు,అడ్మిన్ ఆర్ఐ ఎల్ మన్మధరావు,వెల్ఫేయిర్ ఆర్ఐ బి.శ్రీకాంత్‌నాయక్,డిపిఓ సిబ్బంది,పోలీసుసిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి పూలే

**బాపట్ల,నవంబర్28,ప్రభాతవార్త :** సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహోన ్నత వ్యక్తి జ్యోతిరావుపూలే అని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. జ్యోతిరావుపూలే 133 వ వర్ధంతి సందర్భంగా స్థానిక చీల్‌రోడ్డులోని జ్యోతిరావుపూలే విగ్రహానికి టిడిపి ఆధ్వర్యంలో సోమవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సమాజంలో నిస్సా యకులుగా మిగిలిన సామాజిక వర్గాల కోసం పూలే పాటు పడ్డారన్నారు.అంటరాని తనం నిర్మూలన చేసిన సమాజిక విప్లవకారుడు పూలే అని అన్నారు.తన భార్య సావిత్రి బాయిపూలే ద్వారా నిరక్షరాస్యులుగా ఉన్న మహిళలను అక్షరాభ్యాసము ద్వారా చైతన్యం తెచ్చిన వ ్యక్తిఅని అన్నారు.తన జీవితాన్ని బడుగు,బలహీన వర్గాల కోసం అంకితంచేసిన గోప్ప సంఘం స ంస్కర్త మహాత్మాజ్యోతిరావు పూలే అని అన్నారు.జివితంలో ఎన్ని కష్టాలు నష్టాలు ఎదురైనా తలవంచక దీక్షతో బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి అంకిత భావంతో పోరాడిన వ్యక్తి పూలే అన్నారు.విద్యద్వారానే సామాజిక అభివృద్ధి సాధ్యం అన్న మహాత్మా పూలే సిద్దాంతాన్ని ముందుకు తీసుకెళ్ళాలి ్సన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షులు జి.శ్రీనివాసరావు,విన్నకోట వీరయ్య నాయుడు,మందపాటి అంద్రేయ,కూచిపూడి శ్యామ్‌సుందర్,బూర్లె రామసుబ్బారావు,కృష్ణ, పరిశారమేష్‌గౌడ్,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## స్పందన కార్యక్రమానికి 4అర్జీలు

**రేపల్లె, నవంబర్28,ప్రభాతవార్త:** ప్రజాసమస్యల సత్వరమే పరిష్కరించెందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం స ్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని రేపల్లె అర్డ ీవో పార్ధసారధి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ స్థాయిలోజరిగిన స్పందన కార్యక్రమానికి నాల్గు అర్జీలునమోదు అయినట్లు అయన తెలిపారు.ఈఅర్జీలను సంబందిత శాఖలకు పంపించి సత్వరమే పరిష్కారం అయే ్యలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిజేసారు.




## విద్యాభివృద్ధి కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త పూలే

**రేపల్లె,,నవంబర్28,ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధి కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర ్త పూలే అని పట్టణ వైసిపి అద్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి అన్నారు.సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో జ్యోతిరావు పూలేవర్ధంతి సందర్భంగా ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అరి ్పంచారు.ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ బడుగు బలహీన వర్గాల అశాజ్యోతిమహానీయులు పూలే అని సమాజంలో అసమానతలను పోగోట్టటంకోసం వారి అభివృద్ధికి ఎనలేని కృషి చేసినమహోతన్నవ్యక్తి అ రోజుల్లో రాత్రిపూట బడులుపెట్టించి వారి శ్రీమతిద్వారా విద్య నేర్పించి న మహానీయుడు వితంతువులను అదుకున్నవ్యక్తి అలాంటి వ్యక్తి అశయాలను మనం ముందుకు తీసుకువెళ్లాలని బహుజనుల కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్టమంగా సుబ్బారావు,వైస్ చైర్మన్‌జి.ప్రశాంత్‌కుమార్,టికెవిగుప్తా,అల ంశెట్టి శ్రీనివాసరావు,వైసిపికౌన్సిలర్‌లు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



## బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలి

**కొల్లూరు, నవంబరు 28, ప్రభాతవార్త:** ఉద్యోగులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని అమృతలూరు సిడిపిఓ విజయలక్ష్మీ అన్నారు. సోమవారం ఎస్‌సి కమ్యూనిటీ హాలులో అంగన్‌వాడీ కార్యకర్తల శ్రీలత పదవి విరమణ సందర్భంగా కొల్లూరు సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తలు, సిడిపిఓ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో శ్రీలతకు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ఉద్యోగులు తమ విధులలో బాధ్యతగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త తమ పరిధిలోని లబ్దిదారులకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రజా ప్రతినిధులతో అంగన్‌వాడీ కేంద్రాలను సమస్యలను వివరించి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కొల్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మురాల రాంబాబు, వైసిపి నాయకులు కమ్మెల సాంబశివరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీలత, నగరాజకుమారి, అపర్ణ, నీరజ, ఆదిలక్ష్మీ, వనత తదితరులు పాల్గొన్నారు.



## పేదల పెన్నిధి వంగవీటి మోహనరంగా

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, నవంబర్ 28,ప్రభాతవార్త:** పేదల పెన్నిధి వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ప్రారంభించుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలులో నూతనంగా వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషిచేశారన్నారు. పేదల కోసమే ఆమరణ నిరాహారదీక్ష చేసే పరిస్థితుల్లో కొంత మంది దుండగులు హతమార్చడం దురదృష్టకరమన్నారు. వంగవీటి మోహనరంగా ఏ ఒక్క కులానికో, మాతానికో చెందిన వ్యక్తి కాదని,ఆయన పేదల కోసమే ఉద్యమించారన్నారు. ఎంతో మంది పేదలకు సహాయ సహకారాలు అందించి వారి మదిలో స్థానాన్ని సంపాదించారన్నారు. వంగవీటి మోహనరంగా ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆయన సూచించిన మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని, ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబటి వెంకటేశ్వరరావు, అమిరినేని సాంబశివరావు, డేగల శ్రీరామమూర్తి, ఆకుల వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి రామకృష్ణ, ఆకుల రామమోహన్, పల్లికల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉర్దూ ఘర్ అధ్యక్షుడిగా మహమూద్

**పొన్నూరు, నవంబర్ 28,ప్రభాతవార్త:** పట్టణంలోని ఎపిజె అబ్దుల్ కలామ్ ఉర్దూ ఘర్, షాదీఖానా అభివృద్ధి కమిటీని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రకటించారు. అందుకు సంబంధించిన పత్రాన్ని అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము) తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్‌కు అందజేశారు. పేద ముస్లింల అభివృద్ధికి ఉర్దూఘర్, షాదీఖానా సేవలను



వినియోగించుకొనేందుకు వీలుగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య నిర్ణయం తీసుకొన్నారని అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము) చెప్పారు. ఉర్దూఘర్, షాదీఖానాను అంజుమన్ కమిటికి అప్పగించడం ద్వారా ముస్లిం పేదల అవసరాలకు అతి తక్కువ ఖర్చుతో ఉపయోగిస్తామన్నారు. షాదీఖానా అధ్యక్షుడిగా ఎంఎ మహమూద్, సభ్యులుగా షేక్ షర్మిల, షేక్ నయీంబాషా, జానిబాషా, షేక్ సలీమ్, షేక్ మహబుల్లా, షేక్ ఇసాక్, షేక్ వలిబాషా, షేక్ షౌకత్, సయ్యద్ జానిబాషా, షేక్ షకీల్‌ను ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారికి పంపించారు. తహశీల్దార్ కార్యాలయంలో కూడా ఒక కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

## ముస్లీం మహిళలకు క్షమాపణచెప్పాలి

**బాపట్లరూరల్,,నవంబర్28,ప్రభాతవార్త:** ముస్లీం మహిళలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ క్షమాపణలు చెప్పి పోలీసుల పై తగిన చర్యలు తీసుకోవాలని బాపట్ల పార్లమెంట్ టిడిపి ముస్లీం మైనార్టీ నాయకులు ఫరీద్ తెలిపారు.నరస్సాపురంలో జరిగిన సిఎం జగన్ బహిరంగ సభలో ముస్లీం మహిళలకు జరిగి అవమానానికి నిరసనగా సోమవారం ముస్లీం నాయకులు నిరసన,ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ర్యాలీ స్థానిక టిడిపి కార్యాలయం నుంచి ప్రారంభమై జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకుసాగింది.ఈ సందర్భంగా ముస్లీం మైనార్టీ నాయకులు ఫరీద్ మాట్లాడుతూ నరసాపురరంలో సిఎం బహిరంగ సభ ప్రాంగణం వద్ద ముసీ ్ల మహిళలను బురఖాలుతీసీ లోపలకి రావాలని పోలీసులు చెప్పడం బాధాకరంఅని అన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ప్రాధమిక హోక్కులను అపహాసం చేస్తూ పోలీసులు వ్యవహరించినతీరు గర్హనీయమన్నారు.ఈ విదంగా ముస్లీం మహిళలను అవమానించడం మతాచారాలను మంట కల్పడం రాష్ట్ర మైనార్టీల దయనీయ పరిస్థితిని తెలియజేస్తుందన్నారు.సిఎం జగన్ ముస్లీం ల మీద చూపిస్తున్న కపట ప్రేమను అపి ముస్లీం మహిళలకు క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లీం నాయకులుపట్టణ టిడిపి మైనార్టీ సెల్ అద్యక్షులు అబ్రార్,పివిపాలెం మండల పార్టీ అద్యక్షులు అబ్జల్ నాయకులు అబ్దుల్ మునాప్,షేక్ రజాక్,షేక్ బాజీ,షేఖ్ షాకా,సయ్యద్ రఫీ,షేక్ హుస్సేన్,షేక్ రసూల్,కరిముల్లా,సుభాని,తదితరులు పాల్గొన్నారు.



# తాము అధికారంలోకి వచ్చాకే వినుకొండలో అభివృద్ధి జరిగింది

### ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**వినుకొండ, నవంబర్28, ప్రభాతవార్త:** తాము అధికారంలోకి వచ్చాకే వినుకొండలో అభివృద్ధి జరిగిందని, వివక్ష లేకుండా అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని నీలగంగవరం గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు .వైకాపాకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ ఓర్వలేక టీడీపీ



నాయకులు జీ.వీ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్ళు ఎమ్మెల్యేగా ఉన్న జీ.వీ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు చెప్పాలన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాతే నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా జరిగిందన్నారు. నీలగంగవరం గ్రామాభివృద్ధికి ఇప్పటి వరకు రూ.2.10కోట్లు నిధులు కేటాయించామని, సంక్షేమ పథకాల ద్వారా రూ. 11.43కోట్లు గ్రామంలోని లబ్ధిదారులకు అందించామని వివరించారు. అనంతరం గ్రామంలోని మిరప పంట పొలాలు పరిశీలించి తెగుళ్ళ నివారణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో పిల్లలను కోల్పోయిన గ్రామానికి చెందిన రాయపూడి పెద్ద బాలగురవయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ. 50వేలు ఆర్థిక సాయం అందజేసి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి వెంకటరామిరెడ్డి, జెడ్పిటిసి రాజా, మండల వైకాపా కన్వీనర్ చెన్నయ్య, వినుకొండ సొసైటీ ప్రెసిడెంట్ నాసర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రామతులసిరెడ్డి, సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిరప పంట తెగుళ్ళ నివారణపై రైతులకు అవగాహన

**వినుకొండ, నవంబర్28, ప్రభాతవార్త:** మండలంలోని నీలగంగవరం గ్రామంలో మిరప పంటలను ఉద్యాన అధికారి షేక్ నబి రసూల్ ఆధ్వర్యంలో సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మిరపను ఆశించే తెగుళ్ళపై రైతులకు అవగాహన కల్పించారు. తెల్లనల్లి నివారణకు డైఫెన్థియురాన్ 1.25 గ్రాములు లేదా స్పైరోమైసిఫెన్ 1 మి.లి లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలన్నారు.



తెల్లదోమ నివారణకు ఎకరంకు 20 చొప్పున పసుపు రంగు జిగురు అట్టలను పొలంలో అమర్చాలన్నారు. తామర పురుగు నివారణకు సైయాన్ట్రనిలిప్రోల్ 240 మి.లీ. ఒక ఎకరానికి లేదా ఇమిడా క్లోప్రిడ్ 40 శాతం, ఫెప్రొనిల్ 40 శాతం 50 గ్రాములు కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే కొమ్మ ఎండు, కాయకుళ్ళు నివారణకు సూచనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

# కవి కరిముల్లాకు కళామిత్ర ప్రతిభా పురస్కారం

**వినుకొండ, నవంబర్28, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ప్రముఖ కవి కరిముల్లాకు ఒంగోలు కళామిత్ర మండలి వారు కళామిత్ర ప్రతిభా పురస్కారం అందజేశారు. తెలుగు సాహిత్యానికి కరిముల్లా అందించిన సేవలను గుర్తించి ఈ పురస్కారం అందజేయడం జరిగింది. పద్మశ్రీ కొలకలూరి ఇనాక్,



జీ.వి పూర్ణచంద్, భూసురపల్లి వెంకటేశ్వర్లు, కళామిత్రమండలి వ్యవస్థాపకులు నూనె అంకమ్మరావు, తేళ్ళ అరుణ తదితరులు కరిముల్లాను ఘనంగా సన్మానించారు.

# మాలధారణ స్వాములకు సద్ది వితరణ

**వినుకొండ, నవంబర్28, ప్రభాతవార్త:** పట్టణంలోని పాత శివాలయంలోని మాలధారణ స్వాములకు పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు పి. మహబూబ్‌ఖాన్, ఎస్.కె రఫీ, ఎస్.కె బాష, ఎస్.కె అత్తర్‌నాగర్‌ల ఆధ్వర్యంలో సద్ది వితరణ (అన్నదానం) కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముందుగా



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వయంగా స్వాములకు సద్ది వడ్డించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని వారన్నారు. కార్యక్రమంలో అయ్యప్పస్వామి అన్నదాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావుపూలేకు ఘననివాళి

**నాదెండ్ల, నవంబర్28, ప్రభాతవార్త:** మండలంలోని నాదెండ్ల యంపిడిఓ కార్యాలయంలో సోమవారం సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి యంపిడిఓ జాకీర్‌హుస్సేన్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# పూలే ఆశయ స్ఫూర్తితోనే నాడు బిసిలకు 20శాతం రిజర్వేషన్ కల్పించిన కాసు బ్రహ్మానందరెడ్డి

### -జ్యోతిరావు పూలే వర్ధంతి సభలో గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

**పిడుగురాళ్ళ, నవంబర్ 28, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి వేడుకలను సోమవారం వైఎస్సార్సీపీ బడుగు బలహీన వర్గాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ మహాత్ములు మార్గదర్శకులు మహాత్మ జ్యోతిరావు పూలే లాంటివారి పోరాటం వల్లే సువిశాలమైన భారతదేశం అభివృద్ధి చెందుతోందని



**జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కాసు మహేష్‌రెడ్డి తదితరులు**

పేర్కొన్నారు. దేశంలో గతంలో వెనుకబాటుతనం అంటరానితనం కులాలు ఏర్పాటువాదం ఉండేదని వాటన్నింటినీ రూపుమాపేందుకు జ్యోతిరావు పూలే లాంటివారు ఎంతో పోరాటం చేశారని, వారి పోరాటం వల్లే మనుషులంతా ఒకటేగా, అంటరానితనం రూపుమాపి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. అంబేద్కర్ లాంటి మహానుభావులు రచించిన రాజ్యాంగం బడుగు బలహీనవర్గాలకు అనేక రకాల హక్కులు కల్పించడంతో బలహీన వర్గాల వెనుకబాటుతనం రూపుమారిందన్నారు. వారి ఆదర్శాల స్ఫూర్తితో కాసు బ్రహ్మానందరెడ్డి 1970లో జీవో తీసుకొచ్చి బీసిలకు 20శాతం రిజర్వేషన్‌ను ఆనాడు కల్పించారన్నారు. దాంతో నేడు ఏ ప్రభుత్వం మారినా రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన పెంచుతూ బీసిల అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. ఆనాడు కాసు బ్రహ్మానందరెడ్డి బీసి రిజర్వేషన్లతో 90కులాలకు రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని, దానిలో భాగమే నియోజకవర్గంలో వెనుకబడిన మాచవరం, దాచేపల్లి మండలాలలో రాష్ట్ర ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్ కోసం సర్వే కోసం 50లక్షలు మంజూరు చేసిందన్నారు. అడిగిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు మంజూరు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది వెంటనే సర్వే చేస్తే రిపోర్టు పంపితే సంవత్సరకాలంలో లిఫ్టు ఇరిగేషన్ పూర్తి చేయడం జరుగుతుందని చిట్టచివరి భూములకు నీరు అందిస్తే పలనాడు ఎంతో సస్యశ్యామలంగా వుంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, పట్టణపార్టీ అధ్యక్షులు చింత వెంకట రామారావు ,రాష్ట్ర బిసిసెల్ కన్వీనర్ కుందుర్తి గురువాచారి ,కొమర వెంకటేశ్వర్లు, బిసి కార్పోరేషన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదవిద్యార్ధులకు ఆర్థికసాయం

**పిడుగురాళ్ళ, నవంబర్ 28, ప్రభాతవార్త:** విద్యను అభ్యసించడానికి స్తోమత లేక ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు నేనున్నాను అంటూ ఎస్‌వీఎన్ మరియు ఎంఎన్ కంపెనీల అధినేత ప్రదీప్ ఎంతో మంది పేద విద్యార్థులకు చదువులకు ఆర్థికసహాయం అందిస్తూ తన మంచి మనసును చాటుతున్నారు. గతంలో కూడా ఎంతో మంది పేద విద్యార్థులకు వృద్ధులకు తనకు చేతనైన సహాయాన్ని అందిస్తూ అదే స్ఫూర్తితో సోమవారం జానపాడు



గ్రామంలోని కృపాసన చర్చికి 1లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ తన్ను దేవుడు ఉన్నత స్థితిలో ఉంచారని అందుకే ఆ దేవుడికి ఎల్లవేళలా రుణపడి వుంటానని అందుకే పేద విద్యార్థులకు చేతనైన ఆర్థిక సహాయం అందజేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూరపాటి కోటేశ్వరరావు, కోల్డ్ స్టోరేజ్ డైరక్టర్ వెంకట్రావ్, నిర్మలబాబు, లతీఫ్‌తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీ గ్రామసభ

**మాచర్ల, నవంబరు 28 ప్రభాతవార్త:** ఎన్‌ఆర్‌ఈజీఎస్ సామాజిక తనిఖీలో భాగంగా సోమవారం మండలంలోని కంభంపాడు సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామంలో





జరిగిన పనులపై వివరించారు. ఈ గ్రామసభలో ఎంపీడీవో సురేష్ విజయ్‌కుమార్, సర్పంచ్ యశోదమ్మ, ఎంపీటీసీ అచ్చమ్మ, కార్యదర్శి బిట్టు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో మహాత్మా జ్యోతిరావుపూలేకు ఘననివాళులు

**చిలకలూరిపేట, నవంబర్28, ప్రభాతవార్త:** పట్టణంలో పలుపార్టీలు, పలు సంఘాల ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాలలో, పట్టణంలోని కెబి రోడ్‌లో ఉన్న మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బిసి సెల్ అధ్యక్షుడు తన్నీరు పుల్లారావు, కార్యదర్శి యం వెంకట శివరాం ఆధ్వర్యంలో పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నందమూరి తారకరామారావు విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సాయి ప్రశాంతి వృద్ధాశ్రమంలో జంగా వినాయకరావు, షేక్ అజారుద్దీన్, షేక్ జానీభాష, షేక్ జాకీర్, షేక్ అబ్దుల్ భాష, షేక్ కరిముల్లా, గంగాధర్, గోపిదేశి ప్రసాద్, యం శేఖర్, పూర్ణసింగ్, మాధవ్‌సింగ్, ఉదయ శంకర్‌సింగ్ తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, జరీనాసుల్తానా, మద్దిబోయిన శివ, తుపాకుల అప్పారావు, కంచర్ల శ్రీనివాసరావు, కొండా వీరయ్య, పఠాన్ సమద్‌ఖాన్, జంజనం వెంకటేశ్వరరావు, గాలం కోటేశ్వరరావు, మారుబోయిన శ్రీనివాసరావు, నిమ్మకాయల ప్రసాద్, గుమ్మా ప్రసాద్‌లు పాల్గొని ప్రసంగించారు.

వైయస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావుపూలే చిత్రపటానికి పార్టీ నాయకులు విడదల గోపి, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్, ముస్లిం మైనారిటి అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, వైసిపి కౌన్సిలర్లు, వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొని పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కెబి రోడ్‌లో ఉన్న మహాత్మాజ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విడదల గోపి, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాధం, మాజీ ఛైర్మన్ బొల్లెద్దు చిన్నా, ముస్లిం మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, వైసిపి కౌన్సిలర్లు, వివిధ సొసైటిల అధ్యక్షులు, వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొని నివాళులుఅర్పించారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో కెబి రోడ్‌లో ఉన్న మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రబాయి పూలే విగ్రహాలకు ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజరమేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పఠాన్ ఖాదర్‌భాష, మునీర్‌హసన్, అచ్చుకోల బ్రహ్మస్వాములు, వెంకటస్వామి, లీలాకిషోర్, స్టీల్ అంజి, జానీభాష, మోహన్, అయ్యప్పస్వామి నాయుడు, అప్రోజ్, పెద్దింటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాజ్యోతిరావుపూలే చైతన్యసేవా సంఘం ఆధ్వర్యంలో కెబిరోడ్‌లో ఉన్న జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు సంఘ అధ్యక్షుడు ఉప్పాలభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి మారుబోయిన శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి తుపాకుల అప్పారావు, గౌరవ అధ్యక్షుడు గోరంట్లనారాయణరావు, సంఘ నాయకులు వంకదారి పుల్లయ్య, గుంజి పద్మ, ఉప్పాల మహేశ్వరరావు, కోటేశ్వరరావు, దాసరి వెంకటేశ్వరరావులు పాల్గొని పూలమాలలు వేసినివాళులు అర్పించారు.

తహసిలా ్దర్ కార్యాలయంలో తహసిల్దార్ జి సుజాత మహాత్మా జ్యోతిరావుపూలే చిత్రపటాని కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోడిప్యూటి తహసిల్దార్ రవికుమార్, ఆర్ఐ జిలాని, విఆర్ఒలు, కార్యాలయ సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు. బిసి సంక్షేమ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నియోజకవర్గ అధ్యక్షుడు కాకుమాను రమేష్, సంఘ నాయులు బెల్లంకొండ రూపేష్ కుమార్ గౌడ్, షేక్ సింగరయ్య, గొట్టం నాగేశ్వరరావు, బి శివకోటేశ్వరరావు, గుంజి పద్మావతి, దాసరి శ్రీనివాసరావు, దన్నవరపు కోటేశ్వరరావు, జంజనం వెంకట్రావు, కె వీరాంజనేయులు, ఓంకార్ తదితర నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి యం రాధాకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఉప్పుటూరి అనీల్‌కుమార్, పార్టీ నాయకులు శంకరరావు, రత్తయ్య, హనుమయ్య, సుందరబాబు, వెంకటేశ్వరుల , అహ్మద్, కొండలు, షేక్ నసిరుద్దీన్, యం ప్రసన్నకుమార్, వెంకటరత్నం, ఆదినారాయణ, మురళి, రాజా, పెదలంక వెంకటేశ్వర్లు, కోటయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. బిజెపి కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఓబిసి మోర్చాజిల్లా ప్రదాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యలయంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. జాతీయ బిసి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో కెబి రోడ్‌లో ఉన్న మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు సంఘం అధ్యక్షుడు మాదాసు పృధ్వీరాజ్ సాయి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రాచపూడి వెంకట్, పెద్దవరపు నరసింహరావు, సాయితేజ, సతీష్, వీరనారాయణ, అనిల్, సుభానీలు పాల్గొని నివాళులు అర్పించారు.















# వైకాపా నాయకుల వ్యాఖ్యలను ఖండించిన టిడిపి

**రొంపిచర్ల, నవంబర్ 28 ప్రభాతవార్త :** వైకాపా నాయకులు వ్యవహరిస్తున్న తీరు అధ్వాన్నంగా ఉందని వారి మాటలు ముస్లిం మహిళలను అవమానించే విధంగా ఉన్నాయన్నారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ ఆవరణలో డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడారు. మాజీ సిఎం చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్‌పై అణుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే సోదరునిపై ఎస్పీకి ఫిర్యాదు



చేశామని డాక్టర్ అరవింద్‌బాబు తెలిపారు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని వైకాపా నాయకులు మాట్లాడాలని హెచ్చరించారు. అధికారం ఎల్లప్పుడు ఒకరికి శాశ్వితం కాదని గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో పోలీసుల పద్ధతి మారకుంటే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని డాక్టర్ అరవింద్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఉదయశ్రీ, శ్రీనివాసరావు, మారుతీ, వెంకట్రావు, రఫీ పాల్గొన్నారు.

# పూలే జీవితం యువతకు ఆదర్శం

### : ఎమ్మెల్యే గోపిరెడ్డి

**రొంపిచర్ల, నవంబర్ 28 ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిరావుపూలే జీవితం యువతకు ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం పూలే వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ బిసిల కోసం వైఎస్సార్ సీపీ ఎంతో పాటు పడుతుందన్నారు. విద్య కోసం



ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. రాష్ట్రంలో 122 మంది బిసిలను వివిధ కార్పోరేషన్‌లలో డైరెక్టర్లుగా నియమించారని తెలిపారు. బిసిలకు పూర్తిగా వైకాపా అండగా నిలుస్తుందన్నారు. సావిత్రిబాయి విగ్రహాన్ని పట్టణంలో ఏర్పాటు చేస్తామన ఎమ్మెల్యే గోపిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు మిట్టపల్లి రమేష్, ఇ.ఎం.స్వామి, బోయిన సుబ్బారావు, అచ్చి శివకోటి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి డిగ్రీ కళాశాల నూతన భవనం ప్రారంభం

**నకరికల్లు, నవంబర్ 28 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాల నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చిలకలూరిపేటరోడ్డులోని బైపాస్ జంక్షన్ వద్ద సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సంగం డైరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర పాల్గొని నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రి, గురువుల నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. క్రమశిక్షణతో సమాజానికి ఉపయోగపడాలన్నారు.



ప్రభుత్వం కల్పించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాలలో నేటి విద్యా విధానానికి అనుగుణంగా అధునాతన ల్యాబ్‌లు, సౌకర్యాలు ఏర్పాటు చేయడం సంతోషకరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కె.నాసరయ్య, ఎం.శేషగిరిరావు, పాతూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

# సినీనటి గీతాసింగ్‌కు అవార్డు ప్రధానం

**నకరికల్లు, నవంబర్ 28 ప్రభాతవార్త :** సినీనటి గీతాసింగ్‌కు విశ్వజనని ఫౌండేషన్ ఛైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం అవార్డును ప్రధానం చేశారు. జాతీయ సేవా పురస్కారాల అవార్డుల ప్రధానోత్సవాలను పురస్కరించుకొని ఈ కార్యక్రమం జరిగింది. తిరుమల తిరుమల దేవస్థాన కళ్యాణ మండపంలో జరిగిన



కార్యక్రమంలో జి.శ్రీనివాసరావు, విశ్రాంత న్యాయమూర్తి మధుసూదనాచారి, సునీతారెడ్డి, రాజంబాబు, లక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అవార్డు గ్రహీత గీతాసింగ్ మాట్లాడుతూ విశ్వజనని ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఎఎంజి డైరెక్టర్ డాక్టర్ మహంతి అభినందన

**చిలకలూరిపేట, నవంబర్28, ప్రభాతవార్త:** ఉమ్మడి గుంటూరు జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన పోటీలలో ఎయంజి పాఠశాలకు చెందిన విద్యార్ధులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. అండర్17 చెస్ విభాగంలో వి మౌనిక, సాఫ్ట్‌బాల్ బాలుర విభాగంలో కరుణ్‌తేజ,



కళ్యాణ్‌నాయక్, వెంకటేశ్వర్లు ఎంపిక అయ్యారు. బాలికల విభాగంలో దుర్గాభవాని, తన్మయి, స్రవంతి, ప్రణతి ఎంపిక అయ్యారు. అండర్ 17 బేస్‌బాల్ బాలుర విభాగంలో వెంకటనారాయణ, ముని నాయక్ ఎంపికఅయ్యారు. బాలికల విభాగంలో నాగపావని, కిట్టు, మహిలు ఎంపిక అయ్యారు. అండర్ 14 బేస్‌బాల్ బాలుర విభాగంలో మురళీకృష్ణ నాయక్, బాలికల విభాగంలో సంజన, రవళిక, భవాని, మహలక్ష్మీలు ఎంపిక అయ్యారు. వీరందరిని సోమవారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎయంజి డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతి అభినందించారు. వీరితోపాటు ఎయంజి సిఎఒ మాశిలామణి, స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, ఉమ్మడిగుంటూరు జిల్లా కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, ఎయంజి హైస్కూల్ హెచ్‌యం మేరి, ప్రాథమిక పాఠశాల హెచ్ యం కృపాదానం, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, రాజేష్‌పాఠశాలల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు అభినందించారు.

# డాక్టర్ కృష్ణమోహన్‌కు పురస్కారం

**చిలకలూరిపేట, నవంబర్28, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన దంతవైద్య నిపుణలు పేర్ని కృష్ణమోహన్‌కు రాష్ట్ర స్థాయి ఓరల్ హెల్త్ యాక్టివిటీస్ పురస్కారం లభించింది. విశాఖ పట్టణంలో ఆదివారం జరిగిన రాష్ట్ర డెంట్ అసోసియేషన్ సదస్సులో ఈ పురస్కారాన్ని రాష్ట్ర శాఖ అధ్యక్ష,



కార్యదర్శులు డాక్టర్ గోరంట్ల సతీష్, డాక్టర్ కె అజయ్ బెనర్జి ప్రధానం చేశారు. గత 22 సంవత్సరాలుగా బాలదంత సురక్ష కార్యక్రమంలో బాగంగా డాక్టర్ కృష్ణమోహన్ రెండువేలకు పైగా ఉచిత శిబిరాల ను నిర్వహించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని రాష్ట్ర నాయకులు ప్రసంశించారు. పుగాకు ఉత్పత్తులు వలన వచ్చే ప్రమాదాలను, తద్వార క్యాన్సర్ వ్యాధి తీవ్రతపై డాక్టర్ కృష్ణమోహన్ వైద్య శిబిరాల ద్వారా ప్రచారం చేయాలని రాష్ట్ర నాయకులు కోరారు. డాక్టర్ కృష్ణమోహన్‌ను మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ధనలక్ష్మి గ్రూప్ సంస్థల డైరెక్టర్ పేర్ని వీరనారాయణ, రాష్ట్ర డెంట్ అసోసియేషన్ నాయకులు బిట్రా శ్రీధర్, లింగమనేని కృష్ణ ప్రసాద్, డాక్టర్ సాయిశంకర్, డాక్టర్ కడియాల కృష్ణకిషోర్, డాక్టర్ బొల్లా నగేష్, డాక్టర్ కె శివన్నారాయణ, డాక్టర్ సిహెచ్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు అభినందిచారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య



**పొన్నూరు, నవంబర్ 28,ప్రభాతవార్త:** రానున్న కాలంలో వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు, నామినేటెడ్ పదవులు పొందిన ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సూచించారు. ఇటీవల రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడుగా నియమతులైన షేక్ సైపుల్లా మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యను కలిశారు. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో మరింత మెజార్టీ వచ్చే విధంగా పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైపుల్లాతో పాటు అంజుమన్ కమిటి సభ్యుడు, కెప్టెన్ షేక్ మస్తాన్, అజ్మతుల్లా, ఆకుల రామమోహన్ తదితరులున్నారు.

# మాణిక్య వరప్రసాద్‌కు అభినందనలు



**పొన్నూరు, నవంబర్ 28,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన ఎమ్మెల్సీ, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్‌ను ఎమ్మెల్యే అనసమ్మతి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. జిల్లాలో వైకాపా అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేద్దామని డొక్కా నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు డొక్కా నేతృత్వంలో ఈసారి అన్ని ఎమ్మెల్యే స్థానాల్లో అత్యధిక మెజార్టీలు వస్తాయని, కలిసికట్టుగా పనిచేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. డొక్కాను కలిసినవారిలో మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, వ్యవసాయ సలహా మండలి మాజీ డైరెక్టర్ వడ్రాణం ప్రసాదరావు, వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దక్కుమళ్ళ రవి, మైనార్టీ నాయకుడు షేక్ నాజర్ తదితరులున్నారు.

# రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

--ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర,నవంబరు 28 ప్రభాతవార్త:**

రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపర రైతుభరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.జిల్లా జీడీసీఎంఎస్ మేనేజర్ హరగోపాలం అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ రైతులకు పూర్తిగా మద్దతు ధర ఇవ్వటమే ధాన్యం కొనుగోలు కేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.పంట పండించిన ప్రతి



రైతు మద్దతు ధర కన్నా తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదన్నారు.దళారుల నుంచి మోసాలకు తావులేకుండా చేయటం కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.జిల్లాలోనే మొట్టమొదటిగా తెనాలి నియోజకవర్గంలో రైతుభరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు.ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు.అమ్మిన ధాన్యం తాలూక నగదును 21 రోజుల్లో రైతుల ఖాతాల్లో జమచేయనున్నట్లు చెప్పారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,తహశీల్దార్ నాంచారయ్య,ఏడిఏ వెంకట్రావు,ఎంపిడిఓ శ్రీనివాసులు,ఏపిఎం ప్రియదర్శిని,సివిల్ సప్లయర్స్ డిఎం.లక్ష్మీ,మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,వల్లభాపురం ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి,ఆర్యవైశ్యసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అన్నవరపు రమేష్,నాయకులు భీమవరపు శివకోటిరెడ్డి,ఎ.బ్రహ్మారెడ్డి,మంద్రు రాజు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# తాడికొండ నియోజకవర్గ కాపునాడు అధ్యక్షునిగా దాసరి రంగారావు



**తుళ్లూరు, నవంబర్28, ప్రభాతవార్తః** తాడికొండ నియోజకవర్గ కాపునాడు అధ్యక్షుడిగా దాసరి రంగారావును నియవమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు మిరియాల గోపి తెలిపారు. సోమవారం గుంటూరులో దాసరి రంగారావుకు నియాకమ పత్రం అందజేసి కాపునాడు నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి రంగారావు మాట్లాడుతూ రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు కాపు సోదరుల విద్య, ఉద్యోగ, వ్యాపార తదిరత రంగాలలో ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తాడికొండ నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాపునాడు పార్టీలకతీతంగా కాపు సోదరులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోని గుంటూరు పార్లమెంటరీ అధ్యక్షుడు బొందలపాటి వెంకటరావు, జిల్లా అధ్యక్షుడు మిరియాల గోపి, గుంటూరు అర్బన్ అధ్యక్షుడు ఇమడాబత్తిని రవీంద్రనాథ్, మిరియాల ప్రసాదరావు, రాగం సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

# 'నాటికలతో మానసిక వికాసం'

**గుంటూరు కల్చరల్, నవంబర్ 28, ప్రభాతవార్త :** అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ రాసిన బాలల నాటికలన్నీ "రెండు చేతులు" పిల్లల నాటికలు పేరుతో పుస్తకరూపంలో రావడం చాలా సంతోషమని ప్రముఖ సినీ రచయిత,అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సాయిమాధవ్ బుర్రా అన్నారు.పుస్తక మహోత్సవంలో భాగంగా అరసం ఆధ్వర్యంలో ఏఎల్ బిఈడి కళాశాల ప్రాంగణంలోని అభ్యుదయ సాహితీవేత్త ముత్యాల ప్రసాద్ సాహితీవేదికపై సోమవారం సాయంత్రం వల్లూరు శివప్రసాద్ రచన "రెండు చేతులు" పిల్లల సంపుటిని ప్రముఖ సినీ రచయిత డాక్టర్ సాయిమాధవ్ ఆవిష్కరించారు.ఆవిష్కరణ సభలో గుంటూరు విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ మురకొండ మల్లికార్జునరావు,అరసం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ప్రాంగణం ఎంపికల్లో 12మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలు



**గుంటూరు విద్య, నవంబర్ 28, ప్రభాతవార్త :** ఆధునిక యాంత్రిక జీవితంలో భవిష్యత్ కాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు నూతన ఆలోచనలతో విజయాలుసాధించే దిశగా పరిశోధనలుచేయాలని ఆర్‌విఆర్ అండ్ అండ్ జేసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు.ఎఫ్టానిక్స్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 12మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయి.రూ.5.3లక్షల ప్యాకేజీతో 10మంది విద్యార్థులకు,రూ.6.8లక్షల ప్యాకేజీతో ఒక విద్యార్థికి,రూ.3.9లక్షల ప్యాకేజీతో ఒక విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు లభించాయి.సోమవారం ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం,అధ్యాపక,అధ్యాపకేతర బృందం,విద్యార్థులు అభినందించారు.

# 30న తనికెళ్ళ భరణికి సత్కారం

**తెనాలి, నవంబర్ 28, ప్రభాతవార్త :** ఈనెల 30వ తేదిన సినీ నటుడు తనికెళ్ళ భరణికి తెనాలి రామలింగ కళాపేట ఆధ్వర్యంలో ఎన్‌విఆర్ కన్వెన్షన్ హాలులో సాయంత్రం 6.30గంటలకు ఆత్మీయ సత్కార మహోత్సవం జరుగుతుందని వైకుంఠపురం ట్రస్టు బోర్డు మాజీ ఛైర్మన్ రామలింగం కళాపీఠం వ్యవస్థాపకుడు వేమూరి విజయభాస్కర్ అన్నారు. సోమవారం అధితి రెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్య అతిధిగా ఐఏఎస్ అధికారి కె.వి.రమణ (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు), సభాధ్యక్షులుగా మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, విశిష్ట అతిధిగా డైలాగ్ కింగ్ సాయికుమార్, సభా ప్రారంభకులుగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొంటారని అన్నారు. ఆత్మీయ అతిధులుగా అప్పజ్యోశ్యుల సత్యనారాయణ, బుర్రా సాయిమాధవ్, బ్నీం, జనార్ధన్, మహర్షి, ఎన్.శివనాగేశ్వరరావు పాల్గొంటారని, సభా పరిచయం జనాబ్ మహమ్మద్ సాబీర్‌షా వ్యవహరిస్తారని అన్నారు. సమావేశంలో డాక్టర్ సత్యనారాయణమూర్తి, ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, ఎం.శాస్త్రి పాల్గొన్నారు.



# 'సెయింట్ పాల్స్ ఒకేషనల్'లో ఫ్రెషర్స్‌డే



**తెనాలి, నవంబర్ 28, ప్రభాత వార్త :** స్థానిక సెయింట్స్ ఫాల్స్ ఒకేషన్ జూనియర్ కళాశాలలో సోమవారం ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. గాంధీ శాంతి సేవా ఆశ్రమ నిర్వాహకులు 'గాంధీ హృదయదారి' వజ్రాల రామలింగాచారి ఉత్తమ పలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుగడ కోసం విద్య అత్యంత ప్రాముఖ్యమైనదని, కళాశాల యాజమాన్యం విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది ఉన్న చదువులకు శ్రీకారం చుట్టడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ షీలా, కీర్తి, అబ్రహం, న్యాయవాది జంపని పాల్, ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదం నిందితునికి రిమాండ్

**తెనాలి, నవంబర్ 28, ప్రభాత వార్త :**

స్థానిక విఎస్ఆర్ కాలేజీ వద్ద గతంలో రోడ్డు ప్రమాదం కేసుకు సంబంధించి తమిళనాడుకు చెందిన నిందితుడు సుబ్రమణి కార్తికేయను, నాన్ బెయిల్‌బుల్ అరెస్టు వారెంట్‌పై అదుపులోకి తీసుకున్నట్లు తెనాలి రూరల్ ఎస్సై చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు తెలిపారు. అతనిని కోర్టులో హాజరు పరచగా న్యాయాధికారి రిమాండ్ విధించారని తెలిపారు. కార్తికేయన్‌ను అదుపులోకి తీసుకునేందుకు గాలింపు చర్యల్లో హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్ రమేష్ చాకచక్యం చూపారన్నారు.

# పురుగుల మందు తాగి యువకుని ఆత్మహత్య

**తెనాలి, నవంబర్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కఠెవరం గ్రామానికి చెందిన తాడిబోయిన కాటమరాజు మూడేళ్ళ క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడని, అతని జ్ఞాపకాలను మరువలేక బావమర్ధి నల్లగొర్ల గోపికృష్ణ (30)ఈనెల 27న పురుగుమందు తాగాడని, చికిత్స నిమిత్తం విజయవాడలోని హాస్పటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు తాలుకా ఎస్సై చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఎన్టీఆర్ జయంతి ఉత్సవాల్లో ప్రసాదరావుకు సత్కారం



**తెనాలి, నవంబర్ 28, ప్రభాతవార్త :** శక పురుషుడు ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాల్లో భాగంగా సోమవారం కళాకారుడు ఎస్‌విఎస్‌ఆర్‌వి ప్రసాదరావును సినీ రచయిత బుర్రా సాయిమాధవ్, బుల్లా రమేష్, చుక్కపల్లి వెంకటేశ్వరరావు, కె.మురళి, గాలి భరత్, శాలువా పూలమాల జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత ఎ.కోదండరామిరెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వరరావు, పెమ్మసాని పోతురాజు, ఈదర వెంకట పూర్ణచంద్, సింగారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వేమూరు తెదేపా నేత విజయబాబుకు మాతృవియోగం



**వేమూరు, నవంబర్ 28, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ జొన్నలగడ్డ విజయబాబుకు మాతృవియోగం జరిగింది. ఆయన తల్లి రిటైర్డ్ ఉపాధ్యాయురాలు జొన్నలగడ్డ సుబ్రహ్మణేశ్వరి (85)అనారోగ్యంతో సోమవారం తెల్లవారు ఝామున మృతి చెందింది. ఆమె ఉపాధ్యాయురాలిగా పని చేసి ఎంతో మంది విద్యార్థులకు విద్యను అందించారు. ఆమె వద్ద చదువుకున్న వారు నేడు అనేక ప్రాంతాల్లో ఉన్నత ఉద్యోగులుగా స్థిరపడ్డారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా కూడా సుబ్రహ్మణేశ్వరి అనేక అవార్డులు పొందారు. జొన్నలగడ్డ సుబ్రహ్మణేశ్వరి మృతదేహాన్ని మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనందబాబు, మాజీ ఎమ్మెల్యేలు ముమ్మనేని వెంకట సుబ్బయ్య, దేవినేని మల్లిఖార్జునరావు, వేమూరు నియోజకవర్గంలోని పలువురు టిడిపి నేతలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# పేద ప్రజలకు సామాజికంగా..ఆర్ధికంగా న్యాయం జరగటం లేదు

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**కొల్లిపర,నవంబరు 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని వర్గాల పేద ప్రజలకు సామాజికంగా..ఆర్ధికంగా న్యాయం జరగటం లేదని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలోని కొత్తూరులంకలో పార్టీ శ్రేణులతో కలసి ఆయన పర్యటించారు.ప్రతి ఇంటిలో పేద



ప్రజల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ ఇంటిపన్ను..ఇంటిలో ఊడ్చిన చెత్తపన్ను..మంచినీటికి పన్ను,విద్యుత్ చార్జీలు పెంపు ఇలా రకరకాలు పన్నులు పెంచి పేదవాడిని మరింత పేదవాడిగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు.కార్యక్రమంలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,నాయకులు గుడిబండి గోవర్ధనరెడ్డి,ఆలపాటి వెంకటేశ్వరరావు,కొల్లి శివరామిరెడ్డి,దొంతగాని శ్రీనివాసరావు,కోవల్లె శ్రీను,దావులూరు చినబాబు,తోడేటి దాసు,జి.విజయసారధి,మేరకంపల్లి రవి,పందిపాటి నల్లయ్య,కౌసల్యరావు,కనపాల దాసు,ఎ.అప్పయ్య,దొప్పలపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌తో సినీ, రాజకీయ ప్రయాణం మరువలేనిది

**తెనాలి, నవంబర్ 28, ప్రభాతవార్త :** దేవుడు తర్వాత దేవుడుగా ప్రశంసలు అందుకున్న వ్యక్తి, విశ్వ విఖ్యాత నందమూరి తారక రామారావు అని సినీనటి జయప్రద అన్నారు. ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక పెమ్మసాని థియేటర్‌లో సోమవారం ప్రదర్శించిన ఎన్టీఆర్‌తో తాను నటించిన అడవి రాముడు చిత్రాన్ని ప్రేక్షకులతో కలసి తిలకించి అనంతరం కొద్దిసేపు విలేఖర్లతో మాట్లాడారు. ఆరేసుకోబోయి పారేసుకున్నాను అనే పాట తెరపై చూసి పరవశించిపోయి పాట ఆసాంతం నవ్వుకుంటూనే ఉన్నారు. జయప్రద మాట్లాడుతూ ఎన్టీఆర్‌తో నేను చేసిన సినీ, రాజకీయ ప్రయాణాలు మరువలేని మధురానుభూతులనిఅన్నారు. షూటింగుల నిమిత్తం తెనాలి ప్రాంతానికి పలుమార్లు వచ్చానని, ఎన్టీఆర్ పురస్కారాన్ని అందుకోవడానికి వచ్చిన ఈ సందర్భం ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఏడాది పాటు ఒక యజ్ఞంలా జరపడం, అనేక మంది సినీ రంగస్థల కళాకారులను పిలిపించి పురస్కారాలు అందించడం సాధారణ విషయం కాదన్నారు. ఎన్టీఆర్ కారణజన్ముడు, ఆయన రైతుల, పేద ప్రజల పక్షపాతి అని జయప్రద కొనియాడారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన తెనాలి ప్రాంతానికి చెందిన సూపర్‌స్టార్ కృష్ణను గుర్తు చేసుకుంటూ ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేదని అన్నారు. విలేఖర్ల సమావేశంలో పాల్గొన్న సినీ దర్శకుడు కోదండరామిరెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో నేను పాల్గొన్న గొప్ప కార్యక్రమాలలో ఇది ప్రముఖమైనదని అన్నారు. సినీ మాటల రచయిత డాక్టర్ సాయిమాధవ్ బుర్రా మాట్లాడుతూ ఎన్టీఆర్ జయప్రద జంట కనుకల పంట అని ప్రశంసలు అందుకోవడమే కాక వారు నటించిన 12 చిత్రాలలో దాదాపు చాలా వరకు సూపర్‌హిట్ అయ్యాయన్నారు. ఎన్టీఆర్‌తో సాంఘీక, పౌరాణిక, జానపద, చారిత్రిక చిత్రాలలో నటించిన ఘనత జయప్రదకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి రామకృష్ణ, పెమ్మసాని థియేటర్ నిర్వాహకుడు పెమ్మసాని పోతురాజు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, షేక్ జానీబాషా, చెరుకుమల్లి సింగారావు తదితరులు పాల్గొన్నారు.



# పూలేకు ఘన నివాళులు



**తెనాలి, నవంబర్ 28, ప్రభాతవార్త :** మమాత్మాజ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అధ్యక్షుడు అక్కిదాసు కిరణ్‌కుమార్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు పూలే చేసిన త్యాగనిరతి ప్రతి ఒక్కరూ తెలుసుకుని, ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. బడుగు, బలహీన వర్గాలు నేడు ఉన్నత విద్యావంతులుగా, రాజకీయ పదవులు, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులుగా వెలుగొందుతున్నారన్నారు. అంటే పూలే పెట్టిన బిక్షే అని అన్నారు. ఆయన బాటలో పయనించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యావత్ భారతజాతి ఉన్నత చదువులు చదువుకునే వీలు కల్పిస్తూ భారత రాజ్యాంగంలో పొందుపరచి, సమానత్వంతో దేశ సౌభాగ్యాన్ని కోరుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జూపల్లి వంశీ, కుర్రా జస్వంత్ కృష్ణ, కౌన్సిలర్లు దుబాయ్‌బాబు, మొఘల్ అహ్మద్, యాతాటి అనిల్, నల్లగండ్ల రామారావు, ఉన్నవ సాల్మన్, పిల్లి అజియత్, కనపర్తి అనిల్, సయ్యద్ రఫిక్, శ్యామ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూలేకి ఘననివాళి



**తెనాలి, నవంబర్ 28, ప్రభాతవార్త :** జ్యోతిబాపూలే 132వ వర్ధంతి సందర్భంగా సోమవారం న్యాయవాదుల కార్యాలయంలో డాక్టర్ అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పూలే చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ ప్రముఖులు న్యాయవాది దాసరి శ్రీధర్ మాట్లాడుతూ షుమారు 200సంవత్సరాల క్రితమే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహానీయుడు జ్యోతిబా పూలే అన్నారు. అనంతరం ఇటీవల మరణించిన పసుపులేటి సుధాకర్, కాట్రగడ్డ సాంబశివరావు, దివ్వెల వెంకట బాబ్జీ, ఫరూక్, రామజోజిల గౌరవ సూచికంగా రెండు నిమిషములు మౌనం పాటించారు. కంచర్ల చంద్రశేఖర్, కంచర్ల కోటేశ్వరరావు, అమర్తలూరి అశోక్, తలతోటి సుధాకర్, గుమ్మడి రవిరబాబు, గుంటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పూలేకు పలువురు ఘననివాళి



**తెనాలి, నవంబర్ 28, ప్రభాత వార్త :** బడుగు, బలహీన వర్గాల విప్లవ దార్శనికుడు మహాత్మజ్యోతిరావు పూలే అని బీసీ సంక్షేమ సంఘం తెనాలి నియోజకవర్గ అధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం సంఘ కార్యాలయంలో జ్యోతిరావు పూలే 132వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు మేడిబోయిన గంగాయాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జ్యోతిబాపూలే అడుగుజాడల్లో నడవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.

# 'స్పందన'లో పోలీసు కేసుల సమస్యలే అధికం



**తెనాలి, నవంబర్ 28, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయానికి సోమవారం 11 అర్జీలు వచ్చాయని సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. వీటిలో డివిజన్‌లోని వివిధ పోలీసు ఠాణాలకు సంబంధించి వచ్చిన కేసులు అధికంగా ఉన్నాయని, ఆక్రమణలు, పౌర సరఫరా, అనధికార క్రరీస్‌పాయింట్ తొలగింపు, స్కూలు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, చికిత్స, సంబంధించి ఫిర్యాదులందాయని వాటిని నిర్ధేశిత సమయంలో పరిష్కరించి నివేదికలు పంప వలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించామని తెలిపారు.

# సంగంజాగర్లమూడిలో నూతన సచివాలయం ప్రారంభం



**తెనాలి, నవంబర్ 28, ప్రభాత వార్త :** మండల పరిధిలోని సంగంజాగర్లమూడిలో నూతనంగా నిర్మాణం చేసిన గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సోమవారం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాలు గ్రామస్తులందరికీ ఉపయోగపడే విధంగా సిబ్బంది పని చేయాలని, తద్వారా మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాకలు పుర ప్రజలు తిరిగే పని లేకుండా గ్రామంలోనే పనులను పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకలను నొక్కివేయడం అమానుషం

: ఈదర వెంకట పూర్ణచంద్

**తెనాలి, నవంబర్ 28, ప్రభాతవార్త :** అనంతపురంలో తమ నాయకులు చంద్రబాబునాయుడు, లోకేష్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తోపుదర్తి చందుపై నిరసన వ్యక్తం చేయడానికి వెళ్ళిన రాష్ట్ర వాణిజ్య విభాగపు అధ్యక్షులు డూండీ రాకేష్, ఎంఎస్‌రాజు, గొట్టుముక్కల రఘు, శ్రీరాం, చినబాబు, నరసింహ ప్రసాద్‌లను దారుణంగా అరెస్టు చేసి లాక్కు పోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి వాణిజ్య విభాగపు రాష్ట్ర అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ అన్నారు. ప్రశ్నించానికి వెళ్ళిన నాయకులపై తొందరపాటు చర్యలు ఏమిటని, ప్రశ్నించే గొంతుకలను నొక్కి వేయడం, ప్రజా స్వామ్యానికి గొడ్డలి పెట్టువంటిదని ఆందోళన వ్యక్తం చేశారు. వారిని వెంటనే విడుదల చేయాలని కోరారు.

## ఇమేజ్ దెబ్బతీసేందుకు బిజెపి వేలకోట్లు ఖర్చు

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**ఇండోర్:** తనపై జరిగే వ్యక్తిగత దాడులు తాను సరైన మార్గంలోనే వయని స్తున్నానని విషయాన్ని చెపుతున్నాయని అంటున్నారు కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ. భారత్ జోడో పేరిట యాత్ర కొనసాగిస్తున్న ఆయన ఇండోర్‌లో మాట్లాడారు. నా ఇమేజ్‌ను దెబ్బ తీసేందుకు బిజెపి వేల కోట్ల ఖర్చు చేస్తోంది. వాళ్లు నా గురించి ఒక నిర్దిష్ట చిత్రాన్ని సృష్టించారు. కానీ, ప్రజలు ఇది హానికరం అని అనుకుంటారు. ఏది ఏమైనా నిజం నా వెంటే ఉంది. కాబట్టి ఇది నాకు ప్రయోజనకరంగా ఉంటుంది. నాపై వ్యక్తిగత దాడులు నేను సరైన దిశలో వెళుతున్నానని చెబుతున్నాయి అని ఆయన పేర్కొన్నారు. అమేథీలో మళ్లీ పోటీ అంశంపై అడిగిన ప్రశ్నకు ప్రస్తుతం తన ఫోకస్ అంతా భారత్ జోడో యాత్ర మీదే ఉందని, యేదైనా ఏదైనప్పటికీ తర్వాత అమేథీ పోటీ అంశం గురించి ఆలోచిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీకి చేదు అనుభవం ఎదురైంది. సోమవారం ఇందోర్‌లో పాద యాత్ర చేపట్టిన సమయంలో మోదీ, మోదీ అంటూ నినాదాలు వినిపించాయి. దారి పక్కన నిలుచున్న కొందరు జైశ్రీరామ్‌తో పాటు మోదీ, మోదీ నినాదాలు చేసిన వీడియోలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి.

## ఢిల్లీలో స్కూల్‌లో బాంబు కలకలం

### అటువంటిదేమీ లేదని తేల్చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ, నవంబరు 28:** దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపు కలకలం సృష్టించింది. దక్షిణ ఢిల్లీలోని డిఫెన్స్ కాలనీ ప్రాంతంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపు వచ్చింది. ఈ మెయిల్ ద్వారా బెదిరింపులు రావడంతో భయాందోళనకు గురైన యాజమాన్యం పాఠశాలను ఖాళీ చేయించింది. ఆ తర్వాత పోలీసులకు సమాచారం అందించగా పాఠశాలలో సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. ఆ తర్వాత ఎలాంటి బాంబు దొరక్కపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆకతాయిలు పనిగా పోలీసులు భావిస్తున్నారు. బికెటి మార్గ్‌లోని సాదిక్ నగర్‌లో ఉన్న పాఠశాల అధికారిక ఈ మెయిల్‌కి పాఠశాల ఆవరణలో బాంబు పెట్టినట్లు మెయిల్ వచ్చిందని పోలీసులు తెలిపారు. దీంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే విద్యార్థులను ఖాళీ చేయించారు. స్కూల్ మొత్తం వెతికినా బాంబు దొరలేదని తెలిపారు. సైబర్ బృందం ఈ మెయిల్ చెక్ చేసిందని, బాంబ్ డిస్పోజబుల్ స్క్వాడ్‌తో పాటు డిఫెన్స్ కాలనీ పోలీస్‌స్టేషన్ నుంచి బలగాలు సంఘటనా స్థలానికి చేరుకుని బాంబు కోసం గాలించారు. ఎలాంటి బాంబు దొరక్కపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆకతాయిలు పనే ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై దర్యాప్తు జరుపుతున్నట్లు వివరించారు.

## పంజాబ్ మాదిరిగానే గుజరాత్‌లోనూ గెలుస్తాం

### ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ధీమా



**న్యూఢిల్లీ, నవంబరు28:** పంజాబ్ ఫలితాలే గుజరాత్‌లోనూ పునరావృతం అవుతాయని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ధీమా వ్యక్తంచేశారు. సూరత్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుజరాత్‌లో ఈ దఫా ఆప్ ప్రభుత్వం ఏర్పాటు అవడం ఖాయమని అన్నారు. ఈ మేరకు గుజరాత్‌లో ఆప్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందంటూ ఓ కాగితంపై రాసి మరీ మీడియాకు చూపించారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ విజయం సాధిస్తుంది. ఢిల్లీ, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ గెలుస్తుందని నేను చెప్పా. అదే నిజమైంది. గుజరాత్‌లోనూ అదే జరుగుతుంది. ఈ ఎన్నికల్లో పార్టీ గెలవాలంటే ప్రభుత్వ ఉద్యోగుల మద్దతు కూడా చాలాముఖ్యం. ఎన్నికల్లో మాపార్టీకి మద్దతివ్వాలని ప్రభుత్వ ఉద్యోగులకు చేతులుజోడించి అభ్యర్థిస్తున్నా. రాష్ట్రంలో ఆప్ అధికారం లోకి వస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తాం. వచ్చే యేడాది జనవరి 31నుంచే పాతపింఛను పథకాన్ని తిరిగి అమల్లోకి తీసుకొస్తాం అని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు.

## కొవిడ్‌తో రైళ్లలో తగ్గినవృద్ధుల ప్రయాణాలు

### వెల్లడించిన భారతీయ రైల్వే



**న్యూఢిల్లీ, నవంబరు28:** దేశంలో అతి పెద్ద ప్రజా రవాణా వ్యవస్థగా భారతీయ రైల్వే సేవలందిస్తోంది. కోట్ల మంది పౌరులు సుదూర ప్రయాణాల కోసం రైళ్లను ఆశ్రయిస్తుంటారు. అయితే ఇటీవల రైళ్లలో ప్రయాణించే వయోవృద్ధుల సంఖ్య తగ్గినట్లు వెల్లడయింది. 2019, 2020తో పోలిస్తే 2021,2022లో వయో వృద్ధుల ప్రయాణికుల సంఖ్య సుమారు 24 శాతం తగ్గినట్లు సమాచార హక్కు చట్టం కింద వెల్లడయింది. కొవిడ్ రెండో వేవ్ ఉధృతి కొనసాగడం వల్ల రైలు ప్రయాణాలకు దూరంగా ఉండటం ఇందుకు కారణమై ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతోపాటు వయోవృద్ధులకు ఇచ్చే రాయితీ ఎత్తివేయడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. 2018,19లో మొత్తం 7.1 కోట్ల మంది వయోవృద్ధులు రైళ్లలో ప్రయాణించగా 2019,20 నాటికి ఈ సంఖ్య 7.2 కోట్లకు పెరిగింది. అయితే కరోనా మహమ్మారి విజృంభణ తర్వాత 2020,21 లో కేవలం 1.9 కోట్ల మంది మాత్రమే ప్రయాణించారు. అదే 2021,22 వచ్చేసరికి ఈ సంఖ్య 5.5 కోట్లకు పెరిగింది. ఇక ఆదాయ పరంగా చూస్తే వయోవృద్ధుల విభాగంనుంచి 2018,19లో రూ.2920కోట్లు రాగా 2019,20 లో రూ.3010కోట్లకు చేరింది. 2020,21లో రూ.875 కోట్లు, 2021,2022 లో రూ.2598 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ యేడాదిలో సెప్టెంబర్ వరకు 3.8 కోట్ల మంది వృద్ధులు రైళ్లలో ప్రయాణించగా వారి నుంచి రూ.2335 కోట్ల ఆదాయాన్ని భారతీయ రైల్వే పొందింది. కరోనా మహమ్మారి సమయంలో విధించిన ఆంక్షలు రెండో వేవ్ చివరి వరకు కొనసాగడం రైల్వేపై ప్రభావాన్ని చూపింది. రైలు ప్రయాణాల్లో 58 ఏళ్లు నిండిన మహిళలకు 50శాతం, 60 యేళ్లు నిండిన పురుషులకు 40 శాతం రాయితీని భారతీయ రైల్వేఅందిస్తోంది. అయితే కరోనా కారణంగా మార్చి 2020 నుంచి వాటిని నిలిపివేసింది. ఇప్పటివరకు వాటిని తిరిగి పునరుద్ధరించలేదు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 291, మృతులు 2

### దేశంలో మొత్తం బాధితులు 4,46,71,853

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 291 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,71,853కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,36,116 మంది కోలుకోగా 5123మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,614కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,684కి చేరగా, 79,86,827 మంది వరకు కోలుకున్నారు. 1,48,406మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,035కి చేరింది. అందులో 67,52,798 మంది కోలుకున్నారు. 71,492మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,116కి చేరింది. అందులో 40,29,188మంది కోలుకున్నారు. 40,303మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,087కి చేరింది. అందులో 35,55,770మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# నగలు అమ్మేశాడని భర్త హత్య

## కొడుకు సాయంతో ముక్కలు చేసిన భార్య



**న్యూఢిల్లీ, నవంబరు 28:** వివాహం చేసుకున్న మహిళ ఆమె భర్తతో సంతోషంగా కాపురంచేసింది. దంపతులకు పెళ్లి వయసుకు వచ్చిన కొడుకు ఉన్నాడు. ఢిల్లీలో ప్రియుడు అతని ప్రియురాలిని హత్య చేసి ఆమెను 35 ముక్కలు చేసిన కేసు దేశాన్ని కుదిపేసిన విషయం విదితమే. అలాంటి సంచలన కేసును పోలీసులు అనేక కోణాల్లో విచారణ చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తు ఓ మనిషి శరీరంలోని భాగాలను స్వాధీనం చేసుకున్నారు. శరీరంలోని భాగాలు కుళ్లిపోవడంతో ఆ భాగాలను స్వాధీనం చేసుకున్నారు. శరీరంలోని భాగాలు కుళ్లిపోవడంతో ఆ భాగాలు శ్రద్ధావి అనే అనుమానంతో వాటిని పోలీసులు ల్యాబ్‌కు పంపించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న ముక్కలు శ్రావి కాదని, మరో వ్యక్తివి అని వెలుగు చూడడంతో కథ కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో మరో మహిళ, ఆమె కుమారుడు అరెస్టు కావడం కలకలం రేపింది. అక్రమ సంబంధం కారణంగా హత్య జరిగిందని వెలుగు చేసింది. అయితే పోలీసు విచారణలో శరీరంలోని ముక్కలు పాండవ్ నగర్‌లో నివాసం ఉంటున్న అంజన్ దాస్ అనే వ్యక్తివి అని వెలుగు చూసింది. అంజన్ దాస్ ఆరు నెలల నుంచి కనపడడం లేదని పోలీసులు గుర్తించారు. అంజన్ దాస్ ఆరు నెలల నుంచి మాయం అయినా అతని భార్య పూనమ్ పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. పోలీసులు రంగంలోకి దిగి అంజన్ దాస్ భార్య పూనమ్‌ను, ఆమె కొడుకు దీపక్ దాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో కలకలం రేపే విషయాలు వెలుగు చూశాయి. అంజన్ దాస్‌కు అక్రమ సంబంధం ఉందని, ఇదే విషయంలో మా మధ్య చాలా గొడవలు జరిగాయని పూనమ్ దాస్ పోలీసులకు చెప్పింది. గత నెల జూన్‌లో భోజనంలో నిద్రమాత్రలు కలిపిన పూనమ్ ఆమె భర్తకు పెట్టింది. తర్వాత నిద్రమత్తులో ఉన్న భర్త అంజన్ దాస్‌కు కొడుకు దీపక్ దాస్‌తో కలిసి చంపేసింది. హత్యచేసిన తర్వాత భర్త అంజన్ దాస్ శవాన్ని 22 ముక్కలు చేశారు. అంజన్ దాస్ శరీరంలోని ముక్కలు ఫ్రిజ్‌లో పెట్టారు. ఎవ్వరికి అనుమానం రాకుండా అంజన్ దాస్ శరీరంలోని ముక్కలు మాయం చేయాలని స్కెచ్ వేశారు. అర్థరాత్రి పూట దీపక్ దాస్ అతని తండ్రి అంజన్ దాస్ శరీరంలోని ముక్కలు కొన్ని కొన్ని తీసుకెళ్లి పాండవ్ నగర్ సమీపంలోని గ్రౌండ్‌లో విసిరేశాడు. పోలీసులు అంజన్ దాస్ నివసం ఉంటున్న పరిసర ప్రాంతాల్లోని సిసి టివి పుటేజీలు పరిశీలించారు. దీపక్ దాస్ అతని తండ్రి అంజన్ దాస్ శరీరంలోని ముక్కలు బయటకు తీసుకెళ్ళ గ్రౌండ్‌లో విసిరేస్తున్న సమయంలో అతని తల్లి పూనమ్ కూడా వెంట తిరిగి కొడుకును అనుసరించిందని వెలుగు చూసింది. అంజన్ దాస్ హత్య కేసులో అతడి భార్య పూనమ్, కొడుకు దీపక్‌ను పోలీసులు అరెస్టు చేయడం ఢిల్లీలో కలకలం రేపింది.

## ఉగ్రవాదంపై పోరులో కాంగ్రెస్ ఇద్దరు ప్రధానులను కోల్పోయాం

### ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే



**అహ్మదాబాద్, నవంబరు 28:** వందేళ్లకుపైగా చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో పార్టీకి చెందిన ఇద్దరు ప్రధానమంత్రులను దేశం కోసం త్యాగం చేసిందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సోమవారం అన్నారు. ఉగ్రవాదం పేరు చెప్పుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నదని ప్రధానమంత్రి నరేంద్రమోడీ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించిన ఒక రోజు తర్వాత కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే పైవిధంగా ప్రధానికి కౌంటర్ ఇచ్చారు. అలాగే బిజెపికి చెందిన ఏ నాయకుడైనా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన దాఖలాలున్నాయా అని ఖర్గే ప్రధాని మోడీని సూటిగా ప్రశ్నించారు. దేశంలో ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు తాము పోరాడుతున్నాం. దేశంలో శాంతిని కాపాడటం కోసం పార్టీ తమ నాయకులను త్యాగం చేసింది. దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి ఇందిరాగాంధీ తన జీవితాన్నే ఫణంగా పెట్టారు. గాంధీ కూడా దేశ ఐక్యత కోసమే అమరుడయ్యారు. కనీసం బిజెపిలో ఏ నాయకుడైనా దేశ స్వాంతంత్ర్యం కోసం పోరాటం చేశారా అని కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఖర్గే ప్రశ్నించారు. గుజరాత్‌లోని ఖేడాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆదివారం ప్రధానమంత్రి మాట్లాడుతూ ఉగ్రవాదం సాకుగా చూపుతూ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నదని అన్నారు. అయితే దేశంలో ఉగ్రవాదం ఇంకా ముగిసిపోలేదు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో ఎటువంటి మార్పు కనిపించలేదన్నారు. దీనికి బదులుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే మాట్లాడుతూ దేశాన్ని బలోపేతం చేయడానికి, ఐక్యంగా ఉంచడానికి ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరుప్రఖ్యాతులు గల ప్రసిద్ధులైన ఇద్దరు ప్రధానమంత్రులను తమ పార్టీ కోల్పోయింది. గుజరాత్‌లో జరుగుతున్నవి అసెంబ్లీ ఎన్నికలే తప్ప పార్లమెంట్ ఎన్నికలు కావు. అలాగే ప్రధాని గుజరాత్‌లోని సమస్యల సాధన విషయాల్లో విజయాలు, అపజయాల గురించి మాట్లాడితే మంచిదని మల్లికార్జున ఖర్గే అన్నారు. గుజరాత్‌లో యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేస్తామని బిజెపి ఎన్నికల వాగ్దానం చేసిందని, ఓట్ల కోసం చేసే ఇటువంటి వాగ్దానాలు సమాజాన్ని విడదీసే ప్రయత్నం చేయడమే కాకుండా, ఓట్ల కోసం వివాదాల సృష్టించడం ఎంతవరకు సమంజసమని మల్లికార్జున ఖర్గే అన్నారు. బిజెపి నాయకులు ఎంత రెచ్చగొట్టినా తమ నాయకులు సంయమనాన్ని కోల్పోరని, రెచ్చిపోయి ఆగ్రహావేశాలు చెందేవారు కాదని, కాంగ్రెస్‌ను ఎంతగా రెచ్చగొట్టినా బిజెపి ఉచ్చులో తమ నాయకులు పడరని ఆయన అన్నారు. గుజరాత్‌లో జరిగిన అభివృద్ధి అంతా తన వల్లనే అని ప్రధాని చెప్పుకుంటున్నారని, ఆయన కన్నా ముందు ఆ రాష్ట్రంలో నాయకులే లేరా? వారు చేసిన అభివృద్ధి మాటేమిటని ఖర్గే అన్నారు. 70 యేళ్ల కాలంలో దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదని ప్రధాని అంటున్నారు. ఏడు దశాబ్దాల్లో దేశ నిర్మాణం ఈ స్థాయిలో జరిగిందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ వల్లేనని మల్లికార్జునఖర్గే అన్నారు.

ఇదిలా ఉండగా.. బిజెపి నాయకులు గుజరాత్ మోడల్ అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారని, అయితే 28వేల ఉపాధ్యాయ పోస్టులుసహా ప్రభుత్వ విభాగాల్లో ఐదు లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, అభివృద్ధి అంటే ఇదేనా అని ఖర్గే అన్నారు. గుజరాత్ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని మల్లికార్జున ఖర్గే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## ఎయిర్‌పోర్టులో రూ.50 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్



### ఇద్దరు విదేశీయుల అరెస్ట్

**ముంబై, నవంబరు 28:** డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ.50 కోట్ల విలువైన డ్రగ్స్‌ని సీజ్ చేశారు. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ ఎయిర్ పోర్టులో హెరాయిన్‌తో ఇథియోపియన్ జాతీయుడిని అరెస్టు చేశారు. డిఆర్ఐ అధికారులు ఒక ఆపరేషన్ సమయంలో ముంబై విమానాశ్రయంలో 50 కోట్ల విలువైన 7.9 కిలోల పౌడర్ హెరాయిన్‌తో ఇథియోపియన్ జాతీయుడిని పట్టుకున్నారు. అడిస్ అబాబా నుంచి ముంబైకి ప్రయిణికుల ద్వారా కొన్ని మాదక ద్రవ్యాలు భారతదేశంలోకి అక్రమంగా రవాణా అవుతున్నాయనే పక్కా సమాచారంతో డిఆర్ఐ, ముంబై జోనల్ యూనిట్ విస్తృత తనిఖీలు చేపట్టింది. విదేశాల నుంచి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల నుంచి డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు 7.9 కిలోలు డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.50 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. అనుమానాస్పద ప్రయాణికులను డిఆర్ఐ అధికారుల బృందం గుర్తించి అడ్డుకున్నారు. ట్రాలీ బ్యాగ్‌లలో తెలివిగా దాచిపెట్టిన లేత గోధుమరంగు పౌడర్‌తో కూడిన కొన్ని ప్యాకెట్లు రికవరీ చేసిన అధికారులు వాటిని టెస్టులకు పంపించారు. ఆ పౌడర్‌లో హెరాయిన్ ఉన్నట్లు పరీక్షల్లో పాజిటివ్‌గా తేలింది. మొత్తం 7.9 కిలోల హెరాయిన్ స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత వస్తువుల అక్రమ అంతర్జాతీయ మార్కెట్ విలువ రూ.50 కోట్లకుపైనే ఉంటుందని తేల్చారు. ప్రయాణికులను అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. దీని వెనుక ఉన్న డ్రగ్స్ స్మగ్లింగ్ సండికేట్‌ను ఛేధించేందుకు ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ర్యాగింగ్‌కు భయపడి రెండో అంతస్తు నుంచి దూకిన విద్యార్థి!

**డిస్పూర్, నవంబరు 28:** మన దేశంలో ర్యాగింగ్‌పై నిషేధం ఉన్నప్పటికీ, ఇంకా ఈ విష సంస్కృతి కొనసాగుతూనే ఉంది. ర్యాగింగ్ పేరుతో కొన్ని చోట్ల విద్యార్థులు హద్దుతు దాటుతున్నారు. ఇటీవల ఒడిశాలోని ఓ విద్యార్థినిని ర్యాగింగ్ పేరిట లైంగికంగా వేధించిన విషయం విదితమే. దీనికి సంబంధించిన విడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే ఇలాంటి ఘటనే తాజాగా అస్సోంలో చోటు చేసుకుంది. అయితే ఇక్కడ బాధితుడు అబ్బాయి కావడం విశేషం. సీనియర్ల వేధింపులు తట్టుకోలేక, వారి నుంచి తప్పించుకునేందుకు దిబ్రూగఢ్ యూనివర్సిటీలో చదువుతున్న ఆనంద్ శర్మ అనే విద్యార్థి రెండో అంతస్తు నుంచి కిందకి దూకేశాడు. తీవ్ర గాయాలపాలైన అతడిని సమీపంలోకి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. బాధితుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు దిబ్రూగఢ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనలకు కారణమైనట్లుగా భావిస్తున్న ఐదు గురిని అరెస్టు చేశారు. తాజాగా ఘటనలపై ముఖ్య మంత్రి హిమంత





బిశ్వ శర్మ స్పందించారు. ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులను కోరారు. అయితే మరోపక్క విద్యార్థి తల్లి తన కొడుకును సీనియర్ విద్యార్థులు శారీరకంగా, మానసికంగా వేధించేవారని పోలీసు లకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అతడి డబ్బులు గుంజుకునే వారని, మొబైల్ లాక్కొని హింసించేవారని, కొన్నిసార్లు చంపేందుకు కూడా యత్నించారని అన్నారు. మద్యం తాగించి అభ్యంతరకరమైన ఫొటోలు తీసేవారని, వాటిని సామాజిక మాధ్యమాల్లో పెడతామంటూ బెదిరించే వారని పోలీసులతో చెప్పారు. తీవ్రంగా ర్యాగింగ్ చేస్తున్నారంటూ గత నాలుగు నెలలుగా చెబుతూనే ఉన్నాడు. రాత్రంతా ర్యాగింగ్ చేసి హింసించారని ఫోన్ చేసి చెప్పాడు అని బాధితుడి తల్లి వాపోయారు.

# ప్రపంచదేశాల్లో శాంతించని మహమ్మారి

## 64.63 కోట్లకు పెరిగిన కేసులు

## 66.37 లక్షలకు చేరుకున్న మరణాలు



**జెనీవా, నవంబరు 28:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో అయితే ఈవైరస్ వ్యాప్తి మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి మొత్తం 64.63 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.37 లక్షలమంది చనిపోయారు. మరో 36,421 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.78 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.60 లక్షలమందిచనిపోయారు. మరో 7617 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.63 లక్షలమంది చనిపోయారు.మరో 8110 మ ందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.45 కోట్లకుపైగా నమోద య్యాయి. మరో 29.31 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసా గుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.87 కోట్లమందికికరోనాసోకి వారిలో 14.97 లక్షలమందిచనిపోయారు. మరో 9537 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.02కోట్లకుపైగా నమోదు కాగా మరో 69.84 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.50కోట్ల మందికి కరోనా సోకి వారిలో 13.35 లక్షల మందిచనిపోయారు. మరో 10,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.31కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.54లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతూ సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనాసోకి 2,58,073 మం దిచనిపోయారు. రికవరీలు 1.20కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,31,132 మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో 1.30కోట్లమందికి కరోనా సోకి వారిలో 22,215 మందిచనిపోయారు. రికవరీలు 1.27 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 2,05,310 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలువెళ్లాయి.

## నాపై ముగ్గురు షూటర్ల హత్యాయత్నం

### పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆరోపణ



**ఇస్లామాబాద్, నవంబరు 28:** పంజాబ్ ప్రావిన్స్‌లోని వజీరాబాద్‌లో నవంబర్ తొలి వారంలో తనపై జరిగిన హత్యాప్రయత్నంలో ముగ్గురుషూటర్లు పాల్గొన్నట్లు పాక్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్ ఎఇన్సాఫ్ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్ అన్నారు. దేశంలో మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్‌తో ఆయన చేపట్టిన లాంగ్‌మార్చ్‌లో ప్రసంగించేందుకు సిద్ధమవుతుండగా దుండగుల కాల్పుల్లో ఆయన కుడికాలికి గాయాలైన విషయం తెలిసిందే. ఆ ఘటన తర్వాత పార్టీ కార్యకర్తలను ఉద్దేశించిన ర్యాలీలో ఆయన తొలిసారి ప్రసంగించారు. పాక్‌లో అత్యంత శక్తిమంతమైన సైన్యం ప్రధాన కార్యాలయం ఉన్న రావల్పిండిలో నిర్వహించిన భారీ ర్యాలీలో మాట్లాడిన ఇమ్రాన్‌ఖాన్ తనను హత్య చేసేందుకు ముగ్గురు షూటర్లు ప్రయత్నించా రన్నారు. లాంగ్‌మార్చ్‌లో ఒకడు తన పైన. పిటిఐ నేతలపై కాల్పులు జరపగా మరోవ్యక్తి కంటెయినర్ ముందు భాగంలో కాల్పులు జరిపాడన్నారు. అలాగే మూడో షూటర్ మొదటి సాయుధుడిని చంపేందుకు వచ్చాడని ఆ క్రమంలో జరిపిన కాల్పుల సమయంలోనే తూటా తగిలి ఒకరు బలైపోయారన్నారు. వజీరాబాద్‌లో తన హత్యకు ప్రయత్నాలు విఫలం కావడంతో మళ్లీ తనను టార్గెట్ చేసుకునేందుకు ఎదురుచూస్తున్నారంటూ ఆరోపించారు. తనపై దాడివెనుక ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రి రాణా సనావుల్లా, ఐఎస్ఐ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభా గం అధిపతి మేజర్ జనరల్ ఫైసల్ నసీర్ ఉన్నారంటూ పదే పదే ఆరోపిస్తోన్న ఇమ్రాన్‌ఖాన్ కొత్తఎన్నికల తేదీలను ప్రకటించే వరకు తన నిరసన కొనసాగుతుందని తేల్చి చెప్పారు. మరోవైపు తనపై కాల్పులఘటన మరుసటి రోజు జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో తన కుడికాలికి నాలుగు బుల్లెట్లు తగిలా యని ఇద్దరు షూటర్లు కాల్పులుజరిపినట్లు ఇమ్రాన్‌ఖాన్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

## అన్యాయంపై ధ్వజమెత్తిన తేజ్‌బహదూర్

### సిక్కుగురువు వర్థంతిరోజు ప్రధానిమోడీ నివాళి



**న్యూఢిల్లీ, నవంబరు 28:** అన్యాయంపై ధ్వజమెత్తిన గురుతేజ్‌బహదూర్ తలవం చేందుకు ఎంతమాత్రం అంగీకరించలేదని అందుకే ఆనాటి ముఘల్ రాజులు ఆయన్ను పాశవికంగా ఉరివేసారని ప్రధా ని మోడీ పేర్కొన్నారు. ఆయన చూపించిన తెగువ, ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని మోడీ అన్నారు. తేజ్‌బహదూర్ వర్థంతి సందర్భంగా ప్రధానిమోడీ ఆయనకు నివాళులర్పించారు. అన్యాయం, ఆశ్రితపక్షపాతంపై తేజ్‌బహదూర్ ఎనలేని పోరాటం చేసారని, ఆయన ప్రవచనాలు నేటి తరం ప్రముఖులుసైతం అను సరణీయమని, ఆయన చూపించిన బాటలోనే మనం ముందుకువెళుతున్నా మన్నారు. తొమ్మిదవ సిక్కుగురువు అయిన తేజ్‌బహదూర్‌ను నాటి ముఘల్‌చక్రవర్తి ఔరంగజేబు ఆదేశాలమేరకు ఉరితీసారు. ఆయన వర్థంతి సందర్భంగా ప్రధానిమోడీ ఆయన సాహసాలను గుర్తుచేసుకున్నారు. సిద్ధాంతాలపై రాజీపడని వ్యక్తి తేజ్ బహదూర్ అని కొనియాడారు. ఆయన భోధనలు మనల్ని మరింత ముందుకు నడిపిస్తాయని మోడీ పేర్కొన్నారు.

## మహిళలకు రాందేవ్ బాబా క్షమాపణ



**ముంబై, నవంబరు 28:** మహిళల వస్త్రధారణపై ప్రముఖ యోగా గురువు రాం దేవ్ బాబా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వస్తోన్న నేపథ్యంలో ఆ వ్యాఖ్యలపై రాందేశ్ క్షమాపణలు తెలిపారు. మహిళలను కించపర్చాలన్న ఉద్దేశం తనకు లేదని, తనవ్యాఖ్యలతో ఎవరైనా బాధపడినట్లయితే అందుకు తనను క్షమించాలని కోరారు. దుస్తులు ధరించకపోయినా మహిళలు అందంగానే ఉంటారంటూ గతవారం చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన విషయం విదితమే. దీంతో ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన మహారాష్ట్ర మహిళాకమిషన్ ఆయనకు నోటీసులు జారీచేసింది. దీంతో ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన మహారాష్ట్ర మహి ళా కమిషన్ ఆయనకు నోటీసులు జారీచేసింది. ఈనోటీసులకు స్పందించిన రాందేవ్ బాబా, తన వ్యాఖ్యలపట్ల క్షమాపణలు తెలియచేసినట్లు మహారాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రూపాలీ చకాంకర్ ట్విట్టర్‌లో వెల్లడించారు. రాందేవ్ బాబా క్షమాపణ లేఖను కూడాపోస్ట్ చేశారు. మహిళలు ఈ సమాజంలో గౌరవ ప్రదమైన స్థానం పొందాలనే ఉద్దేశంతో వారి సాధికారత కోసమే నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమాలను నేను ప్రోత్సహిస్తానని, మహిళలను అగౌరపర్చాలన్న ఉద్దేశం నాకు లేదు. సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న విడియో క్లిప్ పూర్తిగా వాస్తవం కాదు. అయిన్పటికీ, ఎవరైనా బాధపడినట్లయితే నేను తీవ్రంగా చింతిస్తున్నా. నా వ్యాఖ్యల పట్ల బాధపడిన వారికి బేషరతుగా క్షమాపణలు తెలియచేస్తున్నా అని రాందేవ్ బాబా ఆ నోటీసులకు సమాధాన మిచ్చారు.



## చైనాలో విద్యాసంస్థలకు వ్యాపించిన ఆందోళనలు

**చైనా, నవంబరు 28:** చైనాలో జీరో కొవిడ్ విధానానికి వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనలు మరింత విస్తరించాయి. తాజాగా అవి పలు విశ్వవిద్యాలయాలు క్యాంపస్‌ల్లో కూడా మొదలయ్యాయి. గత దశాబ్ద కాలంలో చైనాలోని కమ్యూనిస్టుపార్టీ ఇలాంటి ఆందోళనలను చూడలేదు. దాదాపు 50కిపైగా విద్యాలయాల్లో ఇవి జరుగుతున్నాయి. ఉరుమ్‌ఖీలో అగ్ని ప్రమాదం కారణంగా 10 మంది ప్రాణాలు కోల్పోవడం ఈ ఆందోళనలకు బీజం వేసింది. మరోవైపు రికార్డుస్థాయిలో కొవిడ్ కేసులు నమోదవుతుండడంతో చైనా అధికారులు కఠిన లాక్‌డౌన్‌లను కూడా విధిస్తున్నారు. ఆదివారం ఒక్కరోజే చైనాలో 39,500 కొవిడ్ కేసులు నమోదయ్యాయి. కొవిడ్ మొదలైన నాటి నుంచి ఆ దేశంలో ఇవే ఒక్కరోజు అత్యధిక కేసులు. షాంఘైలో ఆందోళనలను అడ్డుకునేందుకు పోలీసులు భారీస్థాయిలో బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ నగరంలో ఆందోళనలు చేస్తున్న కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు చైనాలో కీలక నగరాల్లో జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలపై చైనా అధికారిక మీడియా మౌనం వహిస్తోంది. మరోవైపు ఈ ఆందోళనలను కవర్ చేస్తున్న పశ్చిమదేశాల మీడియాపై గ్లోబల్ టైమ్స్ వ్యతిరేక కథనం ప్రచురించింది. చైనాలో జరుగుతున్న ఆందోళనలకు మద్దతుగా పారిస్, అమ్‌స్టర్‌డామ్, డబ్లిన్, టొరెంటో, అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో ఈ ప్రదర్శనలు జరిగాయి. చైనాలో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు కవర్ చేస్తున్న ఓ విదేశీ జర్నలిస్టును స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో అతడిపై దాడి కూడా చేసినట్లు విడియోలు వెలువడుతున్నాయి.

## ఆఫ్తాబ్‌కు మరోసారి పాలిగ్రాఫ్ టెస్ట్



**న్యూఢిల్లీ, నవంబరు 28:** దేశవ్యాప్తంగా సంచలం సృష్టించిన శ్రద్ధావాకర్ హత్య కేసులో నిందితుడు ఆఫ్తాబ్ ఆమిన్ పునావాలాకు అధికారులు మరోసారి పాలి గ్రాఫ్‌పరీక్ష నిర్వహించారు. ఢిల్లీ రోహిణిలోని ఫోరె న్సిక్ సైన్స్ లేబొరేటరీలో ఆయనకు మరోసారి ఈ పరీక్ష చేపట్టారు. ఉదయం 9.50గంటలకు ల్యాబ్‌కు చేరుకోగా, 11గంటల నుంచి నిపుణులు పాలిగ్రాఫ్ పరీక్ష మొదలుపెట్టినట్లు సమాచారం. గతవారం కూడా ఆయనకు ఈ పరీక్ష నిర్వహించినప్పటికీ, అందులో కొన్ని సెషన్లపై అధికారులు సంతృప్తికరంగా లేనట్లు తెలుస్తోంది. తాజా పాలిగ్రాఫ్ పరీక్షలో ఆఫ్తాబ్ సహకరించాడా లేదా అనే విషయంపై మాత్రం స్పష్టతలేదు. ఈ హత్య కేసులో కీలకాధారాలను చేజిక్కించుకునేందుకు అన్వేషణ కొనసాగిస్తోన్న దర్యాప్తుఅధికారులు, ఇప్పటికే నిందితుడి కుటుంబసభ్యులను ప్రశ్నించారు. నవంబరు 28, 29తేదీలతో పాటు డిసెంబర్ 5న ఎఫ్‌ఎస్ఎల్ పరీక్షలు నిర్వహించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.

## ప్రభుత్వ బిసీ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు అందజేత

**వట్టిచెరుకూరు, నవంబర్ 28, ప్రభాతవార్త :** వట్టిచెరుకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలల వసతి గృహంలో 3 నుంచి 10వ తరగతి వరకు చదువుకుంటున్న 46మంది విద్యార్థులకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా ఆధ్వర్యంలో దుప్పట్లు సెట్లు వచ్చినట్లు హాస్టల్ వార్డెన్ తోటా సాంబశివరావు తెలిపారు.సోమవారం సాయంత్రం వసతి గృహం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరుమళ్ళ విజయ్‌కుమార్,జడ్పిటి భీమినేని వెంకటలక్ష్మీ, జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గుత్తా శ్రీనివాసరావు ముఖ్య అతిధులుగా హాజరై విద్యార్థులకు దుప్పటి సెట్లు అందించారు.జెడ్పిటీసీ భీమినేని వెంకటలక్ష్మీ హాస్టల్ విధ్యార్థులతో మాటామంతినిర్వహించారు.జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గుత్తా శ్రీనివాసరావు ప్రసంగించారు.



## అద్దంకమ్మ తల్లి ఆలయంలో దొంగల బీభత్సం

**వట్టిచెరుకూరు, నవంబర్ 28, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు నియోజకవర్గం,వట్టిచెరుకూరు మండల పరిధి గ్రామంలోని గ్రామదేవత అద్దంకమ్మ తల్లి దేవస్థానంలో దోపిడీ దొంగలు చోరీచేశారు. .ఆలయ పూజారి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.సోమవారం ఉదయం 5గంటల ప్రాంతంలో అమ్మవారి పూజాకైంకర్యాల కొరకు ఆలయానికి వెళ్ళి చూడగా ఆలయం తలుపులు,గర్భగుడి తలుపులు తెరచి ఉండడం, సీసీ కెమెరాలు ప్రక్కకు తిప్పి ఉండడం గమనించినట్లు తెలిపారు.వెంటనే ఆలయాభివృద్ధి కమిటీ సిబ్బందికి తెలియపరచగా,కమిటీ సభ్యులు వట్టిచెరుకూరు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించినట్లు తెలిపారు.పోలీసులు ఉదయం 8గంటల ప్రాంతంలో ఆలయానికి వచ్చి సీసీ కెమెరాల నిఘాలో ఉన్న ఆలయ పరిసరాలు,గర్భగుడిలో దోపిడి జరిగిన పరిస్థితులు పరిశీలించినట్లు తెలిపారు.దొంగలు గుడికి ఉన్న గ్రీల్స్ గేటు తాళాలు,గర్భగుడి తలుపుల తాళాలు పగలగొట్టారని హుండిలో సుమారు రూ.5000లు నగదు, రూ.30వేల విలువగల యాంప్లిఫైయర్,పగలగొట్టిన తాళాలు తీసుకెళ్ళారని ఆలయ పూజారి తెలిపారు.



**--గ్రామస్తుల మాటల్లో :** కాట్రపాడు నుంచి గారపాడు వైపువేళ్ళే రోడ్డు వెంటగల అద్దంకమ్మ తల్లి ఆలయంలో ఈ విధంగా దోపిడీ జరగటం 5వసారి అని తెలిపారు.క్రితంసారి దోపిడి జరిగినప్పుడు పోలీసులు సూచనల మేరకు,ఆలయానికి దాతలు సహాయ సహకారాలతో సీసీ కెమెరాలు ఆలయాభివృద్ధి కమిటి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి 10రోజులకు ఒక్కసారి హుండీ ఆదాయం లెక్కించి రికార్డులలో జమచేస్తున్నట్లు తెలిపారు.పోలీస్ శాఖ ఆసారైనా దోపిడీ దొంగలను పట్టుకోవాలని కోరారు.

## మహిళ మెడలో గొలుసు అపహరణ

**వట్టిచెరుకూరు, నవంబర్ 28, ప్రభాతవార్త :**

ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మహిళమెడలో బంగారు ఆభరణాలు లాక్కెళ్ళిన దుండగుడు.వట్టిచెరుకూరు పోలీస్‌స్టేషన్ ఎస్సై గిరిబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.లేమల్లెపాడు గ్రామానికి చెందిన భార్యాభర్తలు ద్విచక్రవాహనంపై గుంటూరు నుండి లేమల్లెపాడు వస్తున్నారని,లేమల్లెపాడు డొంకరోడ్డు వద్దకు వచ్చేసరికి వెనకనుంచి ద్విచక్రవాహనం పై అనుసరిస్తున్న దుండగుడు మహిళ మెడలోని 3సవర్ల బంగారు నూలుతాడు లాక్కెళ్ళినట్లు తెలిపారు.బాధితులరాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దరా ్యప్తు చేస్తున్నట్లు,బంగారు ఆభరణాలు ధరించి ప్రయాణాలు చేసే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గిరిబాబు తెలిపారు.

## ఘనంగా జ్యోతిబాపూలే వర్ధంతి

**పెదకాకాని,నవబంర్28.ప్రభాతవార్త:** పెదకాకాని సెంటర్‌లో గల మండలతెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి 132వ వర్ధంతి సందర్భంగా పూలదండలువేసి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. మండలంలోని పార్టీ రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,మండల, గ్రామనాయకులు,అనుబంధకమిటి నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులుతదితరులు పాల్గొన్నారు.



## 'గోండజాతి కులస్తులుకు రహదారి చూపండి'

**పెదకాకాని,నవబంర్28ప్రభాతవార్త:** పెదకాకానిగ్రామంలో దర్గా ఏరియాలో కొన్ని సంవత్సరాలు నుంచి నివాసం ఉంటున్న ఎస్.టి తెగ గోండజాతి కులస్తులులకు చెందిన ఇండ్లకు మధ్య గుండాదర్గాకు ప్రహరీగోడ మార్కింగ్ చేయటం జరిగింది. దీనివల్లనగోండజాతి కులస్తులులకు చెందిన వారిఇంట్లో నుండి బయటకు రావటానికి అవకాశం లేకపోవటం,మరియు వారి శ్మశానం వెళ్ళటకురహదారి లేకపోవటం వల్లన గోండజాతికి కులస్తులు ఇండ్లకు మధ్యలో రహదారి ఉండేవిధముగా చూడవలిసిందిగాకోరుతూ స్థానిక మండల తహసీల్దార్‌కు విన్నతిపత్రం ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వలివేటి మురళికృష్ణ,గ్రామ అధ్యక్షుడు కె.మల్లిఖార్జునరావు,గ్రామప్రధానకార్యదర్శి బి.రామ్‌మోహన్‌రావు,పోన్నూరు తెలుగుయువత అద్యక్షుడు వెంకటకృష్ణ. షేక్.మజాహర్‌భాషా తదితరులు పాల్గొన్నారు.



## 'క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి'

**గుంటూరు, నవంబరు 28, ప్రభాతవార్తః**

విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడలపట్ల ఆసక్తి పెంచుకోవాలని పలువురు కోరారు. నగర



శివారు పెదపలకలూరు విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రాంగణంలో సోమవారం ఏఎన్‌యూ ఇంటర్ కళాశాలల పురుషుల కబడ్డీ పోటీలు ప్రారంభమైనాయి. ఈ పోటీల్లో విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలల నుంచి 40 జట్లు పాల్గొంటాయని కళాశాల ప్రిన్సిపల్ వి.అనురాధ తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ పోటీలు మంగళవారంతో ముగుస్తాయన్నారు. పోటీలను ఏఎన్‌యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పి.జాన్‌సన్, పిజికల్ డైరెక్షన్ అసోసియేషన్ ప్రసిడెంట్ పి.శ్రీనివాసరావులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పాతూరి రాధిక, విజ్ఞాన్ కళాశాలల పీడీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## 'రాజకీయ భాషను భ్రష్టుపట్టిస్తున్న నేతల తీరు'

**గుంటూరు కల్చరల్, నవంబర్ 28, ప్రభాతవార్త :**

రాజకీయ భాషను భ్రష్టుపట్టిస్తున్న నాయకుల తీరు అసహ్యకరంగా ఉందని,వారిని ఎన్నుకున్న ప్రజలు సిగ్గుతో తలదించుకోవాలి ్సన పరిస్థితి నేడుందని అవగాహన సంస్థ సభ్యులు విమర్శించారు.నోరు తెరిస్తే ఉచ్చం,నీచం మంచి, చెడు బూతునీతి అన్న విచక్షణ లేకుండా ట్విట్టర్‌లో తనకు సంస్కారాన్ని చాటుకుంటున్న నాయకుల సందేశాలను చూస్తుంటే చదువుతుంటే సిగ్గు కలుగుతుందని ఖండించారు. .రాజకీయ సంస్కృతికి ఒకసారి మకిలి పట్టిందంటే దాన్ని మళ్ళీ సభ్యత మార్గానికి మళ్ళించడం కష్టం కాబట్టి మేధావులు,విద్యావంతులు ఈ ట్వీట్ల సంస్కృతిని వ్యతిరేకిస్తు హెచ్చరిస్తూ ముందుకు రావాలని విజ్ఞప్తిచేశారు.

## కళ్లం'లో ఉచిత వైద్యశిబిరం

**గుంటూరు, నవంబరు 28, ప్రభాతవార్తః** నగర శివారు చౌడవరం కళ్లం ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం కొనాక్ డయాగ్నస్టిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం జరిగింది.ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజిలోని అధ్యాపకులకు, విద్యార్థులకు పలు రకాల ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. థైనాయిడ్, బీపీ, బీఎంఐ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ ఎం.ఉమాశంకరరెడ్డి, ప్రిన్సిపల్ బీఎస్‌బీ రెడ్డిలు తెలిపారు కళాశాల వైస్ ప్రసిడెంట్ వెంకటేశ్వరరెడ్డి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ అసోసియేట్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసులురెడ్డి, ఉపాధికల్పనాధికారి పి.ఎల్.మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఇపికి అనుసంధానంగా ఎకనామిక్స్ సిలబస్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు28, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఇపి) కి అనుసంధానంగా వర్సిటీలోని ఎకనామిక్స్ విభాగంలో సిలబస్‌ను నూతనంగా మార్పులు చేశారు. మార్పులు చేసిన సిలబస్‌ను సోమవారం వీసి ప్రొఫెసర పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎకనామిక్ ్స విభాగాధిపతి, సిడిసి డీన్ ఆచార్య కె.మధుబాబు, రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ,డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య సంధ్యాకోలే, విభాగం అతిధి అధ్యాపకులు డా॥కె.కిషోర్, డా॥మహేంద్రకుమార్, డా॥బాలకృష్ణ, డా॥ఎన్.బాబు, డా॥ శ్యాంసన్‌లు ఉన్నారు.



## 'హెచ్ఐవి బాధితులకు మరింత ఆర్థిక చేయూత అవసరం'

**గుంటూరు మెడికల్, నవంబర్ 28, ప్రభాతవార్త :**

హెచ్ఐవి బాధితులకు ప్రభుత ్వం మరింతగా ఆర్థిక చేయూత నందించి ఆదుకోవాలని హ్యాపెన్ స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు తాడిబోయిన శ్రీనివాస్ పేర్కొన్నారు.సోమవారం స్థానిక పరమాయకుంట రోడ్డులోని హ్యాపెన్ సంస్థ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ 2003 లో స్థాపించిన తమ సంస్థ హెచ్ఐవి బాధితులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తూ వారి సంక్షేమానికి కృషిచేస్తుందన్నారు.సమాజంలో హెచ్ఐవి పై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగిపోయేలా అనేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఎయిడ్స్ పట్ల విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.పాజిటివ్ రోగులకు పౌష్టికాహారం అందించడంతోపాటు వారికి న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్,ఏపి శాక్స్‌ల సంయుక్త సహాయం సహకారాలతో ఎయిడ్స్‌తో మృతిచెందిన తల్లిదండ్రుల అనాథ పిల్లల్ని చేరదీసి వారి బాగోగులు చూస్తున ్నట్లు తెలిపారు. సంస్థ సభ్యులు అమ్మాజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం కోసం మాజీమంత్రి అనిల్‌కుమార్ పాట్లు

### : భాజపా యువమోర్చానేత వంశీకృష్ణ విమర్శ

**గుంటూరు అర్బన్, నవంబర్ 28, ప్రభాతవార్త :** కేవలం ప్రచారం కోసమే మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయ్యప్పమాలలో ఉండి ముస్లింల టోపి ధరించి స్టంట్లు చేస్తున్నారని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టా వంశీకృష్ణ విమర్శించారు.సోమవారం స్థానిక బ్రాడీపేటలోని ఓ హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో వంశీ కృష్ణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ విధానాలు,వైఫల్యాలపై బిజేవైఎం చేసిన ఆందోళనలు అనిల్‌కుమార్ గుర్తు తెచ్చుకోవాలన్నారు.బిజేవైఎం నాయకుల్ని అనిల్‌కుమార్ యాదవ్ పిల్లకాయలని సంబోధించడాన్ని తప్పుబట్టారు.జిన్నాటర్ పేరు మార్చాలని ఆందోళన చేసింది ఇదే పిల్లకాయలని గుర్తు పెటుకోవాన్నారు.భాజపా రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పై అనిల్ వ్యాఖ్యాలు హాస్యాస్పదమన్నారు.సోము వీర్రాజు రాజకీయాల్లోకి వచ్చే నాటిని అనిల్ పుట్టలేదన్నారు.తమ అధ్యక్షుడిపై ఇంకోసారి అవాకులు పేలితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ముస ్లంలు,క్రిస్టియన్‌లకు బిజేపి వ్యతిరేకం కాదు,వారి అభివృద్ధికి బిజేపి తోడ్పాటు అందిస్తుందని స్పష్టంచేశారు. బిజేపి యువమోర్చా జిల్లా అధ్యక్షులు మైలా హరికృష్ణ,జిల్లా యువ మోర్చా ఇన్‌చార్జ్ వనమా నరేంద్ర,జోనల్ ఇంచార్జ్ నవనీత్ కృష్ణారెడ్డి ,ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జ్ తానుచింత అనిల్,బిజేపి నాయకులు పెరుమాళ్ళు పద్మనాభం,యువమోర్చా జిల్లా ఉపాధ్యాక్షులు దుర్గబాబు,యువమోర్చా జిల్లా కార్యదర్శి రామిశెట్టి గోపి,గుంటూరు రెండో మండల యువమోర్చా అధ్యక్షులు ఈశ్వర్ గౌడ్,బాలు తదితరులు పాల్గొన్నారు.



## కరాటే పోటీల్లో విజేతకు అభినందన

**మంగళగిరి, నవంబర్ 28, ప్రభాతవార్త :** నగరంలోని ఈద్గా కమ్యూనిటీ హాల్లో నవంబర్ 6న నేషనల్ ఇన్విటేషన్ కరాటే చాంపియన్ షిప్-2022 పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో కొత్తపేట సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన మన్నెం ఆరాధ్య ప్రథమసా ్థనంలో నిలిచి మెడల్ ప్రశంసా పత్రాన్ని సాధించింది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ భాగ ్యరాజు సోమవారం అభినందించారు.పిల్లలు చదువుతోపాటుగా క్రీడలు కరాటే వంటి వాటిపై దృష్టి సారించాలని తెలిపారు.ప్రిన్సిపల్ రోహిణి తదితరులు పాల్గొని ఆరాధ్యను అభినందించారు.



## 100వ రోజుకు చేరిన అన్న క్యాంటిన్

**తాడేపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త :**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తాడేపల్లి నులకపేట వద్ద ఏరా ్పటుచేసిన అన్న క్యాంటిన్ వద్ద ఆదివారం 100వ రోజుకు చేరింది.టిడిపి తాడేపల్లి పట్టణ మాజీ అధ్యక్షులు మరియు మారుతీ ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు సహకారంతో అన్న క్యాంటిన్ నందు భోజనం అందజేశారు.అన్న క్యాంటిన్ 100వ రోజుకు చేరిన సందర్భంగా ముందుగా కేక్ కట్‌చేశారు.ఈ కార్యక్రమంలంఓ మారుతీ ఫౌండేషన్ అధినేత జంగాల సాంబశివరావు,టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్,టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు,పట్టణ ఉపాధ్యక్షులు సిహెచ్ శివుడు,ఇట్టా పెంచలయ్య,అన్నెంకుసుమ,పత్రిపల్లి కృష్ణవేణి,ఊర్మిళ,కాటం అంజిరెడ్డి,నాగుల్‌మీరా,చాంద్‌బాషా,రిక్షా శ్రీను,నూర్జహాన్,తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ సంక్షేమంలో దళిత బంధు మకుటాయమానం

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమంలో తెలంగాణ దళిత బంధు మకుటాయమానంగా నిలుస్తోంది. ఇప్పటి వరకూ 31 వేల మంది లబ్దిదారులకు ఈ పథకం కింద ప్రయోజనం చేకూరింది. ఈ మేరకు వీటి వివరాలను రాష్ట్ర పౌర సంబంధాల కమిషనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం కేసీఆర్ మానస పుత్రిక దళిత బంధు 2021-22లో ప్రారం భమైంది. ఈ పథకం కింద లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు సొమ్ము జమ చేస్తారు. అలాగే దళిత బంధు రక్షణ నిధిని ఏర్పాటు చేసి కష్టకాలంలో ఆదుకునేలా ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా లబ్దిదారుని వాటా కింద 10 వేల రూపాయలు, ప్రభు త్వం 10 వేల రూపాయలను సమకూర్చుతోంది. స్వయం ఉపాధి మార్గాల నిమిత్తం హుజూరాబాద్‌లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతీ దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల చొప్పున 15,402 మందికి లబ్ది చేకూరింది. ఎరువులు, మందులు, ట్రాక్టర్లు, పాలు, వాటి ఉత్పత్తులు వంటి దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. వాసాలమర్రిలో 75 మందికి అమలు చేశారు. అలాగే చింతకాని మండలంలో 100 కోట్లు, తిరుమలగిరి, చారగొండి, నిజాంసాగర్‌లో ఒక్కో మండలానికి 50 కోట్ల రూపాయలను లబ్దిదారులకు విడుదల చేశారు. ఈవిధంగా ఈ మండలాల్లో 4,808 మందికి మంజూరు చేశారు. ఇక 2021-22లో రాష్ట్రం లోని 118 నియోజక వర్గాల్లో ఇంత వరకూ మొత్తం 31 వేల మంది లబ్దిదారులకు 4,441 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. ఇందులో 3,100 కోట్ల రూపాయలను జిల్లాలకు విడుదల చేయడం జరిగింది. అలాగే 2022-23లో ప్రతీ నియోజక వర్గంలో 1500 యూనిట్ల ద్వారా 2.82 లక్షల మంది లబ్దిదారులకు 17,700 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది. రాబోయే రోజుల్లో ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు సీఎం కార్యాచరణ రూపొందించినట్లు కమిషనర్ తెలిపారు.

## క్యాన్సర్‌పై సమరానికి ఎపి రోల్ మోడల్ - ఢిల్లీ సదస్సులో మంత్రి విడదల రజనీ

**చిలకలూరిపేట (పల్నాడుజిల్లా),నవంబర్28,ప్రభాతవార్త:** క్యాన్సర్‌పై సమరానికి ఆంధ్రప్రదేశ్ రోల్ మోడల్‌గా నిలుస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మం త్రి ఢిల్లీలో జరిగిన సదస్సులోతెలియచేశారు. నాట్‌హెల్త్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీతోపాటు దేశంలోని వైద్య ఆరోగ్యరంగానికి సంబందించిన వివిధ కంపెనీల ప్రతినిధుల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రజనీ మాట్లాడుతూ క్యాన్సర్‌పై సమరానికి సహకరించాలని, చికిత్సలో ఆంధ్రప్రదేశ్ రోల్‌మోడల్‌గా నిలుస్తుందని తెలియచేశారు. క్యాన్సర్ రోగానికి పూర్తిగా ఉచితంగా వైద్యం అందిస్తున్న రాష్ట్రంఆంధ్రప్రదేశేనని వివరించారు. వైద్య ఆరోగ్య రంగాన్ని రాష్ట్రంలో సమూలంగా మార్చేస్తునా ్నమని ఈ సందర్భంగా తెలియచేశారు. రాష్ట్రంలోని ప్రజల అభిప్రాయాలుతీసుకోవాలని కంపెనీ ప్రతినిధులకు తెలియచేశారు. అనంతరం కంపెనీల ప్రతినిధులు రాష్ట్రంలో ప్రభుత్వంతో కలిసి పనిచేయటానికి సిద్దంగా ఉన్నామని తెలియజేశారు.



**ఢిల్లీలో నాట్‌హెల్త్ ఇండియా ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి విడదల రజనీ**

## ఘట్టమనేని కృష్ణ జీవిత చరిత్ర' ఆవిష్కరణ

**తెనాలి, నవంబర్ 28, ప్రభాతవార్త :** ఆంధ్రుల అభిమాని ప్రముఖ సినీనటుడు దివంగత ఘట్టమనేని కృష్ణ జీవిత చరిత్ర పుస్తకాన్ని జాతీయ నటి జయప్రద ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, కృష్ణ జీవిత చరిత్ర పుస్తకాన్ని తాను ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.సోమవారం రాత్రి తెనాలిలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెనాలి మండల పరిధిలోని బుర్రిపాలెం గ్రామంలో జన్మించిన అభిమాన నటుడు సూపర్‌స్టార్ కృష్ణ నటనా రంగంలో సినీ పరిశ్రమను ఉర్రూతలూగించిరన్నారు. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా ఉన్నట్టుగానే ఉందని, ఆయన జ్ఞాపకాలను మరువలేమన్నారు. టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగపు అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్, పట్టణ ప్రముఖులు అభిమానులు పాల్గొన్నారు.




**పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ సినీనటి జయప్రద, వేదికపై మాజీమంత్రులు నెట్టెం రఘురామ్, ఆలపాటి రాజా, సినీ మాటల రచయిత బుర్రాసాయి మాధవ్ తదితరులు**

## వచ్చే నెల నుంచి విశాఖ- విజయవాడ వందేభారత్ ఎక్స్‌ప్రెస్

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైతులు త్వరలో విజయవాడ-విశాఖల నడుమ పరుగులు తీయనన్నుది.దీనిని వాల్తేరు డివిజన్‌కు కేటాయిస్తున్నారు.విశాఖ- విజయవాడ నడుమ వందేభారత్ ట్రైయిన్ నడిపేందుకు రైల్వే శాఖ పూర్వరంగాన్ని సిద్దం చేసుకుంది.డిసెంబరు రెండో వారం నుంచి వందేభారత్‌ను ఉమ్మడి పశ్చిమ జిల్లాలోని పలు స్టేషన్లు మీదుగా నడపనున్నారు.ఇప్పటికే రైలు నడకకు అనుగుణవు రైలు పట్టాల సామర్ధతపై పరీక్షలను నిర్వహించారు.రెండురోజులూ ఈ పట్టాలను నిపుణుల బృందం పరిశీలన చేస్తోంది.గంటలకు 160 కిలో మీటర్ల వేగంతో నడిచే ఈ రైలు తాడేపల్లిగూడెం ఏలూరు స్టేషన్‌లో మాత్రమే ఆగుతుంది.దీని వలన విశాఖ- విజయవాడ నడుమ ప్రయాణ వ్యవధి భారీగా తగు ్గతుంది.కేవలం మూడున్నర గంటల్లో అటు విశాఖ నుంచిగాని ఇటు విజయవాడ నుంచి గాని గమ్యస్థానాలకు చేరుకోవచ్చు.ఈ రైలు పూర్తిగా ఏసీ సదుపాయం కలిగి ఉంటుంది. అత్యవసర లైటంగ్‌తో పాటుగా ప్రయాణీకులను బయటలకు వచ్చేందుకు నాలుగు ఏమర్జెన్సీ డోర్‌లు ఉంటాయి. ప్రతి కోచ్ బయట,లోపట సీసీ కెమెరాలు ఉంటాయి.అత్యవసర సందరా ్భలో అత్యాధునిక విధానాలతో ప్రయాణీకులకు సురక్షిత కల్పిస్తారు.చిన్న పాటి పొగ వచ్చినా వెంటనే ప్రయాణీకులను అప్రమత్తం చేసే అలదారం వ్యవస్థఈ రైలులో ఉంటుంది.కేవలం ఎనిమిది బోగీలతో నడిచే ఈ రైలు చైర్‌కార్ ఉంటుంది.ఇందులో ఎగ్జిక్యూటివ్ క్లాస్ కోచ్‌లు మాత్రమే ఉంటాయి. క్లాస్‌ను బట్టి టిక్కెట్ ధరలు నిర్ణయిస్తారు.

## ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవ పురస్కారాల ప్రదానం




**ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవ పురస్కార అవార్డుల ప్రధానం, స్వీకరణలో తెలుగుదేశం పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, ప్రముఖ నటి జయప్రద**

**జగ్గయ్యపేట, నవంబర్ 28, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్‌ను ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవ పురస్కార అవార్డుల ప్రధాన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. జంటిల్‌మెన్‌గా పేరు గడించిన రఘురామ్ మచ్చలేని నాయకునిగా పార్టీని బలోపేతం చెయ్యటంలో నిస్వార్థంగా, అంకితభావంతో పనిచేసే సీనియర్ నాయకునిగా కార్యకర్తలు, అభిమానులు స్వాగతిస్తారు. తెనాలిలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సినీనటి జయప్రద, నందమూరి రామకృష్ణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి ్మ తదితర పార్టీ నాయకులు హర్షంవ్యక్తంచేస్తూ శుభాకాంక్షలు తెలియపర్చారు.

## రాజ్యాంగం భారతీయ జీవన విధానాన్ని ప్రతిబింబించే సాధనం - రైల్వేలో ఘనంగా 73వ రాజ్యాంగ దినోత్సవం

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 28 ప్రభాతవార్త** భారతీయ జీవన విధానాన్ని, గమనాన్ని ప్రతిభింబించే గొప్ప సాధనం మన భారతీయ రాజ్యాంగం అని డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. భారతదేశ ప్రజలమగు తాము, భారతదేశ సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయాలను, భావాలను భావ ప్రకటన, విశ్వాసమూ ధర్మము, ఆరాధన స్వాతంత్ర్యలను, అంతస్తుల్లోను, అవకాశాల్లోను చేకూర్చుటకై అందరిలోనూ వ్యక్తిగత గౌరవమును, జాతీయ సమైక్యత అఖండతలను సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుటకై సత్యనిష్ఠ పూర్వకంగా తీర్మినించుకున్నామని ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యాంగ సవిధానమును 1949 నవంబర్ 27 ఏకగ్రీవంగా ఆమోదించుకుని, 1950 జనవరి 26 నుంచి భారత దేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు. రాజ్యాంగం దేశంలో నివశించే ప్రతి పౌరుడికి ప్రాథమిక, పౌర హక్కులను కల్పించిందని రాజ్యాంగం ఆవిర్భావం, విశిష్టతలను ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, మురళీ కృష్ణ, ఆయా విభాగాల రైల్వే ఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, నిల్వ కుమార్, కిశోర్‌కుమార్, తులసీరాం, కుందా ప్రదీప్‌బాబు, ప్రశాంత్‌కుమార్, బాలాజీ కిరణ్, మల్లికార్జున, సుదర్శన్‌రెడ్డి, గంగరాజు, రామస్వామి, పుష్పరాజు, శీతల్ బన్సల్, మురళీధర, కార్మిక సంఘాల ప్రతినిధులు మల్లికార్జున, రాజశేఖర్, అధిక సంఖ్యలో రైల్వే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుందా శీతాకాలం సినిమా పాటలు లాంచ్‌చేసిన జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్

**జగ్గయ్యపేట, నవంబర్ 28, ప్రభాతవార్త :** సత్యదేవ్, తమన్నా హీరో-హీరోయిన్లుగా నటించిన గుర్తుందా శీతాకాలం సినిమా పాటలను ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సోమవారం లాంచ్‌చేశారు. ఈ చిత్రం డిసెంబర్ 9న విడుదల కానుంది. పాటలను లాంచ్‌చేసిన అనంతరం చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఈ ప్రేమకథా చిత్రం ప్రతిఒక్కరి జీవితంలో సంభవించే సంఘనలను ప్రతిబింబిస్తుందన్నారు. అలాగే చిత్ర కథ కూడా అందరిని ఆలోచింపజేస్తుందని, యువత గుండెల్లో నిలిచిపోయే ప్రేమకావ్యంగా ఆకట్టుకుంటుందని భిప్రాపడ్డారు. సత్యదేవ్, తమన్నా, మేఘ ఆకాష్, సుహాసిని తదితర నటులు ఈచిత్రంలో అద్భుంగా తమ పాత్రలను పోషించారన్నారు. తనకు పాటలను లాంచ్‌చేసే అవకాశం కల్పించిన ప్రొడ్యూసర్ చింతపల్లి రామారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సినిమా హీరో సత్యదేవ్, హీరోయిన్ కావ్యశెట్టి, డైరెక్టర్ నాగశేఖర్, సంగీత దర్శకుడు కాలభైరవ తదితరులుపాల్గొన్నారు.

# ఎడ్జ్ డిటెక్టర్‌కు రూపకల్పన చేసిన 'న్యూటన్స్' విద్యార్థులు

**మాచర్ల, నవంబరు 28 ప్రభాతవార్త:** మాచర్ల మండలం అలుగురాజుపల్లిలోని న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల డిప్లొమా విద్యార్థులు ఎడ్జ్ డిటెక్టర్‌ను రూపొందించారు. సోమవారం దీనిపై వారు మాట్లాడారు. తమ ప్రాజెక్ట్ వర్కులో భాగంగా దీన్ని రూపొందించామన్నారు. ప్రధానంగా ఘాట్ రోడ్డులో ప్రమాదాల నివారణకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దీన్ని ఏ వాహనంలోనైనా అమర్చుకోవచ్చున్నారు. మలుపుల వద్ద వాహనం మార్జిన్ దాటుతుంటే ఈ యంత్రం ద్వారా వాహనం ఆటోమేటిక్ టర్న్ అవుతుందని చెప్పారు. ఈ యంత్రాన్ని రూపొందించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, సందీప్‌రెడ్డి, సీతారామిరెడ్డిలు అభినందించారు.




# ఎస్టీయూ రాష్ట్ర సాంస్కృతిక కమిటీ కన్వీనర్‌గా నరసింహారావు

**మాచర్ల, నవంబరు 28:** ఎస్టీయూ రాష్ట్ర సాంస్కృతిక కమిటి కన్వీనర్‌గా మాచర్ల మండలానికి చెందిన ఉపాధ్యాయుడు పల్నూరి నరసింహారావు ఎన్నికయ్యారు. ఈయనతోపాటు ప్రచార కమిటి కన్వీనర్‌గా కొమ్ము కిషోర్, సోషల్ మీడియా కమిటి మెంబర్‌గా బాలునాయక్ ఎన్నికైనట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగాధరబాబు తెలిపారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన ఉపాధ్యాయులు వారిని అభినందించారు.



# పురుగుమందు తాగి రైతు ఆత్మహత్య

**మాచర్ల క్రైం, నవంబరు 28 ప్రభాతవార్త:** ఆరుగాళం శ్రమించినా కాలం కలిసిరాలేదు. అకాల వర్షాలకు తోడు తెగుళ్లు సోకి పంట నాశనమైంది. ఈయేడాదైనా కలిసిరాకపోతుందా అని ఐదేళ్లుగా ఎదురుచూశాడు. అయినప్పటికీ నిరాశే మిగిలింది. ఈ యేడు కూడా పంట చేతికి రాకపోవడంతో బలవన్మరణానికి పాల్పడ్డాడు. పంటను కాపాడుతుందని తెచ్చిన పురుగుమందు ఆ రైతు ప్రాణం తీసింది. ఈ సంఘటన మాచర్ల మండలం రాయవరంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. రాయవరం గ్రామానికి చెందిన జగడాల మల్లికార్జునరావు (40) వ్యవసాయం చేస్తూ జీవిస్తుంటాడు. నాలుగేళ్లుగా గ్రామంలో రెండు ఎకరాలను కౌలుకు తీసుకొని సాగు చేశాడు. అయితే పంటలు సరిగా పండకపోవడంతో అప్పులపాలయ్యాడు. సుమారు రూ. 5 లక్షల దాకా అప్పులు పేరుకుపోయాయి. అప్పులు తీర్చే మార్గం కానరాకపోవడంతో సోమవారం తన ఇంట్లోనే పురుగుమందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతడ్ని కుటుంబసభ్యులు మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకురాగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇరువురు కుమార్తెలు ఉన్నారు.



# జ్యోతిరావుపూలే ఆశయాలను కొనసాగించాలి

**: టౌన్ సీఐ బాలకృష్ణ**

**మాచర్ల, నవంబరు 28 ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయాలను కొనసాగించాలని పట్టణ సీఐ బాలకృష్ణ అన్నారు. బీసీ సంఘం ఆధ్వర్యాన సోమవారం పట్టణంలో జ్యోతిరావుపూలే వర్థంతిని ఘనంగా నిర్వహించారు. పార్కు సెంటర్లోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన కృషిని మరవలేమన్నారు. యువత పూలేను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు డాక్టర్ సైదులు, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, శ్యాంసుందరాచారి, కాశీపతి తదితరులు పాల్గొన్నారు.



# వాహనం నుంచి మంటలు-దహనం

**: తృటిలో తప్పిన ప్రమాదం**

**విజయపురిసౌత్, నవంబరు 28 ప్రభాతవార్త:** ద్విచక్రవాహనంపై ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధం కాగా వాహన చోదకుడు తృటితో తప్పించుకొని ప్రాణాలతో బయటపడిన సంఘటన మండలంలోని బొయ్యారం వద్ద చోటుచేసుకుంది. బాధితుడి కథనం మేరకు.. మండలంలోని చింతలతండాకు చెందిన కేతావత్ తారాసింగ్ తన ది ్వచక్రవాహనం స్టార్టింగ్ సమస్య ఉండడంతో చూపించుకునేందుకు మాచర్ల పట్టణానికి వచ్చాడు. పట్టణంలోని ఓ ప్రముఖ షోరూంలో తన ద్విచక్ర వాహనాన్ని ఇచ్చి మరమ్మతులు చేయమన్నారు. ఇందుకు షోరూం ప్రతినిధులు రూ. 1500 వరకు తీసుకొని మరమ్మతులు చేశారు. తారాసింగ్ తిరిగి తన స్వగ్రామానికి బయలుదేరాడు. మండలంలోని తాళ్లపల్లి కుడి కాలువ కట్ట మీదుగా వస్తుండగా మధ్యలో మూడుసార్లు వాహనం నిలిచిపోయింది. కాగా జీవాలు ఎదురుగా రావడంతో వాహనం స్పీడ్ తగ్గించే ప్రయత్నం చేయగా మరోమారు బైకు ఆగిపోయింది. జీవాలు వెళ్లగానే తిరిగి బండిని స్టాట్ చేసేందుకు కిక్ కొట్టగా ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన తారాసింగ్ వాహనాన్ని వదిలి ముందుకు ఉరికి ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. తనకు న్యాయం చేయాలని బాధితుడు తారాసింగ్ కోరారు.



# అనారోగ్య కారణాలతో చైర్మన్ పదవికి రాజీనామా చేసిన దాచేపల్లి నగరపంచాయితీ చైర్మన్ మునగా రమాదేవి

**దాచేపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త:** దాచేపల్లి నగర పంచాయితీ ఏర్పడ్డ మొట్టమొదటి మహిళా చైర్మన్ మునగా రమాదేవి తన చైర్మన పదవికి తనపదవికి రాజీనామా వేసారని కమీషనర్ అనిశెట్టి శ్రీవిద్య సోమవారం తెలిపారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న చైర్మన్ మునగా రమాదేవి సోమవారం కౌన్సిల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి రాజీనామాను అందరూ ఆమోదం తెలిపియున్నారని వారు రాజీనామా చేయడం బాధకరమని, భగవంతుడు ఆమెను త్వరలో కోలుకోవాలని కోరుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న చైర్మన్ మునగా రమావేవిని శాసనసభ్యులు కాసుమహేష్‌రెడ్డి పరామర్శించడం జరిగింది.



# విద్యార్థులకు జగనన్న విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్ అందజేత

**పెదకూరపాడు, నవంబర్ 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గారపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గుంటూరు జిల్లా పరిషత్ వారిచే సరఫరా చేయబడిన జగనన్న విద్యాజ్యోతి (స్టడీ మెటీరియల్) ను వైకాపా నియోజకవర్గ నాయకులు కంకణాల శివాజీ, మండల విద్యాశాఖాధికారి ఏకుల ప్రసాదరావు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులగుటకు, మంచి మార్కులు పొందుటకు ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పదవ తరగతి విద్యార్థులకు అదనంగా స్టడీ అవర్స్ నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులు వి.చంద్రశేఖరరావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ కె.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి కరాటే పోటీలలో పతకాలు సాధించిన మదర్ థెరిస్సా విద్యార్థులు

**దాచేపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త:** 27వ తేదిన హైదరాబాదునందు సమన్ సుటోకాన్ స్పోర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలలో మదర్ థెరిస్సా ఇంగ్లీస్ మీడియం, జె.పి గ్రూప్ దాచేపల్లి స్కాలర్స్ విద్యర్డులు 3బంగారు, 3రజిత, ఆరు కాంస్య పతకాలు సాధించారు. ఈ పోటీలకు ముఖ్య అతిధులుగా యాక్టర్ సుమన్ తల్వార్ మరియు నర్రా లక్ష్మీ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు. మదర్ థెరిస్సాకు చెందని విద్యార్డులు జూనియర్ విభాగంలో గుండా ధన్వంతరి, ఏ.సాయికిషోర్, కె.గౌతం, పి.గౌతమ్, జి.రామ్‌చరణ్, యస్‌కే.యండి, సాజిద్‌లు, సీనియర్ కటాష్ విభాగంలో వి.మహేష్, కె.అవినాష్, బి.రాజేష్, పి.వివేక్, యల్.వి.గణేష్, కె.కార్తీక్, కె.సాయిగిరిధర్‌లు బంగారు పతకాలు సాధించారు. విజేతలైన విరిని పాఠశాల యాజమాన్యం, ఏ.నవకుమార్, ఏ.చంద్రశేఖర్, కారాటే కోచ్ జి.మల్లిఖార్జునరావు, కె.సతీష్‌కుమార్, మరియు విద్యార్డుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# అంగన్‌వాడీ చిన్నారులను పరీక్షించిన డాక్టర్ చైతన్య

**పెదకూరపాడు, నవంబర్ 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎనిమిదవ అంగన్‌వాడీ సెంటర్‌ను 108 సిబ్బంది డాక్టర్ లిఖిత, సి.హెచ్.డాక్టర్ చైతన్యలు సోమవారం అంగన్‌వాడీ చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అందిస్తున్న ఆహారాన్ని రుచి చూశారు. చిన్నారులకు ప్రతి రోజూ గుడ్డుతో పాటు పాలు అందించాలని, ఆకుకూరలతో ఆహారం పెట్టాలని డాక్టతర్ చైతన్య అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త స్రవంతి, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.



# దాయాదుల మధ్య వర్గ పోరు...ఇద్దరికీ తీవ్ర గాయాలు

**బెల్లంకొండ, నవంబర్ 28 ప్రభాతవార్త :** ఇరువురి దాయాదుల మధ్య గొడవ తీవ్ర రూపం దాల్చి ఓ ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలోని చంద్రాజుపాలెం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్.ఐ. ఎల్.సుధీర్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొడవటి జ్యోతి, కొడవటి రమేష్, కొడవటి శశి ముగ్గురు క్రీమ్ బండ్లు వేసుకొని ఐస్ క్రీమ్ వ్యాపారం చేస్తున్నారు. ఈ క్రమంలో రోజు ఐస్‌క్రీమ్ బండి తో ఐస్‌క్రీమ్ అమ్ముకోవడానికి వెళ్తున్నప్పుడల్లా కొడవటి రమేస్ పెదనాన్న అయిన కొడవటి గంగులు ప్రతి రోజు వీరిని చూస్తూ రకరకాలుగా కామెంట్ చేస్తూ అసభ్యకరంగా మాట్లాడుతుంటే ఎందుకు మా గురించి అలా మాట్లాడతావు అని అడగటానికి వెళ్ళిన రమేష్, జ్యోతిలపై కొడవటి సాగర్, కొడవటి సురేష్, కొడవటి భూషణం ముగ్గురు కలిసి ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేసి గాయపరచగా కొడవటి జ్యోతికి తలపై తీవ్ర గాయం కాగా రమేష్‌కు తలపై, వీపు భాగాన గాయాలయ్యాయి. గాయపరిచిన ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. సుధీర్‌బాబు తెలిపారు.

# మహాత్మ జ్యోతిరావుపూలే 132వ వర్ధంతి

**అచ్చంపేట, నవంబర్ 28 ప్రభాతవార్త :** మహాత్మ జ్యోతిరావుపూలే 132వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం అంబేద్కర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జ్యోతిరావుపూలే చిత్రపటానికి ట్రస్ట్ చైర్మన్, వైకాపా మండల అధ్యక్షులు చిలుకా చంద్రయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సరిగ్గా 132 సంవత్సరాల క్రితమే సమాజంలో ఉన్నటువంటి బలహీనతలను, అంటరానితనానికి వ్యతిరేకంగా పని చేసి సమాజాన్ని ముందుకు నడిపించినటువంటి మహనీయుడు మహాత్మ జ్యోతిరావుపూలే అని కొనియాడారు. సమాజంలోని కుల వ్యవస్థను, అట్టడుగు పొరల్లో ఉన్న ప్రజానీకాన్ని ముందుకు నడిపించేందుకు పాఠశాలలు స్థాపించి మహిళల విద్యాభివృద్ధికి జీవితాంతం పాటుపడిన మహనీయుడు పూలే అని అన్నారు. ఆనాడు బ్రాహ్మణిజానికి వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుక్య రజిని కృష్ణ నాయక్, సికా నరసింహారావు, తిరువాయిపాటి ఆంజనేయులు సలికేటి సింహరాయలు, సందెపు సంసోన్, ఇమ్మానుయేలు, వేమవరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలేకు ఘననివాళి

**సత్తెనపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్రాన్‌రాజ్‌పాల్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే 132వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తాలూకా సెంటర్‌లోని ఆయన విగ్రహానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుక్క చంద్రపాల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా పూలే జీవిత చరిత్రని, ఆశయాలని ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు దాసరి జ్రాన్‌రాజ్‌పాల్ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి పోరాట యోధులు మహాత్మ జ్యోతిరావుపూలే అని అన్నారు. ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే కూడా ఆయన అడుగుజాడల్లో నడిచి భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి కార్యదర్శి మాదంశెట్టి వేద్రాద్రి, తుమ్మలగుంట్ల రామకృష్ణ, ఏఐటియుసి అధ్యక్షులు కంభాల శ్రీనివాసరావు, సేవాదళ్ నాయకులు సిద్ధల మోహన్‌రావు, ముప్పాళ్ళ మండలం నాయకులు కోట ఆనంద్, జెట్టి శేఖర్‌బాబు, అంబేద్కర్, యువజన సంఘం నాయకులు జిల్లెల పాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



# 'తోపుదుర్తి' నోరు అదుపులో పెట్టుకోవాలి

**: తెదేపా నేతల హెచ్చరిక**

**సత్తెనపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త :** తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లపై తోపుదుర్తి చంద్రశేఖరరెడ్డి చేసిన వ్యాఖ్యలను టిడిపి నాయకులు సోమవారం తీవ్రంగా ఖండించారు. చంద్రబాబునాయుడు పర్యటనకు వస్తున్న అపూర్వ ప్రజా ఆదరణ చూసి, నారా లోకేష్ సుదీర్ఘ పాదయాత్ర చూసి వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డితో సహా పార్టీ మొత్తం గజగజా వణుకుతుందన్నారు. పరిటాల రవి హత్య వెనుక వై.ఎస్.జగన్ హస్తం ఉందని నిందు




అసెంబ్లీలో టిడిపి నాయకులు అడిగిన ప్రశ్నకు సమాధానాన్ని దాటవేయమని ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న వై.ఎస్.రాజశేఖరరెడ్డి సభాపతిగా ఉన్న నల్లారి కిరణ్‌కుమార్‌తో చెప్పారని చెప్పినమాట తోపుదుర్తి వ్యాఖ్యలతో స్పష్టమైందని ఆరోపించారు. పరిటాల హత్య వెనుక, ఆ హత్యతో సంబంధం ఉన్న అందరిని హత్య చేయించింది నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రోత్సాహంతోనే నేటి ముఖ్యమంత్ర వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేయించినట్లు తోపుదుర్తి వ్యాఖ్యలతో రా ష్ట్ర ప్రజానీకానికి అర్థమయ్యిందన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించడమే వైకాపా ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధిచెప్తారని టిడిపి నాయకులు హెచ్చరించారు. సమావేశంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద్ద కరిముల్లా, జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకటకోటయ్య, సత్తెనపల్లి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వరరావు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.అబ్దుల్లా, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మాజీ డైరెక్టర్ రాంబో బుడే, షేక్.ముస్తఫా, బందారు నాగరాజు, షేక్.టైలర్ సైదా, దేవళ్ళ జగన్నాధం, షేక్.నాగులు, నూర్‌బాషా సైదులు, షేక్.మీరాహుస్సేన్, కొమ్మినేని సాంబయ్య, పురుషోత్తం నాయక్, గాలి ఆంజనేయులు, నూర్‌బాషా భాష, షేక్.లాలబుడే తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల సమగ్ర అభివృద్ధికి కృషి: మంత్రి 'అంబటి'

**- 'గడప-గడపకు మన ప్రభుత్వం'లో 340 కుటుంబాలతో మాటామంతీ**

**సత్తెనపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త :** అన్ని వర్గాల సంక్షేమంతో పాటు పల్లెలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. వెన్నాదేవిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను అందించారు. సోమవారం ఆయన 340 కుటుంబాలను సందర్శించారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్ల సేవలను ఆరా తీశారు. కాపు నేస్తం అందుతుందా, అమ్మఒడి మీ ఖాతాలో జమ అయ్యిందా, పెన్షన్ వస్తుందా, సకాలంలో వాలంటీర్లు సేవలందిస్తున్నారా, సచివాలయ వ్యవస్థ ఎలా ఉంది, గ్రామంలో మీకు ఏమైనా పనులు కావాలా అని అడిగి తెలుసుకొని వారి సమస్యలను తక్షణం పరిష్కరిస్తున్నారు. స్థానికుల నుంచి సి.సి.రోడ్లు, విద్యుత్ స్తంభాలు, మరుగు కాల్వల నిర్మాణానికి వినతులు రాగా సచివాలయానికి వచ్చే రూ.20 లక్షల నిధులతో గ్రామంలో శాశ్వతవనరుల కల్పన, సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులు నిర్వహిస్తామన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టి కృషితో గ్రామ అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక నిధి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సచివాలయానికి ఇస్తున్న రూ.20 లక్షలతో శాశ్వత అభివృద్ధి పనులు, వసతుల కల్పనకు అంచనాలు వేయిస్తున్నామని ఆయన అన్నారు. కార ్యక్రమంలో రూరల్ పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా రైతు సలహా మండలి సభ్యులు కళ్ళెం విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ చెరుకూరి వన్నూరు, ఎంపిటిసి సభ్యురాలు నిత్యా ప్రియదర్శిని, గొడుగుల సుబాఋబరావు, మాదంశెట్టి వేద్రాద్రి, రవి, ఎంపిడిఓ సత్యనారాయణ, పలుశాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# 'ఆరోగ్యశ్రీ 'ద్వారా మరో అరుదైన శస్త్రచికిత్స

**- 'ఆరోగ్యశ్రీ' పేదలపాలిట వరం :వైద్యులు రాజమోహన్‌రెడ్డి, గీతా హాసంతి**

**సత్తెనపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త :** ఆరు నెలలుగా తొంటి నొప్పితో ఇబ్బంది పడుతూ పలు ఆస్పత్రుల చుట్టూ తిరిగి వైద్యం చేయాలంటే తొంటి మార్పిడి జరగాలని, దానికి లక్షలు ఖర్చు అవుతుందని తెలుసుకున్న చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన రాములమ్మ అనే వృద్ధురాలికి సత్తెనపల్లిలో ఉచితంగా తొంటి మార్పిడి చేశామని గీతా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు రాజమోహన్‌రెడ్డి, గీతా హాసంతిలు అన్నారు. సోమవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ కింద వైద్య చికిత్సల సంఖ్యను 3255 కి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారని వాటిల్లో ఈ తొంటి మార్పిడి చికిత్స కూడా ఉందన్నారు. దరఖాస్తు చేసిన 24 గంటల్లో అనుమతి వచ్చిందని తెలిపారు. దీంతో రూ.2 లక్షలకు పైగా ఖర్చు అయ్యే వైద్యాన్ని రాములమ్మకు ఉచితంగా సర్జరీ చేశామని ఇది పల్నాడులో ఆరోగ్యశ్రీ కింద చేసిన మొట్టమొదటి కేసుగా అభిప్రాయపడ్డారు. ఆరోగ్యశ్రీ పథకం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. అన్ని రకాల ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ కింద తమ ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్నామని, పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యశ్రీ పథకం పేద ప్రజలకు ఒక వరం అంటూ కొనియాడారు.



# పాటిబండ్లలో తెదేపా పార్టీ బలోపేతానికి కృషి చేయండి

**పెదకూరపాడు, నవంబర్ 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాటిబండ్ల గ్రామంలో బూత్ లెవల్ కమిటీ సమావేశం మండల అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటిబండ్ల గ్రామంలో తెదేపా బలోపేతానికి వార్డు స్థాయి నుంచి కమిటీ సభ్యులు పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామ్‌గోపాల్‌రావు, మద్దిరాల గంగాధర్, షేక్.ముంతాజ్, గంగినేని లీలావతి, షేక్.అజుముల్లా, వడ్లమూడి అప్పారావు, భాష్యం ఆంజనేయులు, పాటిబండ్ల శివమ్మ, నెల్లూరి మల్లికార్జునరావు, మక్కెన సాగర్, మద్దినేని సత్యం, జారాత్నం, పాటిబండ్ల బాలయ్య, కోరంపల్లి నరేంద్ర, రమేష్, శేఖర్, క్రీస్తు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# బైక్ దొంగ అరెస్ట్...ఐదు బైకులు స్వాధీనం

**అమరావతి, నవంబర్ 28 ప్రభాతవార్త :** బైకుల చోరీలకు పాల్పడుతున్న యువకుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి ఐదు బైకులను సర్కిల్ కేంద్రమైన అమరావతిలో సోమవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ. పి.కోటేశ్వరరావు తెలియజేశారు. ఎస్.ఐ.తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన అమరావతికి చెందిన యువకుడు చౌటుపల్లి కార్తీక్ దొంగతనాలతో జీవనం సాగిస్తున్నాడు. అమరావతిలో బైకుల దొంగతనాలపై బాధితుల ఫిర్యాదు మేరకు సోమవారం పోలీసులు కార్తీక్ ని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ.2.76 లక్షల విలువ చేసే బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కార్తీక్‌ను రిమాండ్ నిమిత్తం సత్తెనపల్లి కోర్టులో హాజరు పరిచారు. అమరావతి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో విఓఏలకు సమావేశం

**రాజుపాలెం, నవంబర్ 28 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెంలోని మండల సమాఖ్య కార్యాలయంలో స్థానిక ఏడి పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో విఓఏలకు సమావేశం జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని వైఎస్సార్ చేయూత లబ్దిదారులలో వాలంటీర్ ద్వారా ఆప్షన్ పశువులు కావాలని అడిగిన వారికి గ్రామాలలో విఓఏలు, పశు సంవర్ధకశాఖ సిబ్బందితో జాయింట్‌గా వెరిఫికేషన్ చేయవలసిందిగా తెలిపారు. వారు గ్రూపులోని వారైతే వారి అర్హతను బట్టి లోన్ బ్యాంక్ నుండి ఇప్పించే ఏర్పాటు చేయబడునన్నారు. మొక్కపాడు డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. కావలసిన దరఖాస్తులు అందించారు. ఈ సమావేశంలో వైయస్ఆర్ క్రాంతి పథకం సిబ్బంది, ఏపిఎం సునీత, సిసిలు హరిప్రసాద్, బాజీ, విఓఏలు స్వప్న, శివలక్ష్మి, సచివాలయం, పశు సంవర్ధకశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడాకారులకు అభినందనలు

**రాజుపాలెం, నవంబర్ 28 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజుపాలెం నుండి బాలుర క్రీడాకారులు 6 మంది రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడమే కాకుండా విజయవాడలోని సెయింట్ మేరీస్ స్టెల్లా కళాశాల నందు ఈ నెల 26 నుండి 27 వరకు జరిగిన అంతర జిల్లాల నెట్‌బాల్ క్రీడా పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి సర్టిఫికెట్స్ పొందడం జరిగింది. గెలుపొందిన వారిలో చేవూరు గోపి, వాసా యశ్వంత్, పెమ్మా చరణ్‌తేజ, కుర్రా వెంకటేష్, గోసంగి యశ్వంత్, తోట ఉదయ్ ఈశ్వర్‌లు ఉన్నారు. విజేతలను రాజుపాలెం విద్యాకమిటీ ఛైర్మన్ చొక్కా రాంబాబు అభినందించారు. వీరంతా ఈ స్థాయికి రావడానికి ఎంతో కష్టపడి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు డి.నాగరాజుని, ప్రధానోపాధ్యాయిని ఇ.అరుణశ్రీలను విద్యా కమిటీ ఛైర్మన్ చొక్కా రాంబాబు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను చదువుతో పాటు క్రీడలలో కూడా ఎంతో ఉన్నత స్థాయికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులిబండ్ల అశోక్, పాలవాయి ఆదినారాయణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## భారత ఒలింపిక్స్ అసోసియేషన్
# తొలిమహిళా అధ్యక్షురాలిగా పిటిఉష!



**న్యూఢిల్లీ:** పరుగులరాణి పిటి ఉషకు అరుదైన గౌరవం దక్కింది. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఆమె బాధ్యతలుచేపడుతున్నారు. 95 ఏళ్ల ఐఒఎ చరిత్రలో ఓమహిళ అధ్యక్షపదవిని చేపట్టడం ఇదే తొలిసారి. జాతీయ ఒలింపిక్ సంఘం హెడ్‌గా వ్యవహరిస్తున్న తొలి ఒలింపియన్ అంతర్జాతీయ పతకాలుసాధించిన క్రీడాకారిణిగాను ఉష రికార్డు సృష్టించారు. ఐఒఎ అధ్యక్షపదవికి వచ్చేనెల 10న ఎన్నికలు జరగనుండగా 58 ఏళ్ల ఉషమాత్రమే నామినేషన్ దాఖలుచేసారు. శుక్ర శనివారాల్లో అధ్యక్షపదవి కోసం ఎవరూ నామినేషన్ దాఖలుచేయలేదని రిటర్నింగ్ అధికారి ఉమేష్‌సిన్హా తెలిపారు. ఆఫీస్ బేరర్ల పోస్టులకోసం 24 నామినేషన్లు వచ్చాయి. దీనితో ఉషనే ఏకగ్రీవంగా ఎన్నిక అవుతున్నారు. మేరీకోమ్ నేతృత్వంలోని ఐఒఎ అథ్లెటిక్స్ కమిషన్ ఎంపికచేసిన ఎనిమిది మంది స్పోర్ట్స్‌పర్సన్స్ ఆఫ్ ఔట్‌స్టాండింగ్‌మెరిట్‌లో ఉష ఒకరు.

లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో సెకన్లో వందోవతు తేడాతో కాంస్యపతకం గెలిచే ఛాన్స్‌మిస్ అయిన ఉష ఐఒయ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల సీనియర్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గోల్డెన్ గర్ల్ పిటి ఉషకు అభినందనలు, ప్రఖ్యాత ఐఒఎ ఆఫీస్‌బేరర్లుగా ఎన్నికవుతున్న దేశక్రీడా హీరోలకు అభినందనలు, దేశం వాళ్లనుచూసి గర్విస్తోంది అని క్రీడా న్యాయ శాఖమంత్రి కిరణ్‌రిజిజు ట్వీట్‌చేసారు. పయ్యోలి ఎక్స్‌ప్రెస్‌గా ఫాన్స్ పిలిచే ఉషను ఈ ఏడాది జులైలో బిజెపిరాజ్యసభకు నామినేట్‌చేసింది. 2000వ సంవత్సరంలో ఆమె అథ్లెటిక్స్‌నుంచి రిటైర్ అయ్యారు. ఆసియా క్రీడల్లో 11 పతకాలు సాధించిన ఉష, 1986లో సియోల్‌లో జరిగిన ఆసియా క్రీడల్లోనే నాలుగుపతకాలు సాధించారు. 1983నుంచి 1998 వరకూ ఆసియన్ ఛాంపియన్‌షిప్‌లో 14 స్వర్ణాలుసహా 23 పతకాలను ఉష గెలుచుకున్నారు.

ఉష పూర్తిపేరు పిల్లవుల్లకాండి తెకేప్రరంబిల్ ఉష. కేరళలోని కోజికోడ్‌సమీపంలో కుట్టాలిలో 1964 జూన్ 24న ఉషజన్మించింది. 1977లో ఒఎం నంబియార్ అనే స్పోర్ట్స్‌కోచ్ ఉషను గుర్తించారు. బక్కపలచగా ఉండి వేగంగా నడిచే ఆమె మంచి స్ప్రింటర్ అవుతుందని భావిం చిన ఆయన కోచింగ్ ఇవ్వడంప్రారంభించారు. 1982లో ఢిల్లీలోనిర్వహించిన ఏసియన్ గేమ్స్‌లో 100 మీటర్ల 200మీటర్ల విభాగాల్లో ఉష రజత పతకాలుసాధించారు. సిఐఎస్‌ఎఫ్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసే వి.శ్రీనివాసన్‌ను ఉష 1991లో వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడున్నాడు.





# ఒకే ఓవర్‌లో ఏడు సిక్స్‌లు
## ధోనీయే నాకు స్ఫూర్తి: రుతురాజ్ గైక్వాడ్

**కాన్పూర్:** 'లిస్ట్:ఎ' క్రికెట్‌లో ఒకే ఓవర్‌లో ఏడు సిక్స్‌లు బాదిన తొలి బ్యాటర్‌గా రుతురాజ్‌గైక్వాడ్ రికార్డు సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీలోభాగంగా ఉత్తరప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈమహారాష్ట్ర బ్యాటర్ 159 బంతుల్లో 220 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 109 బంతుల్లో సెంచరీచేసిన రుతురాజ్ 138 బంతుల్లో 150 పరుగులుపూర్తిచేసాడు. 49వ ఓవర్‌కు ముందు 147 బంతుల్లో 165 పరుగులతో నిలిచిన గైక్వాడ్ అసాధారణ రీతిలో బ్యాటింగ్‌చివరివరకూ 220 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అంటే 40 బంతుల్లో 120 పరుగులు రాబట్టాడు. ఐపిఎల్‌లో సిఎస్కే తరపున ఆడిన రుతురాజ్ ధోనీనుంచి తానెంతో నేర్చుకున్నట్లు చెప్పాడు. జట్టు గెలుస్తున్నప్పుడు అతిగా స్పందించకపోవడం, భావోద్వేగాలనను నియంత్రించుకుని న్యూట్రల్‌గా ఉండటాన్ని చెన్నై సూపర్‌కింగ్ ఆడేసమయంలో ధోనీనుంచే నేర్చుకున్నట్లు తెలిపాడు. ఆకాశ్‌చోప్రా ఛానల్‌లో మాట్లాడిన గైక్వాడ్ జట్టు ఓడినా సరే డ్రెస్సింగ్‌రూమ్‌లో ధోనీ సానుకూల ధృక్పథం నింపేందుకు యత్నించేవాడన్నాడు.

ధోనీ సపోర్టుతో క్లిష్టపరిస్థితుల్లోనూ జట్టు ఏకతాడిపై ఉండేదని, టీమ్ స్పిరిట్‌పెరగడానికి మహీసాయం అమూల్యమని రుతురాజ్ వెల్లడించాడు. మ్యాచ్ ఓడిన తర్వాతప్రతి ఒక్కరూ 15 నిమిషాలపాటు సైలెంట్ అయిపోయేవారు. కానీ మహీభాయ్‌ప్రెజంటేషన్‌నుంచి తిరిగొచ్చాక మమ్మల్ని సౌకర్యవంతంగాఉంచేడాడని, రిలాక్స్ బాయ్స్ ఇలా జరుగుతుందనేవాడని అన్నాడు. గెలిచినా ఓడినా జట్టు స్ఫూర్తి ఒకేలా ఉండేలా ధోనీచూసేవాడన్నాడు. ధోనీ వైఖరి తనను ఎంతో ఇంప్రెస్‌చేసిందని రుతురాజ్ అన్నాడు. ఓటమివస్తే టీమ్ లోనే రకరకాల గ్రూప్‌లుంటాయి కానీ సిఎస్కేలో కింగ్ ధోనీ అలా జరగనీయలేదన్నాడు. మ్యాచ్ తర్వాత ధోనీ సమావేశాలు కూడా తక్కువసేపే ఉంటాయని, రెండులేదా మూడునిమిషాలు మాత్రమే ఉంటుందని, డిన్నర్‌ప్లాన్ ఉంది కాబట్టి అంతా రెడీ అయి వచ్చేయండి అని ధోనీ మాతో చెప్పేవాడని, సిఎస్కే ప్రతిసారి గెలవడం సాధ్యం కాదని మాకు అర్థం అయ్యేలా చెప్పేవాడన్నాడు.

# బిసిసిఐ మీటింగ్‌కోసం రోహిత్, ద్రవిడ్‌లకు పిలుపు



**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్‌లను బిసిసిఐ ప్రత్యేక సమావేశానికి రావాలనికోరింది. డిసెంబరు ఒకటిన బంగ్లాదేశ్ పర్యటనకు భారత జట్టు బయలుదేరి వెళ్లనుంది. ఈలోపే రోహిత్‌ద్రావిడ్‌తో బోర్డుపెద్దలు మాట్లాడనున్నారు. వారిద్దరితోపాటు మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీతోను చర్చలు జరుపుతారు. ముంబయిలో జరిగే సమావేశానికి సెలక్షన్‌కమిటీ బాధ్యతలనుంచి తప్పుకుంటున్న సెలక్టర్లుకూడా హాజరుకానున్నారు. టి20 ప్రపంచకప్‌లో భారత జట్టుప్రదర్శనపై ఈ భేటీలో రివ్యూ నిర్వహిస్తారు. టి20లు వన్డేలు, టెస్టులకు వేర్వేరు కెప్టెన్లు, కోచ్‌ల నియామకం అంశంకూడా చర్చకురానుంది. భారత జట్టు టి20 ప్రపంచకప్ ఫైనల్‌చేరలేకపోవడంతో బిసిసిఐ ముందు చేతన్‌శర్మ ఆధ్వర్యంలోని సెలక్షన్‌కమిటీపై వేటువేసింది. పొట్టిఫార్మాట్‌లో హార్థిక్ పాండ్యను కెప్టెన్‌గా నియ మించాలని, ఆఫార్మాట్‌లోకోచింగ్ బాధ్యతలను ధోనీకి అప్పగించాలని బిసిసిఐ భావిస్తోంది. మీటింగ్ జరుగుతుంది. ఎప్పుడో చెప్పలేను. బంగ్లాదేశ్‌కు బయలుదేరి వెళ్లేముందు రోహిత్ రాహుల్‌ను కలుస్తాం. కొన్ని అంశాలు చర్చించాల్సి ఉంది. రివ్యూలాంటిదేం లేదు. వచ్చే వరల్డ్‌కప్‌కోసం ప్లాన్‌చేసుకోవాలి. మనకు ఎలాంటి మార్పులు కావాలో రోహిత్,రాహుల్ ఇద్దరికీ తెలుసు. స్ప్లిట్ కెప్టెన్సీ, కోచ్‌కోసం కోచ్; కెప్టెన్‌తో పాటు సెలక్టర్లతోకలిసి సమావేశం ఏర్పాటుచేసి ఓనిర్ణయానికి వస్తామని బిసిసిఐ అధికారులు చెపుతున్నారు. ఈసారి బిసిసిఐ సమావేశంలో టి20 జట్టుకోసం ప్రత్యేకంగా కోచ్; స్ప్లిట్ కెప్టెన్సీ, టి20ల్లో కెప్టెన్సీనుంచి తప్పుకోవాలని రోహిత్‌ను కోరే ఛాన్స్ లేకపోలేదు.

# జట్టు ఓటమితో బెల్జియంలో ఫాన్స్ అల్లర్లు!



**దోహా:** ప్రపంచకప్‌లో తమజట్టు ఓడిపోయిందని బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో ఘర్షణలు పెద్ద ఎత్తున చోటుచేసుకున్నాయి. ఆజట్టు ఫిఫా వరల్డ్‌కప్‌లో మొరాకో చేతిలో ఓటమి పాలయింది. ఈ ఓటమిని జీర్ణించుకోలేని బెల్జియం అభిమానులు పెద్ద ఎత్తున అల్లర్లకు దిగారు. ఒక కారు, రెండు ఎలక్ట్రిక్‌బైకులకు నిప్పు పెట్టారు. సాయంత్రం ఏడుగంటలకు పరిస్థితి అదుపులోకి వచ్చిందని పోలీసులు తెలిపారు. పోలీసు పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తూ ఎక్కడా గుంపులు కట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పలువురి నిరసనకారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒక జర్నలిస్టుసహా పలువురికి గాయాలయ్యాయి. కర్రలు, ఇతర ఆయుధాలతో వీధుల్లోకి వచ్చిన ప్రజలు వాహనాలకు నిప్పుపెట్టారని అతికష్టం మీద పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారని తెలుస్తోంది. ప్రపంచకప్ గ్రూప్ ఎఫ్‌లో భాగంగా బెల్జియం, మొరాకో తలపడ్డాయి. ఈమ్యాచ్‌లో ఎవరూ కూడా మొరాకో విజయం సాధిస్తుందని అనుకోలేదు. అయితే ఈప్రపంచకప్ ఆరంభంలోనే పలు సంచనలనాలు నమోదయిన సంగతి తెలిసిందే. ఇదే విరుసలో మొరాకోకూడా బెల్జియంను 2:0తో ఓడించింది. ఆట మొదటినుంచి మొరాకోజట్టు ఎటాకింగ్ గేమ్ ఆడింది. ఫస్టాఫ్‌లో ఎలాంటి గోల్స్ నమోదుకాలేదు. అయితే సెకండాఫ్‌లో మరింత చెలరేగిన మొరాకోజట్టు దూకుడుపెంచింది. రెండుగోల్స్ సాధించి బెల్జియంను ఆత్మరక్షణలో పడేసింది. ప్రత్యర్థిపై బెల్జియం జట్టు ఒక్కగోల్‌కూడా చెయ్యలేకపోయింది. దీనితో బెల్జియం ఓటమి మూటగట్టుకుంది. ఫిఫా ప్రపంచకప్‌ల చరిత్రలోనే మొరాకోకు ఇది కేవలం మూడో విజయమే కావడం గమనార్హం.

# ఫిఫా టోర్నీనుంచి కెనడా నిష్క్రమణ

**దోహా:** ఖతార్‌వేదికగాజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్‌నుంచి మరోజట్టు నిష్క్రమించింది. ఆతిథ్యజట్టు ఖతార్ సెనెగల్‌చేతిలో ఓటమి పాలయి ఇంటిదారిపట్టింది. ఇపుడు కెనడా కూడా అదేబాటలో ఉంది. క్రోయేషియాతో జరిగిన మ్యాచ్‌లో తేలిపోయిన కెనడా 4:1 తేడాతో ఓటమిపాలై వరల్డ్‌కప్‌నుంచి ఎలిమినేట్ అయిపోయింది. ఈ మ్యాచ్‌లో కెనడాకు అదిరే ఆరంభం లభించినప్పటికీ ఆధిక్యం కాపాడుకోలేకపోయింది. గత మ్యాచ్‌లో బెల్జియం చేతిలో 1:0తేడాతో ఓడిన కెనడా జట్టు ఎంతో పట్టుదలతో కనిపించింది. మొరాకోతో మ్యాచ్‌ను డ్రాచేసుకున్న క్రోయేషియాకూడా గెలుపుకోసంకృషిచేస్తోంది. ఈక్రమంలోనే మ్యాచ్‌మొదలైన వెంటనే దూకుడుగాఉన్న కెనడా 70 సెకన్లలోనే తొలిగోల్‌చేసింది. ప్రపంచకప్‌లో మ్యాచ్ మొదలైన తర్వాత అత్యంత వేగంగా గోల్‌చేసిన జట్టుగా కెనడా నిలిచింది. అయితే తొలిగోల్‌షాక్‌నుంచి తేరుకున్న క్రోయేషియా బలంగాకట్టడిచేసింది. 36వ నిమిషంలో తొలిగోల్‌చేసింది. 44వ నిమిషంలో క్రోయేషియా ప్లేయర్ మార్కో లివాజా మరోగోల్‌చేసాడు. దీనితో ఫస్టాఫ్‌ను 2:1 ఆధిక్యంతో ముగిచింది. సెకండాఫ్‌కూడా క్రోయేషియా దూకుడుపెంచింది. మరో రెండు గోల్స్‌చేసింది. ఆటచివరికి 4:1 తేడాతో కెనడా ఓటమిపాలయింది. దీనితో ప్రపంచకప్‌నుంచి నిష్క్రమించిన రెండోజట్టుగా కెనడా నమోదయింది.

# ఒక్కో వ్యాపారాన్ని మూసేస్తున్న అమెజాన్

**వాషింగ్టన్, నవంబరు 28:** ప్రపంచంలోనే అతిపెద్ద ఇ-కామర్స్ వ్యాపార సంస్థల్లో ఒకటైన అమెజాన్ ఇటీవల వరుసగా తన వ్యాపారాలను మూసివేస్తోంది. మన దేశంలో అమెజాన్‌డాట్‌కామ్ కేవలం వారం రోజుల వ్యవధిలో తన మూడవ వ్యాపారాన్ని మూసివేసింది కంపెనీ. తాజాగా ఇ-కామర్స్ దిగ్గజం దేశంలో ఖర్చులను తగ్గించుకోవడం కష్టతరంగా మారటంతో మరో వ్యాపారానికి ఫుల్ స్టాప్ పెట్టేసింది. హోల్‌సేల్ ఇ-కామర్స్ వెబ్‌సైట్ అమెజాన్ డిస్ట్రిబ్యూషన్‌ను నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. అమెజాన్ డిస్ట్రిబ్యూషన్ తాజా నిర్ణయం వల్ల కర్ణాటకలోని బెంగళూరు, మైసూర్, హుబ్లీ నగరాల చుట్టుపక్కల ప్రాంతాల్లోని దుకాణాలకు డిస్ట్రిబ్యూషన్ సేవలను నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న కస్టమర్లు, భాగస్వాములను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని దశలవారీగా నిలిపివేస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. దేశంలో కిరాణా, కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్ బి2బి ఆఫర్ల వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టడాన్ని కొనసాగించనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. అమిత్ అగర్వాల్ నేతృత్వంలోని అమెజాన్ ఇండియా దాదాపు దశాబ్దపు కార్యకలాపాల్లో లాభదాయకతను పొందడం చాలా కష్టమైంది. భారత దేశంలో అమెజాన్ ఇప్పటివరకు 6.5 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టబడింది. అయితే లాభదాయకత అస్పష్టంగానే ఉండడంతో ఇటీవల సంచనల నిర్ణయాలు తీసుకుంటోంది.



వేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. నవంబరు 24న అమెజాన్ అకాడమీని, నవంబరు 25న అమెజాన్ ఫుడ్‌ను నిలిపి

# ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, నవంబరు 28:** అంతర్జాతీయ సానుకూల సంకేతాల ప్రభావంతో గతవారం స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. అదే ధోరణి ఈ వారం ప్రారంభమైన సోమవారం కూడా కనబరచాయి. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గడం, ప్రధాన కంపెనీల షేర్ల పుంజుకోవడం కూడా సూచీలకు కలిసొచ్చింది. దీంతో సూచీలు జీవితకాల గరిష్టాలకు చేరాయి. చైనాలో జీరో కోవిడ్ పాలసీకి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల కారణంగా ఆసియా షేర్లు సోమవారం ఉదయం స్తబ్ధుగా ప్రారంభమయ్యాయి. దీంతో మన సూచీలు కూడా స్వల్ప నష్టాలతో ప్రారంభమయ్యాయి. కాసేపటికే కోలుకున్నాయి. చైనాను కోవిడ్ పట్టిపీడిస్తున్న వేళ ఆ దేశ చమురు దిగుమతులు తగ్గే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గాయి. బ్యారెల్ క్రూడాయిల్ 2 డాలర్ల మేర క్షీణించడంతో దేశీయ సూచీలకు కలిసొచ్చే అంశంగా మారింది. దిగుమతులపై ప్రధానంగా ఆధారపడే మన దేశానికి ఇది ప్రయోజనం కలిగించే అంశంగా మారడంతో దేశీయ మార్కెట్లపై ఇన్వెస్టర్లలో సానుకూలత ఏర్పడింది. అంతర్జాతీయంగా బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 3.11 శాతం క్షీణించి 81.03 వద్ద ట్రేడయింది. ఉదయం సెన్సెక్స్ 62.077 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై చివరికి 211.16 పాయింట్లు లాభపడి 62,504.80 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 10 పాయింట్లు పెరిగి 18,562.75 పాయింట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఏసియన్‌పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.66గా ఉంది.





# వాణిజ్యం

## కుమార్తె వల్లే బిస్లరీ అమ్మకం

**ముంబై, నవంబరు 28:** బిస్లరీ వ్యాపారాన్ని టాటాలు హస్తగతం చేసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ డీల్ విలువ దాదాపు రూ.7వేల కోట్లుగా ఉంది. నీటి వ్యాపారంలో అనేక సంవత్సరాల చరిత్ర కలిగిన కంపెనీ అమ్మాల్సిన పరిస్థితి ఎదుకొచ్చిందో తెలుసుకుందాం. బిస్లరీని తదుపరి స్థాయి విస్తరణకు తీసుకెళ్లేందుకు తగిన వ్యక్తి లేనందునే కంపెనీని విక్రయించాలని నిర్ణయించినట్లు బిస్లరీ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ చౌహాన్ తెలిపారు. అయితే ఆయన కుమార్తె జయంతి చౌహాన్ బిస్లరీ వ్యాపార వృద్ధిని దృష్టిసారించకపోవడం కూడా ఈ నిర్ణయానికి దారితీసినట్లు తెలుస్తోంది. అందుకే దశాబ్దాలుగా ఉన్న వ్యాపారాన్ని టాటాలకు విక్రయించాలని నిర్ణయించారు. శీతల పానీయాల వ్యాపారంలో రమేష్ చాలా అనుభవజ్ఞులు. తాజా ఒప్పందంతో రెండు సంవత్సరాల పాటు కంపెనీ నిర్వహణని చేపట్టి ఆ తర్వాత దానిని టాటా గ్రూప్‌కు అప్పగి



స్తారని తెలుస్తోంది. ప్రస్తుతం దీనిపై చర్చలు చివరి దశకు చేరుకున్నాయి. టాటాగ్రూప్ బిస్లరీని బాగా నడుపుతుందని సెలహన్ కొద్దిరోజుల క్రితం అన్నారు. కంపెనీని అమ్మటం బాధాకరంగా ఉన్నప్పటికీ తప్పని పరిస్థితుల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బిస్లరీ ఒక లాభదాయకమైన కంపెనీ. కంపెనీకి సారథ్యం వహిస్తున్న రమేష్ చౌహాన్‌కు వారసురాలుగా ఒక కుమార్తె ఉంది. కానీ జయంతి ఫ్యాషన్ డిజైన్ కోర్సు చేశారు. దీనికి తోడు ఆమె లండన్‌లో ఫోటోగ్రఫీ, ఆధునిక డిజైన్‌లో తన ఆర్ట్‌కోర్సును పూర్తిచేశారు. అయితే 37 యేళ్ల జయంతి చిన్నప్పటి నుంచి విదేశాల్లోనే గడిపారు. అలా ఆమె తన 24యేళ్ల వయస్సులో తండ్రి బాటలో వ్యాపారంలోని అడుగుపెట్టారు. అలా 2011లో ముంబై కార్యాలయాన్ని పర్యవేక్షించడం ప్రారంభించింది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో కంపెనీ వ్యాపారాన్ని తరువాతి స్థాయికి తీసుకెళ్లేందుకు బిస్లరీని టాటాలకు విక్రయించాలని నిర్ణయించడం జరిగింది. జయంతి పూర్తిస్థాయిలో వ్యాపారంపై దృష్టిసారించలేకపోతున్నందున లాభదాయకంగా నడుస్తున్న కంపెనీని టాటాలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. రమేష్ చౌహాన్ 1969 లో బిస్లరీ బ్రాండ్‌ను ఇటాలియన్ వ్యాపారవేత్త నుంచి ఈ కంపెనీని కొనుగోలు చేశారు. ప్రస్తుతం కంపెనీకి మొత్తం 133 తయారీ ప్లాంట్లున్నాయి.





# జిడిపి అంచనాలు ఎస్‌అండ్‌పి డౌన్

**న్యూఢిల్లీ, నవంబరు 28:** భారత్ జిడిపి వృద్ధిరేటు అంచనాల్లో ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్ సంస్థ స్టాండర్డ్ అండ్ పూర్ కోత పెట్టింది. 2023 ఆర్థిక సంవత్సరానికి గానూ 7శాతం వృద్ధి రేటు నమోదు చేయొచ్చని అంచనా వేసింది. గతంలో భారత వృద్ధి రేటు 7.3 శాతంగా ఉండొచ్చని పేర్కొన్న ఆ సంస్థ, తాజాగా అంచనాల్లో 30 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 2024 ఆర్థిక సంవత్సరం వృద్ధి అంచనాలను కూడా రేటింగ్ సంస్థ తగ్గించింది. ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించి 6శాతం వృద్ధి రేటు నమోదవ్వొచ్చని పేర్కొంది. ఈ యేడాది చివరి వరకు దేశ ద్రవ్యోల్బణం 6శాతం కంటే ఎగువనే ఉంటుందని తెలిపింది. ప్రపంచవ్యాప్త పరిణామాల కారణంగా పసిఫిక్ దేశాల సెంట్రల్ బ్యాంకులపై ఒత్తిడి కొనసాగుతుందని అంచనా వేసింది.

# వాహనాలకు మళ్లీ కొత్త రూల్స్

**న్యూఢిల్లీ, నవంబరు 28:** ప్రభుత్వ వాహనాల విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో ప్రభుత్వ పాత వాహనాలను స్క్రాప్‌గా మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆ వాహనాల్ని రద్దు చేస్తూ స్క్రాప్‌గా మార్చేలా ముసాయిదాగా నోటిఫికేషన్ జారీ చేసినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. 2023 ఏప్రిల్ 1 నుంచి దేశంలో 15యేళ్లు దాటిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాహనాలను రద్దు చేయనున్నట్లు ఆ నివేదిక తెలిపింది. రాష్ట్ర కార్పొరేషన్లు, రవాణా శాఖల బస్సులు, ఇతర వాహనాలకు ఈ కొత్త నియయం తప్పనిసరి. రాబోయే 30 రోజుల్లో దీనికి సంబంధించిన సూచనలు, అభ్యంతరాలను కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ కోరింది. 15 యేళ్లుపైబడిన భారత ప్రభుత్వ వాహనాలన్నింటినీ స్క్రాప్‌గా మారుస్తామని, దీనికి సంబంధించిన విధి, విధానాల్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపినట్లు అగ్రికల్చర్ కార్యక్రమం 'అగ్రో విజన్' ప్రారం భోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఓల్డ్ గవర్నమెంట్ వెహికిల్స్‌ను రద్దు చేస్తున్నట్లుగా ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన అధికారిక ఫైల్‌లో సంతకం చేశామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాన్ని అన్ని రాష్ట్రాలకు పంపాను. ఆయా ప్రభుత్వాలు రాష్ట్రస్థాయిలో వెహికల్ స్క్రాపేజ్ పాలసీని అమలు చేయాలని కోరారు.



# సిప్ ఇన్వెస్టర్లతోనే మెర్సిడెస్‌కు పోటీ

**ముంబై, నవంబరు 28:** లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్ బెంజ్ భారత్‌లో ఇన్వెస్టర్ల 'సిప్' సాధనం తమకు పోటీ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సిప్ అనేది సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌కు సంక్షిప్త రూపం. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్ని రోజులకు ఒకసారి అంటే వారం, పక్షం, మాసం కోరుకున్నంత దీని ద్వారా ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. కానీ ఇప్పుడు ఈ సిప్ లగ్జరీ కార్ల అమ్మకాల వృద్ధికి అవరోధమని మెర్సిడిస్ బెంజ్ ఇండియా సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ సంతోష్ అయ్యర్ వ్యాఖ్యానించారు. బెంజ్ కార్లను సాధారణంగా ధనవంతులే కొనుగోలు చేస్తుంటారు. వారికి ప్రతి నెలా సిప్ రూపంలో పెట్టుబడులనేవి కార్ల కొనుగోలుకు అడ్డుకాబోవు. కనుక ఎగువ మధ్యతరగతి వారిని లక్ష్యంగా చేసుకుని సంతోష్ అయ్యర్ ఇలా మాట్లాడినట్లు తెలుస్తోంది. ప్రపంచంలో భార్ బిలియనీర్ల పరంగా మూడో అతిపెద్ద దేశం కావడం విశేషం. సిప్‌లు మాకు పోటీదారులు. సిప్ పెట్టుబడుల సైకిల్‌ను విచ్ఛినం చేయగలిగితే, భారీ వృద్ధి వస్తుంది అని అయ్యర్ చెప్పారు. కరోనా క్రాష్ తర్వాత ఈక్విటీ మార్కెట్లలోకి పెద్దఎత్తున రిటైల్ ఇన్వెస్టర్లు ప్రవేశించారు. వీరి రాకతో సిప్ పెట్టుబడులు కూడా పెరిగాయి. ప్రతి నెలా 12వేల కోట్ల రూపాయలు సిప్ రూపంలో ఈక్విటీ పథకాల్లోకి పెట్టుబడులుగా వస్తున్నాయి. విషయం ఏమిటంటే బెంజ్ కంపెనీ సెప్టెంబర్ తన చరిత్రలోనే అత్యధికంగా విక్రయాలు జరిగాయి. పాశ్చాత్య ప్రపంచంలో మాదిరిగా కాకుండా భారత్‌లో సామాజిక భద్రత రక్షణ పెద్దగా లేని విషయాన్ని సంతోష్ అయ్యర్ ప్రస్తావించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14